ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-12-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 318, పేజీలు : 12 వెల : 8.00


మేఘాలయ, త్రిపురలో ప్రచారానికి ప్రధాని సిద్ధం

గుజరాత్ ఫలితాలపై బిజెపిలో అసమ్మతి!

9లో

# రైతుకు నష్టం రానివ్వం

## వ్యవసాయ ఉత్పత్తుల్లో అత్యధిక భాగం ప్రభుత్వమే కొంటోంది

## వ్యవసాయ మార్కెటింగ్ బలోపేతానికి రూ.4వేలకోట్లు

## ప్రతి మండలానికి శీతల గిడ్డంగి: సిఎం జగన్



**విజయవాడ.డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ ఉత్పత్తుల్లో అత్యధిక భాగం ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టింది.ఇప్పటికే ధాన్యం ఏ స్దితిలో ఉన్నా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్న ప్రభుత్వం చిరు ధాన్యాలు,ఉద్యాన పంటలను కొనుగొలును చేపట్టింది.మిల్లెట్స్ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అండగా నిల్వనున్నది.రైతులు తమ ఉత్పత్తులు మార్కెట్‌లేక నష్టపోయామనే మాట రాకూడదని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశలో అధికార యంత్రాంగం పూర్తి స్దాయిలో నిమగ్నమై చర్యలు చేపట్టింది.రాష్ట్ర సమాచార శాఖ అధికారుల ద్వారా లభించిన బట్టి సీఎం జగన్ వ్యవసాయరంగంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. వ వ్యవసాయధరలకు గిట్టుబాటు ధర కల్పన విషయంపై అధికారులను శ్రద్ద పెట్టాలని సూచిస్తున్నారు.రైతులకు వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెట్ కల్పిస్తోందని వారికి అవగాహన కల్పించాలని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టీకరించారు.వ్యవసాయ ఉత్పత్తులకు 70శాతం మార్కెట్ కల్పనతో పాటు 30శాతం పంట విక్రయాలు స్దానికంగా చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి(కోల్డు స్టోరేజీ) నిర్మిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.రైతులు ఆర్దికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయ దని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయవనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ది చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలతోపాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్దను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణం,రైతు భరోసా కేంద్రాల.పనుల పురోగతిపై సీఎం జగన్ అధికారుల నివేదికలు వాస్తవికతకు దగ్గరగా ఉండాలన్నారు.రైతుల ఉత్పత్తులలో స్థానిక మార్కెట్లు,30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాద్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు,. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సీఎం జగన్ సూచించారు.రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాలన్నారు.మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కూడా రైతులకు వెంటనే ≫2



శనివారం నిర్మానుష్యంగా మాచర్ల పట్టణం

# మాచర్ల ఉద్రిక్తం

● 144 సెక్షన్ విధింపు ● నిర్మానుష్యంగా రహదారులు ● తిరగని ఆర్టీసీ బస్సులు

**మాచర్ల (పల్నాడుజిల్లా), డిసెంబరు 17, ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో శుక్రవారం రాత్రి చెలరేగిన మంటల వేడి ఇంకా తగ్గనే లేదు.. ఇరు పార్టీల వర్గీయులు పరారవ్వగా పోలీసులు భారీగా మోహరించారు.. ఎవరిని రోడ్డుపైకి రానివ్వలేదు. దీంతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్సు తిరగలేదు. దుకాణాలు, పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయి. అడుగడుగునా పోలీసులు పహారా కాశారు. ఎటువంటి ఘర్షణ సంఘటనలు చోటుచేసుకోలేదు. పుర ప్రజలు మాత్రం ఇంకా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అకస్మాత్తుగా 144 సెక్షన్ విధించేసరికి చాలా మంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హోటళ్లు, తినుబండారాలు, భోజన శాలలు మూతపడడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

**రాత్రి వేళ రచ్చరచ్చ :** రాత్రి వేళ వైసీపీ కార్యకర్తలు రచ్చ చేశారు. సుమారు 200 మంది గుంపుగా ఏర్పడి అరుపులు, కేకలు వేస్తూ వీరంగం సృష్టించారు. టీడీపీ కార్యకర్తల గృహాలపై విరుచుకుపడ్డారు. టీడీపీ కార్యాలయానికి వెళ్లి ఫర్నీచర్‌ను దగ్ధం చేసి గృహోపకరణాలను నాశనం చేశారు. అపార్టుమెంట్ల వద్ద నిలిచిన వాహనాలను ధ్వంసం చేస్తూ రాక్షసత్వం చూపారు. టీడీపీ కార్యకర్తల గృహాల్లోకి చొచ్చుకుపోయి మహిళలను పక్కకు తోసి ఫర్నీచర్, గృహ సామాగ్రిని ధ్వంసం చేశారు. ఓ మహిళ గృహంలో తలుపులు వేసుకొని ఉండగా, మర్యాదగా బయటకు రాకపోతే నిన్ను కూడా కొడతామని బెదిరించడంతో బిక్కుబిక్కుమంటూ ఆమె బయటకు రాగా ఆమెను పక్కకు తోసి భీబత్సం చేశారు. మరో బాధిత మహిళ ఇంట్లో బీరువాను పగులకొట్టి కొన్ని డాక్యుమెంట్లను చించడం, నీటిలో తడపడం చేసి పైశాచికత్వం ప్రదర్శించారు. వీరి అరుపులు, కేకలకు సమీప గృహస్తులు బెంబేలెత్తిపోయారు. మరికొందరు తమ గృహాలను వదిలి పారిపోయారు. అపార్టుమెంట్లలో నిలిపి ఉన్న వాహనా ≫2

## సత్తెనపల్లిలో టిడిపి నేతల గృహనిర్బంధం

### అరెస్టుల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితి

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), డిసెంబరు 17 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన సంఘటన నేపథ్యంలో సత్తెనపల్లి పట్టణంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ ఛలో మాచర్లకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ఉదయాన్నే ఆయన గృహానికి చేరుకొని గృహ నిర్బంధం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతానికి చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు శివరామ్ గృహ నిర్బంధం విషయాన్ని తెలుసుకొని ఆయన నివాసం వద్దకు చేరుకున్నారు. కనీసం నాయకులను కూడా శివరామ్ గృహంలోకి వెళ్ళకుండా అడ్డుకున్నారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు మెయిన్‌రోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద శివరామ్ గృహ నిర్బంధానికి వ్యతిరేకంగా రోడ్డుపై బైటాయించారు.



పోలీసులతోపులాటలో కోడెల శివరామ్ చేతికి గాయమైన దృశ్యం

ఈ సం దర్భంగా శివరామ్ మాట్లాడుతూ అధికారపార్టీ ≫2

# దద్దరిల్లిన 'అమరావతి' ధర్నా

## రాజధానిగా అమరావతినే కొనసాగించాలని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నినదించిన రైతులు



ఢిల్లీ జంతర్‌మంతర్ దగ్గర ఆందోళన చేస్తున్న అమరావతి రైతులు

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆ ప్రాంత రైతులు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అమరావతిని రాజధానిగానే ఉంచాలనే డిమాండ్‌పై ఆ ప్రాంత రైతులు చేస్తున్న ఆందోళన మూడేళ్ళు పూర్తయింది.ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో రైతులు మూడు రోజుల పాటు "ధరణి కోట నుంచి ఎర్రకోట" అనే నినాదంపై నిరసన కొనసాగించాలనే నిర్ణయంతో శనివారం తొలిరోజు జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు.రైతుల నిరసనకు కాంగ్రెస్, సీపీఐ,జెఎస్పీ, టీడీపీ మద్దతు తెలిపారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా,రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్,కింజరపు రామ్మోహన నాయుడు, ఏఐసీసీ కార్యదర్శి జెడీ శీలం, ఏపీపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మ,ఎంపీ కె.ఆర్‌ఆర్‌కె రాజు మాజీ ఎంఎల్‌ఏ శ్రావణ్‌కుమార్. జెస్పీనేత హరికుమార్ తదితరులు రైతుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.అమరావతినే ఎకైక రాజధాని ఉండాలని తమ,తమ పార్టీలు ఆశిస్తున్నాయని వారు స్పష్టం చేసారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే రాష్టానికి ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు రాజధాని విషయంలో స్పష్టత తెలియజేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆందోళన సందర్బంగా రైతులు ఏపీ ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు.రాజధాని కోసం ఆస్తులు త్యాగం చేసిన తమను నిలువునా ముంచే దిశలో ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. పరిపాలనా వికేంద్రీకరణ పేరిట రాష్ట్రంలో రాజధానులు సంఖ్య పెంచుతున్నట్లు చెబు ≫2

## ఇక పాఠశాల విద్యలో సెమిస్టర్ విధానం

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాఠశాల విద్యలో నూతన విధానాన్ని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇకపై పాఠశాల విద్యలోను సెమిష్టర్ విధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది.2023-24 విద్యా సంవత్సరం నుంచి 1-19 తరగతి వరకు రెండు సెమిష్టర్ల విధానాన్ని అమలు తీసుకురానున్నారు. 2024-25 నుంచి పదో తరగతిలోను సెమిష్టర్ విధానం అమలు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దీని వలన ప్రతి పాఠ్యంశానికి చెందిన సమాచారాన్ని బోధన సౌలభ్యత కోసం,విద్యార్దులకు సులభ గ్రాహ్యం కోసం పాఠ్య పుస్తకంలో ఒక పేజీలో ఇంగ్లీషు పాఠం, పక్క పేజీలో తెలుగు పాఠం ఉంటుంది,దీని వలన విద్యార్దికి ఆంగ్లంతో పాటు పాఠ్యంశం తెలుగులోను తెలికగా గ్రాహ్యం అవుతుంది.ఇలా ద్విభాషాపాఠ్యపుస్తకాల వలన విద్యార్ది అవసరతను దృష్టిలో ఉంచుకుని రెండు,రెండు చొప్పున పాఠ్యపుస్తకాలు ఉంటాయి.మొదటి అయిదునెలలు ఒక పుస్తకం,చివరి అయిదునెలలు ఒక పుస్తకం అందుబాటులోకి వస్తాయి,ఈ పరిస్దితి దృష్ట్యా విద్యార్దికి భారీ సిలబస్ భారం కాకుండా సెమిష్టర్ విధానం అమలులోకి తెచ్చింది.



## ఉమ్మడి పౌరసత్వ బిల్లు దేశానికే ముప్పు!

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబరు 17 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ప్రతిపక్షపార్టీలు వ్యతిరేకించినప్పటికీ ఉమ్మడి పౌరసత్వ బిల్లును ప్రైవేట్ బిల్లుగా బిజెపి సభ్యుడు రాజ్యసభలో ప్రవేశపెట్టడం మోడీ నియంతృత్వానికి నిదర్శనమని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ అన్నారు.శనివారం స్థానిక బైరాగి పట్టెడలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పౌరసత్వ బిల్లు అమలు జరిగితే దేశానికే ప్రమాదం వాటిల్లుతుందన్నారు.దేశంలో మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు లౌకికవాదం, ప్రజా స్వామ్యానికి పెనుప్రమాదం తప్పదన్నారు.ఈ బిల్లుపై ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన వైకరేంటో,తన ఎంపిలకు ఏం సూచనలు చేశారో తక్షణం వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని కెసిఆర్ జాతీయ పార్టీగా ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే..బిజెపిని సాగనంపాలంటే బిజెపి వ్యతిరేక కూటమిలో కెసిఆర్ భాగస్వామ్యం కావాలన్నారు. కడప ఉక్కు ≫2

## బిల్కిస్ బానో రివ్యూ పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17:** 2002 గుజరాత్ అల్లర్లలో సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్‌బానో రివ్యూ పిటిషన్ ఒకదానిని సుప్రీంకోర్టు కొట్టివేసింది. తనపై దారుణానికి పాల్పడిన నిందితులను శిక్ష పూర్తి కాకముందే విడుదల చేయడాన్ని ప్రశ్నిస్తూ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ సమాచారాన్ని బిల్కిస్ బానో తరఫు న్యాయవాదికి కోర్టు తెలియజేసింది. ఈ కేసులోని 11మంది దోషులను 1992నాటి రెమిషన్ పాల సీమేరకు విడుదల చేయడానికి గల ≫2

# మేనిఫెస్టో 98% పూర్తి

## ఒక్క రూపాయికే 300 చ.అడుగుల ఇళ్లు ఇచ్చాం: మంత్రి విడదల రజని




శనివారం చిలకలూరిపేటలో టిడ్కో గృహాలను ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజని

**చిలకలూరిపేట,డిసెంబర్17,ప్రభాతవార్త:** అక్కచెల్లెళ్ల ఆత్మగౌరవం నిలబెట్టిన ఘనత జగనన్నదేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం పట్టణంలో మంచినీటి చెరువువద్ద 52 ఎకరాలలో నిర్మిం చిన టిడ్కో గృహాలను ఆమె ప్రారంభించారు. మొదటగా ఎంపిక చేసిన ఇళ్లను ఆమె ప్రారం భించి ఆయా గృహాలలో సర్వమత ప్రార్దనలు జరిపించారు. అనంతరం జరిగినలబ్దిదారుల సభలో ఆమెముఖ్య అతిధిగా పాల్గొని ప్రసం గించారు. ఈ సభకు మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 300 చదరపు అడుగుల గల ఇళ్లు కేవలం 1రూపాయికే ఇవ్వటం జగనన్నకు పేదలపై ఉన్న ప్రేమను తెలియపరుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మహన్‌రెడ్డి రాష్ట్రంలో సదీర్ఘ పాదయాత్రచేసి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటన్నింటిని కలిపి మ్యానిఫెస్టో తయారు చేయటం జరిగిందన్నారు. మూడున్నర సంవత్సరాల కాలంలో 98శాతం మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను పూర్తి చేయటం జరిగిందన్నారు. టిడ్కో గృహాలను అన్ని వసతులతో పూర్తి చేసి ఇవ్వటం జరిగిందన్నారు. లబ్దిదారులు నిరభ్యతరంగా నివసించవచ్చునని తెలిపారు. నియోజకవర్గంలో 365 చదరపు గజాల ఇళ్లు 448 430 చదరపు గజాల ఇళ్లు 896 ఫేజ్ 1లో 4,512 ఇళ్లు లబ్దిదారులకు దశలవారీగా అందచేస్తున్నామన్నారు. ఫేజ్2 లో 1000 ఇళ్లకు సంబందించి పనులు నడుస్తున్నాయన్నారు. 52 ఎకరాలు భూమి ఆనాడు రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో పేద లకు కొనుగోలు చేశారని ఆనాడు ≫2

# ఇక ప్రభుత్వ స్కూళ్లలో 1 నుంచే సిబిఎస్‌ఇ సిలబస్

## పాఠశాల విద్యలో వినూత్న సంస్కరణలు: సిఎం జగన్

విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై ప్రాథమిక విద్యా స్దాయి నుంచి సీబీఎస్ఈ సిలబస్ అందుబాటులోకి రానున్నది.ఆ మేరకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.ఈ విద్యా సంవత్సరం నుంచి ఎనిమిదవ తరగతి నుంచి సీబీఎస్ఈ సిలబస్ అమలులోకి వచ్చింది.2023-24 విద్యాసంవత్సరం నుంచి 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేస్తారు.పాఠశాల విద్యలో వినూత్న సంస్కరణలు తీసుకుని వస్తున్నట్లు సీఎం జగన్ ప్రకటించారు.ఆ దిశలో ప్రభుత్వం ప్రణాళికయుతంగా చర్యలు అమలు చేస్తోంది.ఈ ఏడాదిలో సీబీఈఎస్ సిలబస్ అమలులోకి రావడంతో పాటుగా డిజిటల్ బోధన అందుబాటులోకి రానున్నది.బిజూస్ బోధనాంశాలతో ఈ నెల 21 నుంచి 8వ తరగతి విద్యార్దులకు ట్యాబ్‌లు అందచేస్తున్నారు. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం వలన ఇకపై సీబీఎస్ఈలో ఉండే 1 నుంచి 7వ తరగతి విద్యార్దులకు లెక్కలు,ఇంగ్లీషు పాఠ్యంశాల్లోను,ఆరు,ఏడు తరగతి విద్యార్దులకు సైన్స్‌కు సంబంధించి నూతన పాఠ్యంశాలు అందుబాటులోకి వస్తాయి. సాంఘిక శాస్త్రానికి సంబంధించి స్టేట్ సిలబస్ అందుబాటులోకి ≫2



ధ్వంసమైన టీడీపీ కార్యాలయం, దాడిలో ధ్వంసమైన టీడీపీ కార్యకర్తల వాహనాలు, నీటిలో తడిపిన డాక్కుమెంట్లు

## మాచర్ల ఉద్రిక్తం

≫ లను ధ్వంసం చేసి భయోత్పాతం సృష్టించారు. తమ గృహాల్లో డబ్బులు, నగలు అపహరణకు గురయ్యాయని బాధిత మహిళలు చెబుతున్నారు. కాగా తెల్లారేసరికి ఇరు పార్టీలవర్గీయులు పరారయ్యారు. ఎప్పుడు ఏం ముంచుకొస్తుందా అని మాచర్ల భయం గుప్పిట మగ్గుతోంది.





శనివారం మీడియాతో మాట్లాడుతున్న పల్నాడుజిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

## ఫ్యాక్షనిస్టులే ఘర్షణకు కారణం

### పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

**మాచర్ల, డిసెంబరు 17 ప్రభాతవార్త:** గతంలో ఫ్యాక్షన్‌లో ఉన్న వారే శుక్రవారం రాత్రి మాచర్ల పట్టణంలో జరిగిన ఘర్షణకు కారణమని జిల్లా రూరల్ ఎస్పీ రవిశంకర్‌రెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘర్షణకు సంబం ధించి పోలీసుల వైఫల్యమేమీ లేదన్నారు. ఘర్షణకు పాల్పడిన ఇరువర్గాల వారు పరారీలో ఉన్నారన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించగా మారణాయుధాలేమీ దొరకలేదన్నారు. సాయంత్రానికి పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. ఘర్షణ జరిగే సమయానికి తమ సిబ్బంది వెళ్లి అక్కడి నుంచి వారిని పంపే ప్రయత్నం చేయగా వారు మూర్ఖంగా అక్కడి నుంచి కదలలేదన్నారు. ఘర్షణకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇరు వర్గాలపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ బిందు మాధవ్ ఉన్నారు.

# సత్తెనపల్లిలో టిడిపి నేతల గృహనిర్బంధం

≫ చేస్తున్న ఆగడాలు, తప్పులను ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. అదే విధంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ముఖ్యంగా శుక్రవారం రాత్రి మాచర్ల పట్టణంలో జరిగిన సంఘటనలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ వారైనా ప్రచారం చేసుకునే హక్కు ఉందన్నారు. ఈ నేపథ్యంలో తమ నాయకులు, కార్యకర్తలు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలో పర్యటిస్తుండగా పథకం ప్రకారం అధికారపార్టీ గూండాలు తమ కార్యకర్తలపై దాడి చేయడం పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. భవిష్యత్తులో ఈ విధమైన సంఘటనలు పనరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సయ్యద్ పెద్ద కరిముల్లా, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, టిడిపి నాయకులు యర్రా వెంకటేశ్వరరావు, మల్లాల నరసయ్య, రాంబో బుడే, గుళ్ళపల్లి సైదా, కామేపల్లి శ్రీను, భీమవరం మల్లి, పాపారావు, పూజల వెంకట కోటయ్య, అంచుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుయువత రాష్ట్ర నాయకుడు మన్నెం శివనాగమల్లేశ్వరరావును పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న దృశ్యం

**టిడిపి నాయకుడు మల్లిని అదుపులోకి తీసుకున్న పోలీసులు:** మాచర్ల సంఘటన నేపథ్యంలో పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర తెలుగు యువత నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టిడిపి కార్యాలయం నుండి మల్లి తన అనుచరులతో నరసరావుపేట వెళ్ళి జిల్లా ఎస్పీని కలిసేందుకు వెళ్తుండగా పట్టణ సి.ఐ.శోభన్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు ఆయనను అడ్డుకొని అదుపులోకి తీసుకొని రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా శివనాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలపై వైకాపా గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రచారం చేసుకుంటున్న తమ కార్యకర్తలపై పక్కా పథకం ప్రకారం దాడి జరిగిందని ఆరోపించారు. వైకాపా నాయకులు దమ్ముంటే ఎక్కడైనా సరే దాడులు చేసుకునేందుకు సిద్ధమేనా అని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, పళ్ళపాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.





శనివారం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న అమరావతి మహిళా రైతులు

# రైతుకు నష్టం రానివ్వం

≫ తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు. ఆర్‌బికెలను అందుకు అనుగుణంగా రూపొందించాలన్నారు. వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు, ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండకూడదని సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఇందుకు సంబంధించి ఒక ప్రణాళికను రూపొందించి నెల రోజుల లోపు అమలులోకి తీసుకుని రావాలన్నారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక, కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్ళీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట, ఎంత వరకు కొనుగోలు చేయాలి., ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. ఈ సీజన్‌లో మళ్ళీ అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. దీని కోసం ఖర్చు ఎంతైనా పర్వాలేదన్నారు రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. వచ్చే సీజన్‌నాటికి రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు. కనీస గిట్టుబాటు ధర రాని పక్షంలో ధర స్థిరీకరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతిమండలంలో శీతల గిడ్డంగి, శీతల గదులు ఉండాలన్న మన లక్ష్యం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. శీతల గదుల నిర్మాణం, ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టునివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు. ఇంటి గ్రేటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు, సూచనలు లభిస్తాయని తెలిపారు. ప్రతి వైఎస్సా ఆర్ రైతు భరోసా కేంద్రంలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు. రైతు భరోసా కేంద్రాల నిర్వహణపై కేంద్రం నేరుగా పార్లమెంటులో ప్రశంసించిన అంశాన్ని దృష్టిలో ఉంచుకుని మరింత సమర్ధవంతంగా వాటిని తీర్చిదిద్దాలన్నారు.

# దద్దరిల్లిన 'అమరావతి' ధర్నా

≫ తుందని వ్యాఖ్యానించారు. మూడు రాజధానుల ప్రతిపాదనలను ఏపీ హైకోర్టు తప్పుపట్టిందన్నారు. అమరావతే రాజధానిగా ఉండాలని ఆదేశించిందన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు, మూడు రాజధానులను తిరిగి అసెంబ్లీలో పెట్టాలని ప్రభుతుబం పేట్టే ఆలోచన చేస్తుందన్నారు., సీఎం జగన్ మొండితనం వలనేరాష్ట్రంలో ఇబ్బందకర ప్రజల మధ్య వ్యత్యాసాలు ఏర్పడుతు న్నాయన్నారు. ఈనెల18న ఇతర రాష్ట్రలకు చెందిన ఎంపీలను కలుసుకుంటామని రైతులు తలిపారు. రైతులకు అమరావతి రాజధాని ఉండటం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తామన్నారు. ఈ నెల19న రామ్‌లీలా మైదనాంలో జరిగే భారతీయ కిసాన్ సంఘ్ ర్యాలీలో రైతులకు వివరి స్తామన్నారు. తరువాత తిరుగు ప్రయాణం ప్రారంభించి ఈనెల23కు అమరావతిక ి చేరుకుంటామన్నారు. అమరావతి రైతులు శుక్రవారం ఢిల్లీ చేరుకున్నారు. వారు రాత్రంతా తమ ఆందళనకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకున్నారు. రేపు అనుమతి లభిస్తే ఏంపీలను కలవడంతో పాటు పార్లమెంటు ఎదుట నిరసన చేసే ఆలోచనలో రైతులున్నారు.

# మేనిఫెస్టో 98% పూర్తి

≫ వేసిన పునాది ఇది అని అన్నారు. టిడ్కో టౌన్, అర్బన్ హసింగ్ జగనన్న ప్రభుత్వం చలవేనని రూరల్ ప్రాంతాలలో అభివృద్ధి నిమిత్తం పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ గా ఎర్పాటు చేశామన్నారు. స్వాతంత్రం వచ్చిననాటినుండి 2019 జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవరకు అన్ని ప్రభుత్వాలు పేదలకు ఇచ్చింది కేవలం 19వేల ఇళ్లు మాత్రమేనని, మూడున్నర సంవత్సరాలలో నియోజకవర్గంలోనే దాదాపు 20వేల ఇళ్లు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇస్తుందని ఇవన్నీ ఇళ్లుకావు, ఊళ్లు అని మంత్రి రజిని చెప్పారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం అంగీకారం తెలిపిన వారికి నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. విద్యా వైద్య రంగంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెనుమార్పులు తీసుకువచ్చిందని, నాడూనేడుద్వారా స్కూళ్ళు, ఆసుపత్రులు కార్పోరేట్ సౌకర్యాలతో ఎర్పాటు అవుతున్నాయన్నారు. పేదలు అనారోగ్యం పాలు కాకుడదని విలువైన, ఉచితమైన వైద్యం అందుబాటులోకి తెచ్చామన్నారు. 17 వైద్య కళాశాలలు తెచ్చామని, వైయస్‌ఆర్ ఆరోగ్యశ్రీలో 3255 ప్రోసీజర్స్ అమలు జరుపుతున్నామన్నారు. ఫ్యామిలి డాక్టర్ ప్రస్తుతానికి పైలట్ ప్రాజెక్ట్ జరుగుతుందని త్వరలో రాష్ట్రమంతటా అమలు చేస్తామన్నారు. ఒక వైద్యుడు ఆసుపత్రిలో ఉంటే ఇంకో వైద్యుడు 104 లో ఉండి వైద్య సేవల అందిస్తారని తెలిపారు. ఉగాది నాటికి ఫ్యామిలి డాక్టర్ వ్యవస్థ పూర్తిగా అందుబాటులోకి వస్తుందన్నారు. నవరత్నాలలో 98శాతం పూర్తిచేశామన్నారు. డిబిటి నాన్‌డిబిటి పద్ధతుల ద్వారా రాష్ట్రంలో 3లక్షల 63వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. అనంతరం విద్యుత్ పొదుపు పోస్టర్లను మంత్రి విడదల రజిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, తహసిల్దార్ జి సుజాత, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, డియస్‌పి విజయభాస్కర్, వైసిపి నాయకుడు విడదల గోపి, వైస్ చైర్మన్‌లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, అన్ని మండలాల అధ్యక్షులు నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, కోడె సుధారాణి, దేవినీడి శంకర్రావు, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లెద్దు చిన్నా, గుంజి వీరాంజనేయులు, అలీమియా, విద్యుత్ డిఈ ఆర్ అశోక్ కుమార్, టిడ్కో అధికారులు ఎస్‌ఈ చినకోటేశ్వరరావు, ఈఈ జి ప్రసాదరావు, మెప్మాపిడి వెంకటనారాయణ, ,షేక్ దరియావలి, వైసిపిపార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1 నుంచే సిబిఎస్ఇ సిలబస్

≫ వస్తోంది. ఇందులో ఏపీ చరిత్ర ఉంటుంది. అదే ఈ పాఠ్యాంశం సీబీఎస్‌ఈని అనుసరించి ఉంటే కేవలం దేశ చరిత్ర మాత్రమే ఉంటుంది. జాతీయ విద్య పరిశోధన శిక్షణా మండలి(ఎన్‌సీఈఆర్టీ) పాఠ్యపుస్తకాలను అనుసరించి సీబీఎస్‌ఈ సిలబస్ ఉంటుంది. సాధారణంగా సీబీఎస్‌ఈ 8వ తరగతి నుంచి ఆ తరగతులకు సిలబస్‌ను ప్రత్యేకంగా రూపొందిస్తుంది. వాటిని ఆ దిశలో విద్యార్థులకు అందిస్తోంది. దిగువ తరగతులుకు సీబీఎస్‌ఈ సిలబస్‌ను నిర్దేశిస్తూ సూచనలను చేస్తోంది. ఇక ప్రభుత్వ పాఠశాలల్లోను ఎన్‌సీఈఆర్టీని సూచనలకు అనుగుణంగా సిలబస్ రూపొందించిన పాఠ్యపుస్తకాలు అందజేస్తారు. వచ్చే విద్యాసంవత్సరం తొమ్మిదవ తరగతికి ఈ విధంగా రూపొందించిన పాఠ్యపుస్తకాలు అందిస్తారు. బోర్డు అనుమతి లేని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మాత్రం స్టేట్‌బోర్డు ఆధ్వర్యంలోనే పరీక్షలు రాస్తారు. సీబీఎస్‌ఈ సిలబస్‌లో చదువుకున్న రాష్ట్ర పాఠశాలల విద్యార్థులు పరీక్షలను సేట్ ఎగ్జామ్స్ బోర్డు నిర్వహిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ విధానం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఏపీ పాఠశాల విద్యాశాఖ అభిప్రాయపడుతుంది.

# ఉమ్మడి పౌరసత్వ బిల్లు దేశానికే ముప్పు!

≫ ఫ్యాక్టరీ సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు అనూహ్య స్పందన లభించిందన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం త్వరలో చలో రాయలసీమ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ పాదయాత్ర చేయడానికి కూడా ప్రభుత్వం నిరాకరించడంతో న్యాస్థానం ద్వారా అనుమతి తెచ్చుకోవలసిన దౌర్భాగ్యం ఏర్పడిందన్నారు. గవర్నర్ల వ్యవస్థ కేంద్రానికి దళారీ వ్యవస్థగా మారిందన్నారు. రాష్ట్రపతి కంటే ముందు ప్రధాని, హోం మంత్రులకు సమాచారం చేరవేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెల 29న గవర్నర్ల వ్యవస్థకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఓటమికి ధ్రాని మోడీ బాధ్యత వహించకుండా, పార్టీ అధ్యక్షుడు జెపి.నడ్డాను బలిపశువును చేయడం దుర్మార్గమన్నారు. గుజరాత్‌లో ప్రతిపక్షాల ఓట్లు చీలికతోనే బిజెపి గెలిచిందని, దేశమంతా బిజెపి హవా కొనసాగుతోందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 2023 ఫిబ్రవరి 24 నుండి పాండిచ్చేరిలో సిపిఐ జాతీయ సమితి సమావేశాలు నిర్వహించబోతున్నట్లు డా॥నారాయణ తెలిపారు. సమావేశంలో సిపిఐ నేతలు రామానాయుడు, మురళి, రాధాకృష్ణ, నదియా, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## బిల్కిస్ బానో రివ్యూ పిటిషన్ కొట్టివేత

≫ అవకాశాలను పరిశీలించాలని గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఈ ఏడాది మే నెలలో అనుమతి ఇచ్చింది. సుప్రీంకోర్టు అనుమతి వల్లే గుజరాత్ ప్రభుత్వం దోషుల విడుదలకు నిర్ణయం తీసుకున్నందున బిల్కిస్‌బానో రివ్యూ పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన అనుమతి విషయంలో వేసిన రివ్యూ పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే, ఇదే అంశంలో గుజరాత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి గల చట్టబద్ధతను ప్రశ్నిస్తూ బిల్కిస్‌బానో సుప్రీంకోర్టులో వేసిన మరో పిటిషన్‌పై ఇంకా విచారించాల్సి ఉంది.

ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...2002లో గోధ్రా రైలును తగులబెట్టిన అనంతరం గుజరాత్‌లో అల్లర్లు చెలరేగాయి. ఆ సమయంలో బిల్కిస్‌బానో వయసు 21 ఏళ్లు. ఐదు నెలల గర్భవతి. ఆమె కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. చనిపోయినవారిలో బిల్కిస్ మూడేళ్ల కూతురు కూడా ఉంది. బిల్కిస్‌పై గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ సంఘటన జరిగినపుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోడీ ఉన్నారన్నది గమనార్హం. ఈ కేసులో 11మందికి సిబిఐ ప్రత్యేక కోర్టు 2008, జనవరి 21న జీవితఖైదు విధించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు సమర్థించింది.

## వారం - వర్జ్యం

18-12-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల
దశమి రా.10-34; చిత్త పూర్తి
వర్జ్యం మ.02-27 ల 04-04
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సాహితీ సభల్లో పాల్గొంటారు.

**వృషభం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మిథునం:** ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి. ఓర్పుతో ఉండండి.

**కర్కాటకం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**సింహం:** ప్రారంభించిన పనులు అర్ధాంతంగా వాయిదా పడతాయి. రుణాలు మంజూరు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. శత్రువులు మిత్రులవుతారు. గృహ యోగం.

**మకరం:** పెట్టుబడులు లభిస్తాయి. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**కుంభం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** హోల్ సేల్ వ్యాపారులకు బాగుంటుంది. మిత్రులను కలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.72 కోట్లు
మరణాలు-66.70 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 164
మరణాలు - 1

**తెలంగాణలో**
తాజా కేసులు-5
మృతులు -0

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:17/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 236164
2nd Prize Rs.7000/- 15160
3rd Prize Rs.3500/-
00802 00908 13681 16372 34142
41187 56137 76564 80048 89062
4th Prize Rs.200/-
1378 1913 2063 2335 3204 5561 7970
8749 8874 9164
5th Prize Rs.100/-
0491 2145 2419 2536 2935 3049 7210
8000 8563 9367
6th Prize Rs.50/-
0169 1237 2908 3939 5455 6901 8768
0295 1328 2931 4089 5492 6982 8936
0460 1472 2988 4106 5517 7160 9359
0488 1544 3005 4244 5597 7199 9503
0539 1619 3109 4268 5741 7294 9539
0574 1676 3153 4524 5793 7349 9578
0652 1887 3164 4550 5837 7447 9620
0701 1903 3185 4868 5955 7793 9673
0734 1992 3212 4918 5991 7796 9898
0783 2001 3216 4993 6016 7931 9994
0799 2030 3223 5026 6153 8104
1020 2107 3276 5128 6160 8391
1129 2364 3312 5216 6632 8459
1165 2756 3673 5331 6679 8732
1202 2759 3726 5446 6755 8747

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 886842
2nd Prize Rs.7000/- 78539
3rd Prize Rs.3500/-
12825 12915 32130 42566 50735
58135 79797 85821 86740 90520
4th Prize Rs.200/-
0923 1528 1602 2980 3435 3682 4183
4753 6245 6730
5th Prize Rs.100/-
0041 0322 1207 1442 2736 4496 4706
4807 5357 9509
6th Prize Rs.50/-
0407 1866 3413 4654 5989 7505 9174
0449 1958 3669 4722 6123 7583 9519
0599 1969 3766 4875 6171 7589 9595
0682 2174 3790 4931 6233 7590 9611
0718 2190 4045 5016 6257 7608 9619
0719 2250 4152 5050 6393 7892 9632
0732 2622 4198 5118 6463 7999 9699
0897 2679 4204 5206 6508 8008 9708
1134 2735 4240 5246 6779 8121 9907
1279 2813 4301 5358 6831 8275 9977
1403 3201 4379 5599 6935 8562
1489 3233 4457 5610 7017 8625
1525 3303 4471 5636 7332 9031
1553 3327 4487 5710 7361 9033
1784 3329 4527 5854 7473 9165

## ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:17/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 313798
2nd Prize Rs.7000/- 03799
3rd Prize Rs.3500/-
08833 24948 30440 42172 44142
54479 61247 65581 86055 95877
4th Prize Rs.200/-
2039 2230 3203 4802 5129 5546 6615
7415 9124 9930
5th Prize Rs.100/-
2060 2499 2558 3253 4390 6374 6806
6856 6939 7127
6th Prize Rs.50/-
0086 1442 2613 3860 5450 7156 9044
0157 1565 2659 3890 5534 7229 9244
0164 1571 3057 4052 5626 7829 9282
0389 1632 3098 4056 5729 7933 9319
0577 1715 3110 4378 5930 8041 9327
0612 1899 3234 4511 5983 8245 9526
0775 1952 3236 4567 6117 8322 9551
0866 1977 3275 4585 6156 8349 9617
1059 1986 3435 4666 6372 8428 9733
1167 2040 3483 4758 6501 8478 9834
1238 2093 3501 4916 6561 8654
1261 2206 3651 5091 6720 8703
1269 2208 3725 5252 6972 8704
1329 2344 3787 5297 7045 8896
1337 2353 3841 5435 7142 8901

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 783675
2nd Prize Rs.7000/- 48813
3rd Prize Rs.3500/-
06615 11561 23154 26444 34886
38935 62662 70821 90040 94549
4th Prize Rs.200/-
0187 0958 1102 1397 1870 2054 4408
4852 9065 9531
5th Prize Rs.100/-
1580 3673 3911 4434 6053 6493 7532
8859 9365 9720
6th Prize Rs.50/-
0049 1314 2062 3276 5071 7253 8818
0136 1377 2132 3434 5443 7256 8957
0357 1389 2310 3542 5835 7357 9140
0369 1564 2351 3823 5966 7358 9400
0490 1628 2386 3893 6001 7396 9517
0521 1683 2463 4005 6294 7398 9750
0696 1718 2599 4061 6453 7694 9776
0724 1732 2633 4097 6650 8200 9847
0817 1777 2691 4239 6683 8318 9856
0826 1853 2773 4313 6823 8406 9912
0851 1857 2951 4461 6826 8437
0854 1869 3045 4595 6829 8451
0893 1875 3086 4606 6888 8517
0901 1921 3193 4643 7185 8583
1195 1922 3207 4997 7200 8664

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:17/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 499527
2nd Prize Rs.7000/- 28401
3rd Prize Rs.3500/-
04031 23761 47050 47720 48196
54479 57515 68480 70190 84322
4th Prize Rs.200/-
0176 0427 2742 3399 3904 5592 6324
6367 6499 8558
5th Prize Rs.100/-
1707 2410 3300 3983 4002 4438 5433
5700 8803 9494
6th Prize Rs.50/-
0175 2061 3184 5003 6599 7778 8577
0265 2069 3193 5156 6702 7792 8701
0355 2094 3284 5191 6713 7816 8735
0718 2217 3366 5240 6731 7826 8861
0788 2283 3486 5389 6841 7851 8898
0947 2334 3697 5541 6861 7864 8916
1161 2533 3816 5565 6903 7947 9369
1240 2604 4167 5756 6911 8148 9426
1337 2810 4297 5841 6933 8167 9619
1391 2841 4354 5861 6937 8229 9822
1416 2923 4498 6024 6976 8282
1579 3023 4580 6101 7239 8328
1831 3028 4725 6306 7345 8390
1878 3117 4745 6371 7524 8392
2031 3164 5000 6543 7728 8459

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 176483
2nd Prize Rs.7000/- 20282
3rd Prize Rs.3500/-
27137 32448 37293 45543 47756
48200 78405 84781 89743 98432
4th Prize Rs.200/-
0634 1043 2461 3755 4706 4802 6749
7801 8596 9477
5th Prize Rs.100/-
1186 1722 2197 6725 7065 7683 8164
8183 8798 8946
6th Prize Rs.50/-
0005 1996 3579 5258 6563 8740 9198
0233 2029 3650 5360 6603 8781 9322
0345 2150 3854 5479 6859 8854 9535
0530 2287 3864 5653 7190 8922 9553
0559 2295 3882 5730 7405 8932 9610
0598 2760 4069 5759 7412 8940 9692
0724 2806 4087 5998 7579 8941 9806
1023 2932 4103 6036 7748 8968 9943
1211 2982 4202 6265 7799 9018 9947
1270 3008 4603 6285 7822 9043 9960
1357 3086 4716 6359 7887 9053
1468 3164 4828 6360 8320 9079
1922 3200 4935 6384 8415 9089
1951 3358 4956 6397 8680 9147
1967 3468 5181 6497 8684 9150

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:17/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 178581
2nd Prize Rs.7000/- 16709
3rd Prize Rs.3500/-
20426 33174 36544 56326 62403
71128 78460 91406 93412 98032
4th Prize Rs.200/-
1952 3003 3938 4088 5642 7025 7432
7764 8364 9196
5th Prize Rs.100/-
0039 0225 0619 1869 3252 5098 6626
6643 7357 9407
6th Prize Rs.50/-
0103 0980 2533 4181 5858 7269 9430
0283 0991 2559 4268 6001 7460 9483
0298 1099 2622 4375 6208 7655 9491
0310 1287 2626 4492 6241 7769 9499
0346 1343 2658 4776 6288 7787 9646
0406 1668 2709 4789 6368 7895 9685
0478 1729 2777 4917 6496 8258 9755
0483 1759 3276 4919 6550 8283 9794
0518 1835 3451 4977 6691 8295 9875
0719 1868 3549 5041 6692 8472 9940
0731 1915 3585 5128 6931 8713
0796 1930 3613 5258 6990 8747
0836 2058 3949 5432 7015 8825
0905 2079 4027 5518 7175 9275
0955 2400 4139 5616 7182 9405

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 256843
2nd Prize Rs.7000/- 53785
3rd Prize Rs.3500/-
10444 23634 29863 32407 50903
59187 75131 79293 87021 89165
4th Prize Rs.200/-
1056 2968 5987 6326 6607 6625 6706
9454 9695 9875
5th Prize Rs.100/-
1002 1663 2204 2920 3790 4184 4354
5977 8694 9443
6th Prize Rs.50/-
0292 1594 3048 5278 6429 7968 9106
0323 1598 3139 5280 6431 8147 9208
0412 1718 3290 5354 6575 8263 9239
0418 1807 3292 5398 6637 8297 9365
0489 1981 3338 5464 6702 8307 9578
0496 2018 3354 5523 6744 8340 9589
0564 2191 3383 5551 6768 8516 9760
0634 2230 3473 5569 6797 8543 9851
0662 2249 3483 5663 6844 8603 9916
1099 2251 3541 5729 6967 8822 9999
1138 2487 4148 5847 7089 8854
1292 2507 4398 5993 7226 8905
1320 2696 4455 6238 7271 9056
1417 2851 4981 6343 7366 9094
1561 3042 5073 6408 7419 9098

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:17/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 934142
2nd Prize Rs.7000/- 45829
3rd Prize Rs.3500/-
03645 25503 25638 32812 41875
42600 58642 68851 69906 82775
4th Prize Rs.200/-
1516 5294 5767 6049 6071 7328 7428
7826 9353 9990
5th Prize Rs.100/-
0651 1958 2307 3626 4337 6220 7142
8700 9294 9508
6th Prize Rs.50/-
0042 1569 3004 4899 6370 7435 9314
0206 1579 3016 4978 6479 7476 9375
0466 1691 3076 5028 6564 7834 9379
0575 1909 3290 5224 6579 7928 9415
0596 1922 3663 5226 6716 8064 9539
0634 1926 3714 5256 6718 8195 9556
0669 1979 3739 5507 6827 8204 9567
0676 2378 3742 5513 6864 8316 9710
0821 2393 3759 5519 6873 8387 9856
0957 2465 3832 5784 6920 8459 9931
0970 2522 3836 6108 7055 8564
1140 2554 4404 6134 7164 8576
1202 2588 4817 6242 7186 8974
1270 2687 4854 6304 7376 8980
1398 2692 4872 6353 7400 9199

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 638413
2nd Prize Rs.7000/- 75718
3rd Prize Rs.3500/-
03052 13319 16660 23206 30886
38557 49182 63352 64316 88327
4th Prize Rs.200/-
0378 0678 1005 4744 5197 5954 6126
6739 8638 8912
5th Prize Rs.100/-
0782 4113 4711 6429 7116 7168 7188
7850 9065 9690
6th Prize Rs.50/-
0232 2226 2849 3980 5680 7401 8631
0544 2243 2891 4008 5805 7520 8769
0600 2287 3209 4285 5889 7643 8792
0870 2329 3378 4516 5918 7688 8807
1050 2388 3454 4527 5967 7798 8958
1078 2417 3499 4541 6088 7841 9001
1202 2450 3524 4850 6419 7947 9031
1247 2545 3599 4864 6450 8027 9502
1510 2649 3638 5094 6465 8111 9514
1647 2684 3721 5096 6649 8129 9823
1987 2703 3828 5119 6686 8240
2025 2731 3844 5125 6785 8398
2051 2748 3860 5331 6921 8424
2118 2759 3884 5501 6973 8466
2180 2790 3935 5565 7099 8478

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:17/12/22

SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 514504
2nd Prize Rs.7000/- 82920
3rd Prize Rs.3500/-
14791 25574 25889 36724 47142
58549 69611 71347 82570 93534
4th Prize Rs.200/-
2826 2828 3017 3343 3478 3903 4267
4623 5964 6973
5th Prize Rs.100/-
0764 0786 0843 1814 5749 6357 8374
9121 9149 9666
6th Prize Rs.50/-
0056 1668 3092 4276 5352 7336 9069
0183 1678 3106 4490 5530 7344 9136
0217 1900 3107 4492 5837 7385 9144
0219 2043 3229 4518 5884 7424 9332
0345 2082 3245 4533 6168 7428 9336
0417 2211 3261 4539 6254 7640 9404
0644 2396 3368 4543 6269 7727 9437
0733 2410 3373 4589 6302 7782 9604
0958 2426 3382 4647 6434 7786 9756
1061 2501 3618 4706 6587 8407 9896
1079 2531 3865 4901 6659 8494
1120 2532 3963 4914 6683 8615
1123 2853 4097 5053 6900 8800
1278 2907 4174 5115 6975 8808
1649 2924 4208 5213 6992 8836

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 946369
2nd Prize Rs.7000/- 24952
3rd Prize Rs.3500/-
13418 13992 24556 35624 46925
57664 68935 79628 81385 92151
4th Prize Rs.200/-
0054 0254 4148 5153 6007 6511 7026
7268 8649 9510
5th Prize Rs.100/-
0604 0876 1657 2067 2892 3310 5682
6869 8120 8757
6th Prize Rs.50/-
0018 1360 2703 4207 5370 7264 8844
0078 1398 2780 4215 5429 7501 9000
0089 1471 2956 4272 5565 7581 9222
0503 1513 3178 4373 5626 7835 9223
0593 1587 3201 4594 6045 7870 9285
0628 1618 3291 4623 6353 7948 9369
0649 1709 3474 4838 6488 7961 9558
0680 1710 3483 4972 6548 7984 9727
0803 1781 3533 5099 6581 8114 9733
0873 2036 3614 5141 6686 8231 9762
0922 2266 3659 5172 6716 8260
0927 2335 3688 5249 6780 8301
1158 2351 3749 5273 6832 8426
1214 2553 4000 5313 6983 8544
1260 2592 4133 5360 7200 8810

# బిలావల్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

## బిజెపి నేతల డిమాండ్



శనివారం నెల్లూరులో బిలావల్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీజేపీ నేతలు

**నెల్లూరు డిసెంబరు 17, ప్రభాతవార్త-వైద్యం:** ఉగ్రవాదానికి పుట్టినిల్లు అయిన పాకిస్థాన్ విదేశాంగశాఖమంత్రి బిలావల్ జర్దారీ భుట్టో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రపంచానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని బిజెపి ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి, కాకు విజయలక్ష్మి, జాతీయ కిసాన్‌మోర్చా ఉపా ధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డిలు డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ అధ్యక్షతన పాకిస్థాన్ విదేశాంగ శాఖామంత్రి బిలావల్ జర్దారీ భుట్టో ప్రధాని మోడీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ కూడలి నుండి వీఆర్సీ కూడలి వరకు భుట్టో, పాకిస్థాన్‌లకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిలవల్ జర్దారీ భుట్టో దిష్టిబొమ్మను కాళ్ళతో తంతూ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ భారతదేశ కీర్తిని నలుమూలల విస్తరింప చేస్తున్నాడని, అంత ర్జాతీయ వేదికల మీద అగ్రస్థానానికి దేశాన్ని తీసుకువెళ్తున్నాడని అలాంటి మహోన్నత వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఒక ఉగ్రవాదిలా మాట్లాడుతున్నాడని తీవ్రస్థాయిలో భుట్టోపై మండిపడ్డారు. బిలావల్ చేసిన వ్యాఖ్యలను భారతదేశ ప్రజలే కాక, ప్రపంచదేశ నాయకులు కూడా ఆ వ్యాఖ్యలకు దిగ్భ్రాంతికి గురై ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తుండడం చూస్తూంటే మోడీ ఎంత మనోరంజకంగా ప్రజా పరిపాలన చేస్తున్నాడో అర్థం చేసుకోవచ్చన్నారు. బిన్ లాడెన్‌ని దేవుడుతో భుట్టో పోల్చాడంటే ఇతను ఎంత తీవ్రవాదో అర్థం అవుతోందన్నారు. బిలవల్, పాకిస్థాన్ ఖబడ్దార్ అని, ఇలాగే మీరు, మీ ప్రభుత్వం మాట్లాడుతూ భారతదేశ ప్రతిష్టను దిగజార్చాలని చూస్తే మీ అంతు చూస్తామని వారు హెచ్చరించారు. పాకిస్థాన్ ఖబడ్దార్ అంటూ ఇలాంటి మాటలు మరోసారి మాట్లాడితే 1971 నాటి సంఘటనలు మరలా పునరావృత్తం అవు తాయని వారు హెచ్చరించారు. ప్రపంచ దేశాలను నాశనం చేసేందుకు పూనుకున్న బిన్‌లాడెన్, దావూద్‌ఇబ్రహీం లాంటి ఉగ్రవాదులను, సంఘవిద్రోహక శక్తులకు ఆశ్రయం కల్పించి, పెంచి పోషిస్తోంది మీరే కదాని ఆరోపించారు. పాకిస్థాన్‌లోని ప్రజలు కట్టుబట్టలు లేకుండా అల్లాడుతుంటే అది బట్టబయలు కాకుండా చేసేందుకు మోడీపై లేనిపోని వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్యన్నారు. మీ దేశం ఉగ్రవాదులను పోషించడం వల్లే నేడు మీ దేశంలోని ప్రజలు తిండి దొరకక ఇతర దేశాలకు పలస పోతున్నారని ఆరోపించారు. పాకిస్థాన్ ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారికి సరైన తిండి, కట్టుబట్ట, అందించలేక, భారతదేశంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇతర దేశాలు ఆర్థిక సాయం చేస్తాయనుకోవడం మీ అసమర్ధపాలన, ఉగ్రవాద కార్యకలాపాలకు నిదర్శనమని దుయ్యబట్టారు. జీ-20 దేశాలే ప్రధాని మోడీని కొనియాడుతూంటే ఉగ్రవాద దేశ నేతలైన మీరా మోదీని విమర్శించేదని బిజెపి నాయకులు మండిపడ్డారు. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, బంగ్లాదేశ్, నేపాల్ లాంటి దేశాలు భారత ప్రజలకు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని మోడీకి స్వాగతం పలుకుతున్నాయని వారు గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు అంతర్జాతీయ సంస్థలు మోదీ విధానాలు, ప్రణాళికలు, సబ్కాసాత్-సబ్కావికాస్, సబ్కావిశ్వాస్, సబ్కా ప్రయాస్ అనే మంత్రాన్ని ప్రశంసిస్తున్నారన్నారు. నేడు భారత్ ఆర్థిక నిర్వహణ ఉత్తమంగా ఉండడానికి ప్రధాన కారణం మోదీయేనని వివరించారు. దేశాన్ని ఒక శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దుతున్నాడని కొనియాడారు. అన్ని పార్టీల నేతలు, పార్టీల కతీతంగా ప్రధానిపై చేసిన వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పాకిస్థాన్‌ని ఉగ్రవాద దేశంగా ప్రకటించాలని వారు ఐక్యరాజ్యసమితిని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నవామి గంగ కన్వీనర్ మిడతల రమేష్, రాష్ట్ర నాయకురాలు మారం విజయలక్ష్మి, రాష్ట్ర నాయకుడు మండ్ల ఈశ్వరయ్య, బిజేపీ సీనియర్ నాయకులు రెహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కరణం.బాస్కర్, వంశీధర్‌రెడ్డి, బి.శ్రీనివాసులు, యర్రబోలు రాజేష్, గడ్డం విజయకుమార్, కెవి సుబ్రమణ్యం, నరసింహులు నాయుడు, కాయల మధు, కుడుములు గిరికుమార్‌గౌడ్, దాఎరి ప్రసాద్, జీవరత్నం, యశ్వంత్‌సింగ్, అశోక్‌నాయుడు, కోట వెంకటేశ్వరరావు, కృష్ణ, షఫీవుల్లా, కాలం బుజ్జిరెడ్డి, ధనంజయనాయుడు, సుమన్‌ప్రజాపతి, సుబ్బారావు, చిలకా ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసులురెడ్డి, జివిటి ప్రభాకర్, చిన్నారెడ్డి, డాంగేనాయుడు, రవి, మురళికృష్ణ, దద్దోలు మాల్యాద్రిగౌడ్‌లో నాయకులు పాల్గొన్నారు.



శనివారం బిసి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నేతలు

## రూ.5.65కోట్ల ఎంపీ నిధులతో బిసి భవన్ నిర్మాణం

**కడప కార్పొరేషన్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, మేయర్ కె.సురేష్‌బాబు, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లు అన్నారు. శనివారం కడప నగరంలోని పాత రిమ్స్ నందు బీసీ భవన్ నిర్మాణానికి వారితో పాటు జేసీ సాయికాంత్‌వర్మ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.శంకర్‌రావు, బీసీ సంక్షేమ సంగం యువజన రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్‌లు శంకు స్థాపన చేశారు. అనంతరం జరిగిన సభను ఉద్దేశించి మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ఉన్నాయన్నారు. బీసీలకు 4 రాజ్యసభ సభ్యులుగా, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలుగా బీసీలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారని కొనియాడారు. 56 కార్పొరేషన్లు, డైరెక్టర్లు నియమించారని పేర్కొన్నారు. మొదటి సారి కడపలో బీసీ భవనాన్ని ఏర్పాటు చేయడం చరిత్రాత్మకమన్నారు. ఎంపీలు పరిమాళ్ నత్వాని రూ.5 కోట్లు, అవినాష్‌రెడ్డి రూ.65లక్షల ఎంపీ నిధులతో బీసీ భవన్ ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు. గత టీడీపీ పాలనలో బీసీలకు చేసిందేమీ లేదని విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీ లంటే బ్యాక్ బోన్‌గా గుర్తించిందన్నారు. కడప నడిబొడ్డున 20 సెంట్లను కేటాయించి బీసీలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ భూమి కేటాయించినట్లు తెలిపారు. బీసీ భవన్‌లో మొదటి అంతస్తులో కమ్యూనిటీహాలు, 2వ అంతస్తులో పేద బీసీ నిరుద్యోగులకు స్టడీ సర్కిల్, లైబ్రరీ, మూడో అంతస్తులో అతిథుల కోసం, విద్యార్థుల కోసం రూములు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జడ్పీ వైస్‌ఛైర్మన్ బాలయ్య, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తల లింగమూర్తి, గౌరవ సలహాదారులు ఏవీఆర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్, సిందే రవి చంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పల శివ యాదవ్, గువ్వల మధుసూదన్, వైసీపీ నేతలు పాకా సురేష్, సుబ్బారెడ్డి, మనోజ్, అంజి, టీపీ వెంకట సుబ్బమ్మ, నారాయణమ్మ, విజయకుమారి,కృష్ణవేణి, కమిటీసభ్యులు, బీసీనేతలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాలను ప్రజా అవసరాలకే వినియోగిద్దాం

### మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి, డిసెంబరు 17 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమయిన రాయచోటి చుట్టు ప్రక్కల గల ప్రభుత్వ భూముల పరిరక్షించడం వాటిని ప్రజా అవసరాలకే వినియోగించేలా చూడటం అందరి బాధ్యత అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాష అద్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారాణ సమావేశం జరిగింది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయచోటి ప్రజలకు అన్ని వసతులు కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రాయచోటికి సమీపంలోని దిగువ అబ్బవరం వద్ద 26 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్టేడియ నిర్మాణం కొసం సేకరించినట్లు తెలిపారు. స్టేడియం నిర్మాణపనులతో పాటు పలు రకాల వసతులుకోసం అనుమతులు పొందినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఎగువ అబ్బవరం వద్ద 76 ఎకరాల భూమిలో నగరవనం ఏర్పాటుతో పాటు కంచాలమ్మ చెరువులో పర్యాటకులకు బోటింగ్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. షాధీ ఖానా ఏర్పాటుకు అవసరమయిన భూసేకరణ పనులు జరుగుతున్నాయన్నారు. పట్టణంలోని పలు ముస్లీం స్మశాన వాటికల ప్రహరీగోడల నిర్మాణపనులను రూ.42లక్షలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ బీటి రోడ్డు నిర్మాణం ఎంఐజి లేఅవుట్‌కు అవసరమయిన ప్రతిపాదనలు సక్రమంగా తయారు చేయడం లేదంటూ మున్సిపల్ డిఈ సుధాకర్‌నాయక్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిదిలోని వీధులలో జరగాల్సిన భూగర్భ డ్రైనేజి పనులు జన సంచారంలేని ప్లాట్లలో చేపడుతున్నారంటూ కౌన్సిలర్ కొలిమిహారూన్‌బాష ఆరోపించారు. లక్షలు పెట్టి కొనుగోలు చేసిన వ్యాక్యూమ్ క్లీనర్ నిరుపయోగంగా ఉందని వెంటనే వినియోగంలోకి తేవాలని కౌన్సిలర్‌లు సాధక్ అలీ నరసింహారెడ్డి, హారూన్‌బాష, తదితరులు కమీషనర్‌ను కోరారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే వాక్యూమ్ క్లీనర్‌లను మరమ్మత్తు చేయించి పట్టణంలోని ప్రధాన రోడ్లను శుభ్రపరిచేందుకు వినియోగించాలంటూ కమిషనర్ రాంబాబుకు సూచించారు. ప్రజల కోరికమేరకు బండ్లపెంట ప్రాంతాన్ని హజరత్ సయ్యద్ యూసుఫ్ షా వీధిగా ఠాణా ప్రాంతాన్ని ఎంబి చౌక్‌గా పేర్లను మారుస్తూ కౌన్సిలర్‌లు కోరారు. పలు సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు.

# అల్లరిమూకలను ఉక్కుపాదంతో అణచివేస్తాం

## దౌర్జన్యాలు, హత్యా రాజకీయాలకు చిరునామా టిడిపి: మంత్రి అంబటి

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), డిసెంబర్ 17 ప్రభాతవార్త :** దౌర్జన్యాలకు, హత్య రాజకీయాలకు అడ్రస్ టిడిపి అని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. జిబిఆర్ హాస్పటల్‌లో మాచర్లలో టిడిపి నాయకుల చేతిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న శ్రీనివాసరావు, చల్లా మోహన్‌రావు, వీరయ్యలను వారు పరామర్శించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట రామిరెడ్డిలను హత్యగావించేందుకు భారీ కుట్ర జరుగుతుందన్నారు. వారి కుటుంబానికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఏం చేయాలో తెలియక చంద్రబాబు ఫ్యాక్షనిస్టలను, మర్డర్‌లు చేసి శిక్ష పడిన జూలకంటి బ్రహ్మారెడ్డి వంటి వారిని అక్కడ నిలిపారన్నారు. చంద్రబాబు పల్నాడులో అల్లర్లు సృష్టించి రాష్ట్ర వ్యాప్తంగా ఘర్షణలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని స్పష్టం చేశారు. అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వం కాదని, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టరన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడులో చిచ్చు పెట్టేందుకు టిడిపి ప్రయత్నిస్తుందన్నారు. ఇదేమి ఖర్మ పేరుతో టిడిపి వారు రాడ్లు, కర్రలు, కత్తులు తీసుకొని వైకాపా నాయకులు, కార్యకర్తల ఇళ్ళపైకి వెళ్ళడం, దాడులకు పాల్పడటం అన్యాయమన్నారు. 20 కేసులు లేకపోతే టిడిపి నాయకులే కాదని చంద్రబాబు, లోకేష్‌లు సర్టిఫికెట్లు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. చంద్రబాబు తాటతీస్తాం, రాండి చూసుకుందాం అనే మాటలు కార్యకర్తలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఏడుగురిని హత్య చేసిన బ్రహ్మారెడ్డిని టిడిపి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించిన నాటి నుండి మాచర్లలో విధ్వంసకాండలు ప్రారంభమయ్యాయన్నారు. పల్నాడులో ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రారంభించిన వ్యక్తి బ్రహ్మారెడ్డి అని అన్నారు. ఇటువంటి దాడులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. బిసిలు వైకాపా పార్టీ వెంట ఉన్నారని వారిపై దాడులు చేస్తున్నారన్నారు.దాడికి ప్రతి దాడిఖచ్చితంగాఉంటుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాం బాబు, ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి,డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు హెచ్చరించారు.





శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు, చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శిస్తున్న దృశ్యం



మంత్రి కాన్వాయ్‌పై చెప్పులు విసురుతున్న దృశ్యం

## మంత్రి పెద్దిరెడ్డికి నిరసన సెగ

### చెప్పులతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే శంకర్‌నారాయణ వ్యతిరేక వర్గం

### మంత్రి కారును అడ్డుకున్న వైసిపి శ్రేణులు

**పెనుకొండ, డిసెంబరు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైసిపి వ్యతిరేఖ శ్రేణులు నిరసన సెగ తాకింది. శనివారం పెనుకొండ నియోకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలికేందుకు జాతీయ రహదారి సమీపంలో శ్రీ కృష్ణదేవ రాయ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఒక పక్క ఎమ్మెల్యే శంకర్‌నారాయణకు వ్యతిరేకవర్గం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈ సందర్భంగా వ్యతిరేక వర్గం అవినీతి శంకర్‌నారాయణ డౌన్, డౌన్ జగనన్న ముద్దు శంకరన్న వద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మరో పక్క జై జగన్, శంకర్న్న నాయకత్వం వర్థిల్లాలి, శంకరన్న జిందాబాద్ అంటూ పోటా పోటిగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఇరు వర్గాలను నచ్చజెప్పి శాంతింపజేశారు. ఒకానోక దశలో ఏ సమయంలో ఏమి జరుగుతుందోన్న ఉత్కంఠత ఏర్పడింది. మంత్రి పెద్దిరెడ్డి దగ్గరకు వస్తున్నాడని తెలుసుకున్న వ్యతిరేక వర్గం జాతీయ రహదారి రోడ్డుపై భైటాయించి నిరసన చేపట్టారు. ఇంతలో మంత్రి కాన్వాయ్ రావడంతో ఇరు వర్గాలు ఒక్క సారిగా మంత్రి కారు వద్దకు చేరుకుని నినాదాలు చేశారు. ఈ సమయంలో వైసీపీ కార్యకర్త వెనక నుండి చెప్పులు విసిరారు. కార్యకర్తలకు అన్యాయం చేసారని, పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని దూరం పెట్టారంటూ వారు మంత్రికి వివరించేందుకు ప్రయత్నించారు. ఇరు వర్గాల పోటా పోటిగా మంత్రిపై దూసుకెళ్లడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసి సమావేశానికి బయలు దేరారు. కాన్వాయ్ వెళుతున్న సమయంలో మరో కార్యకర్త చెప్పు చూపించి తన నిరసనను వ్యక్తం చేశారు.

## 22నుంచి తిరుమల ఆలయంలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల22వతేదీ నుంచి 2023జనవరి 15వరకు అధ్యయనోత్సవాలు జరగనున్నాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజులు ముందుగా తిరుమలేశుని సన్నిధిలోదివ్యప్రబంధ అధ్యయంగా పిలిచే ఈ అధ్యయనోత్సవం ప్రారంభమవుతుంది. ఈ సందర్బంగా వైష్ణవ జియ్యంగార్లు స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వారులు రచించిన దివ్యప్రబంధ పాశురాలను గోష్టి గానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజులు ఆలయంలోని రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వరోజున రామానుజనూత్రాందాది, 24వరోజున వరాహస్వా మివారి దివ్యసాత్తుమొర, 25వరోజున అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

# రెండేళ్ల తరువాత గౌరమ్మ గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి,డిసెంబరు 17 ప్రభాతవార్త:** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ధనుర్మాసం నెల రోజుల పాటు గొబ్బెమ్మను గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి. రెండేళ్ళపాటు కోవిడ్ నిబంధనలతో ఊరేగింపు నిర్వహించలేదు. ఈ నేపధ్యంలో శనివారం ధనుర్మాసం సందర్బంగా అమ్మ వారు గొబ్బెమ్మగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. అలంకార మండపంలో దేవేరిని కన్నుల పండువగా అలంకరించి బోయిలు మోసుకుంటూ శివయ్య మండపం నుంచి రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ నుంచి వాహనంపై అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహిం చారు. రెండేళ్ల తరువాత గొబ్బెమ్మ పట్టణంలో గ్రామోత్సవం రావటంతో ఇం టింటా నాలుగుమాడావీధుల్లో అమ్మవారికి హారతులందించి మొక్కులు తీర్చు కున్నారు. ఉత్సవంతోపాటు ఆలయానికిచెందిన ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు.



ధనుర్మాసం సందర్భంగా పట్టణంలో ఊరేగుతున్న అమ్మవారు

**ముక్కంటీశుని దర్శన వేళలివే:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్బంగా దర్శన వేళలు మార్పు చేసినట్లు ఇఒ వికె సాగర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 14 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవా యిద్యాలు,, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రధమ కాలభికంసేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికం(సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం, 10.30 గంటలకు ఉచ్చికాల అభిషేకం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభికేం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30 గంటలకు పళ్ళియార, శుక్ర,శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

# జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు

## రవాణాశాఖ తనిఖీ కేంద్రం సమీపంలో రోడ్డు ప్రమాదం: పులికాట్ జాలరి మృతి

**తడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** తడ మండలం భీములవారిపాలెం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కె.కుప్పన్ (50) అనే పులికాట్ జాలరి మృతిచెందాడు. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన రవాణా శాఖ తనిఖీ కేంద్రం సమీపంలోనే ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. కారూరు పంచాయతీ పరిధిలోని బాలకృష్ణాపురం కుప్పానికి చెందిన జాలరి రోడ్డు దాటుతుండగా, చెన్నై నుంచి తడ వైపు వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో కుప్పన్ అక్కడికక్కడే మృతిచెందాడు. తడ ఎస్ఐ జెపి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలావుంటే ఇటీవల జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా వేగనియంత్రణలో రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. సూళ్లూరుపేట ఎంవిఐ కార్యాలయం పరిధిలో జాతీయ రహదారి ఎక్కువగా ఉంది. తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం, నాయుడుపేట, ఓజిలి మండలాలతో పాటు పెళ్లకూరు, చిట్టమూరు మండలాలను కూడా సూళ్లూరుపేట రవాణా శాఖ కార్యాలయం కిందికి చేర్చారు. అయితే ఈ పరిధిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఏ ఒక్క సంఘటనలోనూ రవాణా శాఖ అధికారులు తగిన విచారణ చేపట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో వాహనాల రాకపోకలు ఎక్కువయ్యాయని, వేగనియంత్రణ లేకుండా వాహనాలు నడపడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు అంటున్నారు. శుక్రవారం రాత్రి బాలకృష్ణాపురం జాలరి మృతిచెందగా అంతకుముందు ఈ నెల 13న తడ మండలం రామాపురం వద్ద గున్ని వెంకటేష్ (44)ను లారీ ఢీకొనడంతో జాతీయ రహదారిపైనే తల మీద బలమైన దెబ్బలు తగిలి మృతిచెందాడు. ఈ నెల 10న తడ మండలం కాదలూరుకు చెందిన ఐ.శ్రీనివాసులు (52) మోటార్‌సైకిల్‌పై వెళుతూ అక్కడికి దగ్గరలోని సూళ్లూరుపేట మలుపు వద్ద కారు ఢీకొని దుర్మరణం చెందాడు. ఈ నెల 1న కొందూరు పంచాయతీ పరిధిలోని పులివేంద్ర వద్ద అదే గ్రామానికి చెందిన మర్రి మస్తాన్ (55) కంటైనర్ లారీ ఢీకొని మృతిచెందాడు. తాజా సంఘటనలో శనివారం ఉదయం సూళ్లూరుపేట వట్రపాలెం సమీపంలో ట్రాక్టర్ బోల్తాపడి చిట్టమూరు మండలానికి చెందిన నాగమ్మ అనే మహిళ మృతిచెందడంతో పాటు పలువురు గాయపడ్డారు. ఈమధ్యమంచు ప్రభావంతో పాటు వాహనాలు నడిపే యువకులు గంజాయికిబానిసలు కావడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయని కొందరు అంటున్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రహదా రులపై తనిఖీలు చేయడం మరిచిపోయారని, వారు వేరే విధుల్లో ఉంటున్నారు తప్ప రోడ్డు ప్రమాదాలనివారణ వైపుకన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.



మెగాజాబ్‌మేళాలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ మధుసూధన రెడ్డి

## మెగా జాబ్‌మేళా విజయవంతం

### శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి సారధ్యంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వారోత్సవాల్లో భాగంగా సామాజిక కార్యక్రమాలతో పాటు ఉపాధి హామీ కూడా కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన మెజా జాబ్‌మేళాలో 3945మంది హాజరు కాగా వారిలో సాఫ్ట్‌వేర్‌లో 1120 మంది నాన్ ఐటి ఉద్యోగాలకు 1035 మంది ఎంపికైనట్లు నిర్వాహకులు ఎంఎల్ఏ కార్యాలయం ప్రకటించింది, రాష్ట్రంలో ఎక్కడ ఏ నియోజకవర్గంలోనూ నిర్వహించని రీతిలో పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి 'జగనన్న జన్మదిన వారోత్సవాలను' చేపట్టారు. మొదటి రోజు విద్యార్థులకు వితరణలతోప్రారంభించిన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 520మంది రక్తదానం చేసారు. శనివారం మిని రక్తదాన శిబిరంలో43మంది రక్తదానం చేసి తమ మానవతా హృదయాలను చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్‌డిఏ పిడి జ్యోతి, డిఇఓ పద్మజ, డిఎస్‌డిఓ శ్యామ్‌మోహన్, డిఎస్‌పి విశ్వనాథం, సిఐ అంజూ యాదవ్, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, బియ్యపు పవిత్రారెడ్డి,నియోజకవర్గ పర్యవేక్షకులు గిరిధర్‌రెడ్డి పార్టీ ప్రముఖులు హాజరయ్యారు.

## 19న జైహో రాష్ట్ర సమ్మేళనం!

### హిందూ ముస్లిం ఐక్యతకై సమైక్యతా ప్రదర్శన: లోక్‌నాథ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** ఈనెల 19వ తేదీ సోమవారం నాయుడుపేటలో రెండు వేల మందితో జైహో రాష్ట్ర స్థాయి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జైహో భారత్ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్ తెలిపారు.శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమానికి చెందిన కరపత్రాలను జైహో భారత్ ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ-ముస్లిం ఐక్యత కోసం,దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల స్ఫూర్తిని,త్యాగాలను నేటి తరానికి పరిచయం చేస్తూ అన్ని రకాల మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే జైహో ఉద్యమం ప్రధాన లక్ష్యమని జైభారత్ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్ స్పష్టం చేశారు.ఆ రోజున ఉదయం 10 గంటలకు గంధీబొమ్మ సెంటర్ నుండి అన్ని మతాలకు చెందిన దేశ భక్తులతో కలిసి సమైక్యతా ప్రదర్శన ర్యాలీ ఉంటుందన్నారు.తరువాత మధ్యాహ్నం 2 గంటలకు అన్ని రాష్ట్రాల నుండి వచ్చిన జైభారత్ ప్రతినిధులతో మహాసభ నిర్వహిస్తామన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులు అష్ఫక్,బిస్మిల్‌లను ఉరితీసిన దినం డిసెంబర్ 19 కాబట్టి,ఆ తేదీ నుండి జనవరి 30 వరకు హిందు-ముస్లిం సమైక్యతా దినాలుగా పాటిస్తూ,రెండు తెలుగు రాష్ట్రాల్లో సభలు,సమైక్యతా సమావేశాలు,ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.జైహో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు మాట్లాడుతూ హిందూ-ముస్లిం ఐక్యతకై రెండు తెలుగు రాష్ట్రాల్లో జరగనున్న ఈ ఐక్యతా దినాల్లో ప్రజలందకూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఐక్యత కోసం,దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీజీ,గఫార్ ఖాన్,షోయబుల్లాఖాన్,బిబి అంతుస్సలాం,ఉద్దంసింగ్,స్వామి వివేకానందలు హిందూ-ముస్లిం ఐక్యతకోసం కృషి చేశారన్నారు.మతం వేరు మతోన్మాదం వేరు కాబట్టి..ఆ మతోన్మాదాన్ని దేశంనుండి తరిమివేయడానికి అం దరూ ముందుకు వచ్చి ఈమహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జైభారత్ జాతీయకార్యదర్శి సత్యనారాయణగోల,రాష్ట్ర నాయకుడు రాఘవదాస్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జైభారత్ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్

## తిరుమల పెద్దజీయర్‌మఠంలో తిరుప్పావై పారాయణం

**తిరుమల,డిసెంబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభ సందర్భంగా కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి శనివారం తెల్లవారుజామున తిరుప్పావై ప్రవచనాలు అరంభమయ్యాయి. నెలరోజులపాటు 2023 జనవరి 14వరకు తిరుప్పావైప్రవచనాలు ఆలయంలో పఠిస్తారు. నెలరోజులు ఏకంగా తెల్లవారుజామున ఆలయంలో గోదాదేవి రచించిన తిరుప్పావై ప్రవచనాలతోనే గోవిందుడిని ఆలయ అర్చకులు, పరిచారికలు మేల్కొలుపుతారు. రోజుకో పాశురం వంతున 30 రోజులు పాటు ఈ పాశురాల పఠిస్తూ మేల్కొలుపుతారు. తిరుమలలోని పెద్దజీయర్ మఠంలో తిరుప్పావై పారాయణం శనివారం ప్రారంభమైంది. ఉదయం 7గంటల నుంచి 8గంటలవరకు ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి ,జీయర్లు పాల్గొని గోదాదేవి తిరుప్పావై మొదటి భాగం ప్రవచనం చేశారు.



రేషన్ కార్డులకు సంబంధించి కేంద్ర మార్గదర్శ కాలతో పాటు సుప్రీంకోర్టు ఆదేశాలు సైతం ఉన్నాయి. కానీ వాటి విషయంలో ప్రభుత్వం అశ్రద్ధ చూపి స్తుంది. ఇలాంటి పరిస్థితులు అర్హులైన వారిని రేషన్ ఇవ్వకపోవడంతో దారిద్య రేఖకు దిగువన ఉన్న వారి పరిస్థితి దయనీయంగా మారుతుంది. వారి స్థితిగతులు మారుస్తామంటూ ఆర్భాటపు ప్రకటనలు తప్ప,ఆచరణలో మాత్రం శూన్యం. సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న రేషన్ కార్డులకు ఎప్పుడు మోక్షం వస్తుందో వేచిచూ డాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బిపిఎల్ లబ్ధిదారుల సంఖ్య రెండు కోట్లకు చేరే అవకా శం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో 564480 అంత్యోదయ అన్న యోజన కార్డులు ఉండగా, దీని ద్వారా 15,32,456 మంది లబ్ధిపొందుతున్నారు.



అదేవిధంగా ఆహార భద్రత కార్డులు 53,92,958 కార్డుల ద్వారా 1,91,29,691 మంది లబ్ధి పొందుతున్నారు. ఈ సంఖ్య కొత్త కార్డుల జారీ ద్వారా రెండుకోట్లు దాటే అవకా శం ఉంది. ఈ కార్డులను ఆధార్‌తో అనుసంధా నం చేసుకోవాలని సూచించింది. ఈక్రమంలో ఆధార్ నెంబర్ లేని వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వీరందరికి సరిపడ బియ్యాన్ని ప్రభుత్వమే సేకరించి ఇస్తుంది. కేంద్రం ఐదు కిలోల బియ్యం ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం దానికి మరోక కిలో కలిపి మొత్తం ఆరు కిలోల బియ్యాన్ని అందిస్తుంది. ఈ బియ్యాన్ని కూడా రూ.1కిలో చొప్పున అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో ఈ బియ్యాన్ని అందరికి ఉచితంగా అందించింది.

# కొత్త రేషన్ కార్డులకు మోక్షం ఎప్పుడో?

**తిరుమలరావు**

రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులకు మోక్షం రావడం లేదు. ఎన్నికలు వస్తున్నాయంటే చాలు రేషన్ కార్డులు ఇస్తున్నామంటూ హల్‌చల్ చేయడం తప్ప ఒరిగేది ఏమి కనిపించడం లేదు. రేషన్ కార్డులకు అర్హులైన వారు చాలా మంది ఉన్నారు. కానీ వారికి రేషన్ కార్డులు అందడం లేదు. అదేవిధంగా గతంలో రద్దయిన వాటిని పునరుద్ధరణ చేయా ల్సి ఉండగా, అదీ కనిపించడం లేదు. రద్దయిన రేషన్ కార్డులతో పాటు, అర్హులకు రేషన్ కార్డులను అందిస్తామంటూ ప్రజాప్రతినిధులు ఆర్భాటంగా ప్రకటనలు జారీచేస్తూనే ఉన్నారు. కానీ ఒక్క అడుగు ముందుకు, పది అడుగులు వెనక్కు అన్నరీతిలో కార్డుల ప్రక్రియ సాగుతున్నాయి. హుజు రాబాద్ ఉప ఎన్నికల సమయంలో రేషన్ కార్డులకు సంబం ధించి హల్‌చల్ చేశారు. ఆ తరువాత ఆ సంగతే మరిచి పోయారు. రేషన్ కార్డులను జారీ చేస్తున్నామంటూ క్షేత్ర స్థాయిలో సర్వేలను సైతం నిర్వహించారు. కానీ కార్డులు ఇచ్చింది 10శాతానికి మించి లేకపోవడం గమనార్హం. 2014 లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ నుంచి సుమారు 22 లక్షల రేషన్‌కార్డులను రద్దు చేసింది. దీనిపై సుప్రీంకోర్టులో పిల్ దాఖలు అయింది. దీనిపై విచారణ నిర్వహించిన సుప్రీంకోర్టు ప్రభుత్వం నుంచి వివరణ కోరింది. సుమారు 22 లక్షల మంది రేషన్ కార్డులను తొలగించడం మంచిది కాదు, దీనిపై సమగ్ర విచారణ నిర్వహించి అర్హులకు కార్డులు ఇవ్వాలని ఆదేశించింది. అయితే తెలంగాణ ప్రభుత్వం మాత్రం 2016నాటి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా 17 అంశాల్లో పరిశీలన జరిపి, నోటీసులు నోటీసులు ఇచ్చినట్లు తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. కొందరు రేషన్ డీలర్ల వద్ద 200 నుంచి 300 కార్డులు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా తొలగించడం సమంజసం కాదని సూచించింది. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అర్హులను గురించి, రీ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించింది. ఆ తరువాత ఉప ఎన్నికలు రావడంతో ప్రభుత్వం రేషన్‌కార్డులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. ఈక్రమంలో అర్హులైన వారిని గుర్తించాలని జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు సూచించింది. అధికారు లు జారీ చేసిన నోటిఫికేషన్ సర్వే అంతా పూర్తి చేశారు. కానీ ఫలితం లేదు. ఇప్పటి వరకు దాదాపు 22లక్షల పాత రేషన్ కార్డులతో పాటు మరో 10లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారు ఎదురు చూస్తున్నారు. కొత్త రేషన్‌కార్డుల జారీ అటుంచి పాత రేషన్



కార్డులలో మార్పులు, చేర్పుల విషయంలో సైతం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నారు. రేషన్‌కార్డు మార్పుకోసం పోతే రేషన్‌కార్డు ఉంటుందా? పోతుందా అన్న అనుమానం ప్రజలను వెంటాడుతుంది. రేషన్ కార్డుకు సంబంధించి మార్పులు కొత్తగా పెళ్లయిన వారు వారి భార్య పేరుగానీ, పిల్లల పేర్లు గానీ చేర్చాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. రేషన్ కార్డులో మార్పు కావాలంటూ దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య మూడు నుంచి నాలుగు లక్షల వరకు ఉంది. సరాసరిగా ఒక్కో జిల్లాలో 11 వేల నుంచి 15వేల వరకు దరఖాస్తులు ఉన్నాయి. మరోవైపు రేషన్‌కార్డులు అర్హులైన వారికి అందివ్వాలంటూ సుప్రీంకోర్టు పలుసూచించింది. అయినప్పటికీ తెలంగాణలో మాత్రం రేషన్‌కార్డుల ప్రక్రియ సజావుగా సాగిన దాఖలాలులేవు రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకుని సంవత్సరాల తరబడి లక్షలాది మందిఎదురు చూస్తున్నారు. ఈ కార్డులకు ఎప్పుడు మోక్షం కలుగుతుందో తెలియడం లేదు. ఉప ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం మరిచిపోవడం ఆనవాయితీగా మారింది. లక్షలాది మంది అర్హులైన వారు ఉన్నప్పటికీ వారికి రేషన్ అందడం లేదు. రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రధానంగా ప్రభుత్వం అందించే వివిధ రకాల ప్రయోజనాలను అందుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ దుకాణాల అందించే రేషన్ అందడం లేదు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఫలితం అందడం లేదు. అనర్హులు ఉన్నారని తీసేసిన కార్డులతో కొత్తగా ఎంతోమంది దరఖాస్తులు చేసుకున్నారు. వారికి కూడా రేషన్ కార్డులు ఇప్పటి వరకు అందలేదు. రేషన్ కార్డులు లేకపోవడంతో కోవిడ్ సమయంలో చాలా మంది నిరుపేదలకు ఇబ్బందులు అందలేదు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివిధ పథకాలను అందుకోలేకపోయారు. రేషన్ దుకాణాలలో ప్రభుత్వం అంది స్తున్న బియ్యం, ఇతర రేషన్ తీసుకోవడంలో విఫలమవుతు న్నారు. మరోవైపు ఎన్నికల సీజన్‌లో హల్ చేయడం ఆ తరువాత రేషన్‌కార్డుల మరిచిపోవడం ఆనవాయితీగా మారింది. రేషన్ కార్డులకు సంబంధించి కేంద్ర మార్గదర్శ కాలతో పాటు సుప్రీంకోర్టు ఆదేశాలు సైతం ఉన్నాయి. కానీ వాటి విషయంలో ప్రభుత్వం అశ్రద్ధ చూపి స్తుంది. ఇలాంటి పరిస్థితులు అర్హులైన వారిని రేషన్ ఇవ్వకపోవడంతో దారిద్య రేఖకు దిగువన ఉన్న వారి పరిస్థితి దయనీయంగా మారుతుంది. వారి స్థితిగతులు మారుస్తామంటూ ఆర్భాటపు ప్రకటనలు తప్ప, ఆచరణలో మాత్రం శూన్యం. సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న రేషన్ కార్డులకు ఎప్పుడు మోక్షం వస్తుందో వేచిచూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బిపిఎల్ లబ్ధిదారుల సంఖ్య రెండు కోట్లకు చేరే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో 564480 అంత్యోదయ అన్న యోజన కార్డులు ఉండగా, దీని ద్వారా 15,32,456 మంది లబ్ధిపొందుతున్నారు. అదేవిధంగా ఆహార భద్రత కార్డులు 53,92,958 కార్డుల ద్వారా 1,91,29,691 మంది లబ్ధి పొందుతున్నారు. ఈ సంఖ్య కొత్తకార్డుల జారీ ద్వారా రెండుకోట్లు దాటే అవకాశం ఉంది. ఈ కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించింది. ఈక్రమంలో ఆధార్ నెంబర్ లేని వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వీరందరికి సరిపడ బియ్యాన్ని ప్రభుత్వమే సేకరించి ఇస్తుంది. కేంద్రం ఐదు కిలోల బియ్యం ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం దానికి మరోక కిలో కలిపి మొత్తం ఆరు కిలోల బియ్యాన్ని అందిస్తుంది. ఈ బియ్యాన్ని కూడా రూ.1కిలో చొప్పున అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో ఈ బియ్యాన్ని అందరికి ఉచితంగా అందించింది.

---


విశ్లేషణ

హిమాచల్‌ప్రదేశ్

# కత్తిమీద సాము!

**ఎ.వి.వి ప్రసాద్**

చాలా కష్టపడి ఒక రాష్ట్రం లో అధికారంలోకి వచ్చి నా, కాంగ్రెస్‌కు కష్టాలు తప్పే పరిస్థితి కనిపించడం లేదు. హిమాచల్ ప్రదేశ్‌లో బిజెపి అధికారం లో కొనసాగుతుందా? లేక రాష్ట్ర సంప్రదాయం ప్రకారం ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందా? అనే ప్రశ్నలకు ఎన్నికల ముందు ఎలాంటి సమాధానం వచ్చినా, ఫలి తాల్లో కాంగ్రెస్‌కు అనుకూలత లభిం చడంతో ఓటర్లు సంప్రదాయాన్నే కొనసాగించారన్నది తేలిపోయింది. అయితే అందివచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ సమర్థవంతంగా ఉపయోగించుకోగలదా? అనే సందేహమే ఇప్పుడు అందరిలో కలుగుతోంది. ఎందుకంటే ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రమాణం చేసి, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వారం రోజులు గడుస్తున్నా మిగిలిన మంత్రిమండలిని ఏర్పాటు చేయడంలో ఇంకా సందిగ్ధ వాతావరణమే నెలకొని ఉంది. కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకొనడంలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులను ఎదుర్కొనవ లసి వచ్చిందో, అదే మళ్లీ మంత్రిమండలి ఏర్పాటులో కూడా కనిపిస్తోంది. ప్రతిభాసింగ్, ముఖేష్‌సింగ్, సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రధానంగా ముఖ్యమంత్రి పదవికోసం పోటీపడ్డారు. మరోఇద్దరు కూడా రేసు లోకి రావడానికి ప్రయత్నించారుగానీ ప్రధానంగా ఆ ముగ్గురి మధ్యనే పోటీనడిచింది. అయితే ప్రియాంక గాంధీ జోక్యంచేసుకొని పార్టీలో వర్గపోరు పెల్లుబుక కుండా జాగ్రత్తపడడంతో సిఎం అభ్యర్థి సమస్య పరి ష్కారమైందిగానీ లేకుంటే ముఖ్యమంత్రిఎంపిక కూడా మరింత ఆలస్యం జరిగిఉండేది.పార్టీ విజయం సాధిం చినా, ప్రధాన నేతలు పలువురు పరాజయం పాలవ డంతో నాయకత్వ సమస్యను ఆరంభంలోనే ఎదుర్కో వలసి వచ్చింది. అయితే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సుఖ్వీందర్ సింగ్‌కే మెజారిటీ సభ్యుల మద్ద తు లభించడంతో పార్టీ అధిష్ఠానం ఆయనకే సిఎం అవకాశం ఇచ్చింది. హిమాచల్‌లో కాంగ్రెస్ అంటేనే వీరభద్రసింగ్‌గా చలామణి అయిన రోజులనుండిచాలా ముందుకు రావడం కూడా ఈ ఎన్నికలతో జరిగిందని చెప్పవచ్చు. పిసిసి చీఫ్‌గా ఉన్న ప్రతిభాసింగ్ సిఎం పదవిని ఆశించడమేగాక, నేరుగా వెళ్లి సోనియా గాంధీతో మాట్లాడి వచ్చారు. తనకు కాకపోతే, కుమా రుడు విక్రమాదిత్యకైనా కేబినెట్‌లో స్థానం కల్పించా లని పట్టుపట్టారు. అయితే ఆమెని ఒప్పించడంలో కూడా ప్రియాంక గాంధి కీలకపాత్ర వహించడంతో సమస్య తుఫానుగా మారకుండా సద్దుమణిగింది. గత ఆదివారం( 11, డిసెంబరు) సుఖ్వీందర్ ప్రమాణ కార్యక్రమానికి ప్రతిభాసింగ్ హాజరు కాకపోవచ్చనే అంతా భావించారు. కానీ ఆమెను కార్యక్రమానికి



సుఖ్వీందర్ సింగ్

రప్పించడంలో కూడా ప్రియాంకే చొరవ తీసు కొని ఒప్పించారు.గతంలో ఆరుసార్లు సిఎం పదవి అలంకరించిన వీరభద్ర సింగ్‌కు భార్య గానే గాక ఎంపిగా కూడా ప్రతిభా సింగ్‌కు పార్టీలో తగిన పట్టుఉంది. ఒక్క సారైనా సిఎం అవ్వాలనే ఆశతో ఈసారి పార్టీ నెగ్గడంతో ఆమె చాలాగట్టిగా ప్రయత్నిం చారు. ఆ అవకాశం జారిపోవడంతో, ఇప్పుడు తమ కుమారుడు విక్రమాదిత్యకు మంత్రిపదవి కోసం ఆమె ప్రయత్నిస్తున్నారు. ప్రియాంక నుంచి తగిన హామీ లభించినట్లుగానే తెలుస్తోందిగానీ, ఆమె మరికొన్ని డిమాండ్ల విషయంలో పార్టీ అధిష్ఠానం తేల్చకపోవ డంతో మంత్రిమండలి ఏర్పాటుజాప్యానికి అది కూడా ఒకారణమని కూడా పరిశీలకులు భావిస్తున్నారు. విక్ర మాదిత్యతోపాటు తన వర్గానికి చెందిన మరో నలు గురు ఎమ్మెల్యేలకు మంత్రిపదవులివ్వాలని కూడా ఆమె డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే పార్టీ అధిష్ఠానంఅందుకు సుముఖంగా లేదనీ,ఆమెనుఒప్పిం చడానికి ప్రయత్నిస్తున్నారనీ చెబుతున్నారు. ప్రతిభా సింగ్ గ్రూపుతోసర్దుకుపోవడం సుఖ్వీందర్‌కు ఇప్పుడు ప్రధాన సమస్య. ముఖ్యమంత్రి ఎంపిక సమయం లోనే ప్రతిభ మద్దతుదారులు పెద్ద ఎత్తున ఆందోళ నలు జరిపారు.సిఎం పదవి తమకే దక్కాలనీ, తమ కుటుంబాన్ని పక్కన పెడితే ఉపద్రవమేనంటూ ప్రతిభ హెచ్చరిక కూడా చేశారు.కానీ పార్టీ అధిష్ఠానంమాత్రం రాజకుటుంబానికి చెందిన ప్రతిభాసింగ్‌కు గాక ఒక సాధారణ బస్‌డ్రైవర్ కుటుంబానికి చెందిన సుఖ్విం దర్‌ను సిఎం పదవికి ఎంపిక చేయడంతో అసమ్మతి జ్వాలలు మంత్రిమండలి ఏర్పడకుండానే వ్యాపించడం మొదలుపెట్టాయి.డిప్యూటీ సిఎంపదవి మరో ముఖ్య నేత ముఖేష్ అగ్నిహోత్రికి లభించడంతో విక్రమాదిత్య కు ఏపదవి ఇస్తారనే విషయంపైప్రస్తుతం తర్జనభర్జన లు జరుగుతున్నాయి.గెలిచిన 40మంది ఎమ్మెల్యేలలో 25మంది సుఖ్వీందర్‌కు మద్దతు పలుకగా,పదిమంది మద్దతు మాత్రమే ప్రతిభకు లభించింది. అయితే వీరభద్రసింగ్‌కు ఉన్న పెద్ద గ్రూపు మద్దతు ఆమెకే లభిస్తుండడంతో ఆమెనుంచి లేదా కుమారుని నుంచి గానీ ముందుముందు సుఖ్వీందర్‌కు సవాళ్లు ఎదురు కావచ్చనే అభిప్రాయమే వ్యక్తమవుతోంది. ఒక డిప్యూ టీగా ముఖేష్‌ను నియమించినా, మరో డిప్యూటీగా విక్రమాదిత్యను నియమించే అవకాశం ఉన్నదనీ,ఆ విషయం తేలగానే మిగిలిన మంత్రులను కూడా భర్తీ చేయవచ్చనీ అంటున్నారు. ముఠాసంస్కృతిని ప్రోత్స హించకుండా అందరు నాయకులు,కార్యకర్తలతో కలిసి మెలసి పనిచేస్తారనే మంచిపేరు సుఖ్వీందర్‌కు ఉంది. అయితే పార్టీలో ఉన్న రెండుమూడు ప్రధాన గ్రూపుల ను ముఖ్యంగా ప్రతిభాసింగ్ గ్రూపును కలుపుకొని పోవడంపైనే ఆయన సామర్థ్యంఆధారపడి ఉంటుంది. దివంగత వీరభద్రసింగ్‌కు ప్రత్యర్థిగా నిలబడగలిగిన సామర్థ్యం సాధించినా,ఇప్పుడు అధికారంలోకి రావడం జరిగింది గనుక దానిని నిలబెట్టుకొనేందుకు చాలా సంయమనంతో ఆయన వ్యవహరించ వలసి ఉంటుం ది.మంత్రిమండలి కూర్పులోఅది ప్రస్ఫుటమవుతుంది. కేబినెట్‌లో అసమతూకం కనిపిస్తే అది ఆయన పదవికి ప్రమాదం తెస్తుందనడంలో సందేహం లేదు. హిమాచల్ కాంగ్రెస్ రాజకీయాలు అటువంటివి మరి.

---

విశ్లేషణ

చైనా

# ఈశాన్య భారత్‌పై 'డ్రాగన్' ఫోకస్!

**గన్ని మోహన్**

సరిహద్దుల దురాక్రమణ చైనాకు కొత్తేమీ కాదు. కేవలం భారత్‌పైనే కాకుండా అటుపక్క నేపాల్, మరోపక్క ఏకంగా దేశాలే తమ భూభాగంలో అంతర్భాగమని చెపుతున్న చైనా తాజా గా అరుణాచల్‌ప్రదేశ్‌పై కన్నేసింది. ఇందుకు ఈశాన్య రాష్ట్రంలోని అరు ణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని వాస్తవాధీన రేఖకు సమీపంలోనే ఉన్న తవాంగ్ సెక్టార్‌ను ఎంపిక చేసుకుంది. ఈ ప్రాంతంపై పట్టుసాధించడం ద్వారా చైనా భారత్‌లోకి సులువుగా ప్రవేశించవచ్చన్న కుట్రతోనే ఏకంగా 300 మందికిపైగా సైనికులను భారత భూభాగంలో చొం బాట్లను ప్రోత్సహించింది. అయితే డ్రాగన్‌సైనికులు ముళ్లకంచెతో ఉన్న కర్రలు, ఇనుపరాడ్లతో వచ్చినా భారత సైన్యాన్ని తక్కువగా అంచనావేయడం వారి పొరపాటయింది. మూకుమ్మడిగా వచ్చినా, గ్రూపులు గా వచ్చినా కంచెను నిర్మించి అప్పటికప్పుడు వారిని సాహసోపేతంగా ప్రతిఘటించడంతో తోకముడిచింది. 2020 నుంచి అటుసిక్కిం, ఇటు అరుణాచల్‌ప్రదేశ్, భారత్ భూటాన్ సరిహద్దుల్లోను, సిలిగురి మీదుగా భారత్‌లోకి ప్రవేశించేందుకు అనువైన మార్గాలను చైనా ఎప్పటికప్పుడు గుర్తించి మ్యాపింగ్‌చేసుకుంటూ ముందుకువస్తోంది. ఇందుకుకారణం తనవద్ద భారీ ఎత్తున ఆయుధ సంపదకలిగి ఉండటమే. సరిహద్దు ల్లో మౌలికవసరులు పెంచుకుంటున్న చైనా ఇపుడు గ్రామాలకు గ్రామాలే నిర్మిస్తోంది. భారత్‌లోని ఉత్తరా ఖండ్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌ల వెంబడి గ్రామాలు నిర్మిస్తోంది. చుంబీ లోయప్రాంతాన్ని కేంద్రంగా చేసు కుని తన కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ లోయ ప్రాంతం సిలిగురి కారిడార్‌కు అత్యంత కీలకమైనదనే చెప్పాలి. వీటికితోడు ఆయుధ సంపత్తిని డంప్‌చేయ డం, రోడ్లు, విద్యుత్, రైలు, వాయుసేనకు వీలైన మార్గాలు ఏర్పాటు చేయడం వంటివి వేగంగా పూర్తి చేస్తోంది.వీటన్నింటినీ చూస్తుంటే చైనాకు యుద్ధకాంక్ష పెరుగుతోందని సూచిస్తోంది. చుంబీ లోయలోని పాంగ్డా ప్రాం తంలో గ్యియావోకాంగ్ అనే గ్రామం ఏర్పాటయింది. మరో రెండు క్లస్టర్లు కొత్తగా నిర్మిస్తోంది. మరింతగా ముందుకు ఆక్రమించుకుంటూ వచ్చి సరిహద్దులు చెరిపేయడమే లక్ష్యంగా పని చేస్తోంది. వీటికంతటికీ కారణం చైనా సరిహద్దు సుమారు నాలుగువేల కిలోమీటర్ల వెంబడి ఖచ్చిత మైన గుర్తింపు లేకపోవడమేనని తెలుస్తోంది. ఎవరికి వారు మాదంటే మాదంటూ దొరికినంత ఆక్రమిస్తు న్నారు. ఇందులో చైనాదే పైచేయిగా ఉందని చెప్పక తప్పదు. ఇపుడు ఈకొత్తగా నిర్మిస్తున్న గ్రామాల్లో వాహనాలు రాకపోకలు రద్దీపెరిగింది. ఈ క్లస్టర్‌ను సత్వరమే ఆక్రమిం చేస్తుందని భారత్ నిఘా వర్గాలు చెపుతున్నాయి. శాటిలైట్ చిత్రాలు కూడా భారత్‌కు అందినా దౌత్యపరంగా పరిష్కరించుకునేందుకు భారత్ మొగ్గు చూపిస్తోంది.



ఇండో-చైనా సరిహద్దు

సరిహద్దుకు సమీపంలో ఏడుకిలో మీటర్ల దూరంలో బుమ్‌లా ప్రాంతం వద్దరోడ్డు ను కూడా చైనాసిబ్బంది చదునుచేయడంకనిపించింది. అదేవిధంగా ఉత్తరాఖండ్‌లో కూడా చైనా ఇదేవిధంగా రెండు గ్రామాలను ఏర్పాటు చేసింది. చురూప్ ప్రాం తంలో వాస్తవాధీనరేఖకు 11కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి.ఇవి ఇపుడు పూర్తయ్యేదశలో ఉన్నాయి.మరో మోడల్ గ్రామాన్ని 35నుంచి 36 చిన్నచిన్న కుగ్రామా లను ఒకటిచేసి నిర్మిస్తోంది.వాటిని క్వాంగ్జేప్రాంతంలో నిర్మిస్తోంది.వాస్తవాధీనరేఖకు 52 కిలోమీటర్ల దూరం లో ఈ ప్రాంతం ఉంది.ఈ వారంలో ఘర్షణ జరిగిన యాంగ్‌త్సే ప్రాంతానికి అత్యంత చేరువగా ఈ చైనా బేస్ ఏర్పాటుచేయడం కేవలం కవ్వింపు చర్యల కోస మేనని తెలుస్తోంది.వాస్తవా ధీనరేఖ వెంబడి ఇపుడు 628 గ్రామాలున్నాయి. ఈ గ్రామాల భూభాగాన్ని ఆక్రమిం చుకోడానికే చైనా తన సరిహద్దు వెంబడి కుట్రలుచేస్తోంది. ఇటీవలికాలంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ భారీసంఖ్యలో ఇక్కడ సైనికులను మోహరిం చింది. త్సేథాంగ్ స్థావరం వదనద సైనిక కదలికలు పెరిగాయి. టిబెట్‌లోని లాసాప్రాంతానికి 150 కిలో మీటర్ల దూరంలో మొత్తం సైనికబలగాలను డ్రాగన్ మొహరించిందని భారత నిఘావర్గాలు కేంద్రానికి నివేదిక కూడాఅందించాయి. ఈప్రాంతం అరుణాచల్ ప్రదేశ్ వాస్తవాధీనరేఖకు అభిముఖంగా ఉంటుంది. ఈప్రాంతంలోని ఆర్మీ4కార్ప్స్‌కు అభిముఖంగా ఉంటు న్నది.పాంగ్టా ఎయిర్‌ఫీల్డ్‌వద్ద టన్నెళ్లను కూడా నిర్మి స్తోంది.ఒక రైల్వేలైన్‌కూడా ఉందని సమాచారం. అరు ణాచల్ కు తూర్పువైపు ఉన్న ప్రాంతంలో 160కిలో మీటర్ల దూరంలో ఈ రైల్వేలైను నిర్మిస్తోంది. అంతేకా కుండా రోడ్లను అప్‌గ్రేట్ చేస్తోంది. సుబాన్‌సిరి ప్రాం తంకు చేరువగా అభిముఖంగా ఉన్న ప్రాంతంలో రోడ్ల నిర్మాణం కూడా ప్రారంభించింది.రోంగ్తోచులులోయలో కూడా కొత్తరోడ్లు శరవేగంగా నిర్మిస్తోంది. మొత్తం 3488 కిలోమీటర్ల వాస్తవాధీనరేఖ పశ్చిమం లడక్, మధ్యప్రాంతం హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పు వైపు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల వెంబడి ఉన్న ఈ సరిహద్దులను చెరిపేసి భూభాగాన్ని లాగేసుకునే కుట్రలనుభారత్ ధీరోధాత్తంగాఎదుర్కొనకపోతే అత్యం త సమీపంలోనే యుద్ధముప్పు ఉందని చెప్పవచ్చు. చైనా దుశ్చర్యలను గుర్తించిన భారత్ కూడా ఈప్రాం తంలో రోడ్లు, టన్నెళ్లు,గుహలు,భూగర్భంలో ఆయుధ నిల్వల గోదాములు నిర్మిస్తోంది. తొమ్మిది టన్నెళ్లు ఉన్నాయి.13వేల అడుగుల ఎత్తున ఉన్న కొండ ప్రాం తంలో 11టన్నెళ్ల నిర్మాణం నిర్మించే ప్రతిపాదనలు చేపట్టింది. రెండువేల కిలోమీటర్ల మేర అరుణాచల్ ప్రాంటియర్ హైవేను నిర్మిస్తోంది.మెక్‌మోహన్ లైన్‌కు సమాంతరంగా ఈ రోడ్డునిర్మిస్తారు. మాగో, తింగ్బు విజయనగర్ సరిహద్దు హైవేగా చెపుతున్న ఈ హైవే వ్యయం సుమారు40వేలకోట్లు. ఎంతగాచేసినా, ప్రతి ఘటనలు తీవ్రస్థాయిలో ఉన్నా చైనా తన వక్రబుద్ధిని మార్చుకోదు. సరికదా యుద్ధంవైపే చకచకా వేస్తున్న అడుగులకు భారత్‌గుణపాఠం చెప్పకపోతే భవిష్యత్తు లో ఈశాన్యభారత్‌కు కష్టకాలమేనని చెప్పకతప్పదు.●

---

# కాంగ్రెస్‌కు గుజరాత్ చెబుతున్న గుణపాఠాలు!



మన్నారం నాగరాజు

భారతదేశ రాజకీయ చరిత్రలో ప్రధాన మంత్రి హోదాలో ఒక్కసారి కూడా ప్రెస్ కాన్ఫరెన్స్ కూడా నిర్వహించని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది మన ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ మాత్రమే. ఈ విషయంపై ఆయన విమర్శకులు సైతం దెప్పిపొడు స్తారు. కానీ ఆయన మద్దతుదారులు మాత్రం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోరు. ఎందుకంటే దాన్ని ఎత్తి చూపడంలో అపో జిషన్ పార్టీలు కూడా భారీ స్థాయిలో విఫలమయ్యాయని అర్థం అవుతున్నది. కనీసం ఒక్కసారి కూడా మీడియా ముందుకు వచ్చి ప్రశ్నలు ఎదుర్కొని వ్యక్తిని.... ప్రగతి చేస్తానని ఢిల్లీ ప్రయాణం ప్రారంభించిన వ్యక్తి నాయకత్వంలో బిజెపి అధికార విస్తరణ పెద్ద ఎత్తున కొనసాగడం కొంత ఆశ్చర్యకరమైన అంశమే. ఇటీవల వెలువడిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నరేంద్రమోడీని ఖ్యాతిని మరింత పెంపొందించాయని చెప్పడంలో ఎటువంటి సంశయం అక్కర్లేదు.ఈ విషయంలో ప్రధానిని కొందరుగుజరాత్ సింహంగా చిత్రీకరించడం కూడా ప్రారంభించారు. గుజరాత్‌లోని మధ్యతరగతి ప్రజలు మోడీని సింహంగానే చూస్తున్నారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ ఎలాంటి సవాళ్లు ఎదుర్కొంటు న్నారన్న వంటి అంశాలు వారికి అక్కర్లేదు. ఇప్పటికీ మధ్యతర గతి ప్రజలు, పట్టణ ప్రాంతాల్లో మోడీకి మంచి ప్రజాదరణ ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం పార్టీది కాదు నరేంద్రమోడీదని అక్కడి జనం చెప్పుకుంటున్నారు మరి.ప్రధాన అపోజిషన్ పార్టీగా ఉన్న కాంగ్రెస్ పరిస్థితి ఏమైంది. ఎందుకంత దిగజారిపోయింది. హిమాచల్‌ప్రదేశ్‌లో చూపించిన తెగువ గుజ రాత్‌లో గుర్తురాలేదా? గుర్తించాల్సిన అవసరం లేదని వదిలేశారా? తప్పు కేవలం ఆ పార్టీ అధినాయకత్వానిది మాత్రమే. గుజరాత్ ఎన్నికలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో రాజకీయాలతో సంబంధం లేదని, దేశాన్ని కలిపేందుకు యాత్ర చేస్తున్నట్లు ఒక భారత్ జోడో యాత్రను చేస్తున్నారు. అసలు రాజకీయాలతో సంబంధం లేకుండా దేశాన్ని ఏమైనా చేయ గలరా. అప్పటి స్వాతంత్ర్య ఉద్యమం కూడా రాజకీయాలతోనే వచ్చింది కదా. అంతదాకా ఎందుకు తెలంగాణ ఉద్యమం కూడా రాజకీయ నాయకులు ఏకమై చేస్తేనే కదా ఉవ్వెత్తున ఎగసి రాష్ట్రం ఏర్పడింది. మరి రాహుల్ గాంధీ ఏంటో రాజకీయాలతో సంబంధం లేకుండా దేశాన్ని కలుపుతానని అర్థం లేని వ్యాఖ్యలు చేయడం సగటు కాంగ్రెస్ కార్యకర్తకు కూడా సముచితంగా అని పించడం లేదు. రాహుల్ గాంధీ మంచి వ్యక్తిగా ముద్ర ఉన్నప్ప టికీ, రాజకీయాల్లో రాజకీయాలే చేయాలి. రాజకీయాలే మాట్లా డాలి. ఆ పని రాహుల్ చేయడం లేదు. అందుకే ఈ రోజు బిజెపి, ఇతర ప్రాంతీయ శక్తులు వారి పరిధికి మించి ఎదుగుతు న్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠం అవ్వాలి. అవుతాయని ఆశిద్దాం. ఇటీవల గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ రికార్డుస్థాయిలో విజ యం సాధించింది. ఇలాంటి విషయాన్ని 1985లో మాధవ్‌సింగ్ సోలంకి నేతృత్వంలో కాంగ్రెస్ చూసింది. ఆనాడు పార్టీకి 149 సీట్లు వచ్చాయి. అప్పటికది చరిత్రాత్మక విజయం కాంగ్రెస్‌కి. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకుడు మాధవ్‌సింగ్ సోలంకి రికార్డును బిజెపి బద్దలు కొట్టింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఇక్కడ మొదట్నుంచీ ఎలాంటి అనిశ్చితి రావడంలేదని పొలిటికల్ పండితులు చెబుతున్నారు. 1995 నుంచి గుజరాత్ ఎన్నికల్లో బిజెపి వరుసగా గెలుస్తూ వస్తోంది. అయితే కాంగ్రెస్ ఓటింగ్ శాతం కూడా 40కి అటూఇటూగా ఉండేది.కానీ, ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటింగ్ శాతం 27.3 శాతానికి పడిపోవడం గమనార్హం. మరోవైపు మొదటిసారి బరిలోకి దిగిన ఆమ్ ఆద్మీపార్టీ ఓటింగ్ శాతం 12.9 శాతం పొందగలిగింది. ఈ ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్ ఓటు బ్యాంకును దారుణంగా దెబ్బతీసిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. నేడు బిజెపి విజయం లో ఆప్ ప్రధాన పాత్ర పోషించిందని చెబుతున్నారు. 2017 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటింగ్ శాతం 49.1. తాజా గా ఇది 53కు అటూఇటూగా ఉంది. గతసారి 49 శాతం ఓట్లతో



బిజెపి గెలుచుకొంది 99సీట్లు. కానీ ప్రస్తుతం 150కి పైగా సీట్లలో పార్టీ విజయం సాధించింది. మూడు శాతం ఓటింగ్ తేడాతో బిజెపి భారీ విజయం నమోదు చేసింది.మూడు శాత మేనా? గత అసెంబ్లీ ఎన్నికల్లో 41.4 శాతం ఓటింగ్‌తో 77 సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ఓటింగ్ శాతం 27కు పడిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ ఓటింగ్ కు ఆప్ ఓటింగ్‌ను కూడా కలిపినా కూడా 2017లో కాంగ్రెస్ ఒక్కటే సంపాదించిన ఓటింగ్ శాతం కంటే తక్కువగా ఉంది. 2019లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ 26 సీట్లనూ బిజెపి గెలుచు కుంది. అప్పుడు బిజెపి ఓటింగ్ శాతం 62.21.కాంగ్రెస్ 32.11 శాతం ఓట్లు సంపాదించినప్పటికీ, ఒక్కసీటు కూడా గెలుచుకో లేదు. ప్రస్తుతం మాత్రం కాంగ్రెస్ ఓటమిలో ఆప్‌దే ప్రధాన పాత్ర అని మరికొందరు రాజకీయ నిపుణులు కూడా విశ్లేషణలు చేస్తున్నారు.1995 నుంచి కాంగ్రెస్ ఓటింగ్ శాతం 40 శాతానికి అటూఇటూగా ఉంటూవస్తోంది. కానీ, ప్రస్తుతం ఇది 30 శాతం కంటే తక్కువకు పడిపోయింది. అంటే బిజెపి వ్యతిరేక ఓటు బ్యాంకుకు ఆప్ గండి కొట్టింది. అదే సమయంలో బిజెపి ఓటు బ్యాంకును కేజ్రీవాల్ చీల్చలేకపోయారు. కానీ ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆమ్ ఆద్మీ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ ఇటా లియా, పార్టీనాయకుడు అల్పేశ్ కథారియా గెలుస్తారని భావిం చాం. కానీ వారు గెలువలేదు. ఆమ్ ఆద్మీ నిజంగా బలమైనదైతే దాని నాయకుడు గెలవాలి కదా. మరోవైపు ప్రచారంలోనూ కాంగ్రెస్ నాయకులు పెద్దగా కనిపించలేదు. కేవలం బిజెపి, ఆప్ నాయకులే కనిపించారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో కేజ్రీవాల్ విజయవంతం అయ్యారు. బిజెపిని మాత్రం ఆయన ఏమీ చేయ లేకపోయారు. గుజరాత్‌కు నరేంద్రమోడీకి విడదీయరాని అను బంధం ఉంది. దాన్ని విడదీయడం అంత తేలిక కాదని చెబుతు న్నారు. కానీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉత్తరప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకత భారత్‌లోని ఇతర రాష్ట్రాల కంటే ముందే వచ్చాయన్న విషయం మర్చిపోకూడదు. అపోషిజన్ పార్టీగా కాంగ్రెస్ ఆ దిశగాఎత్తులు వేయలేకపోయింది. సరైన పంథాలో ఆ పార్టీ వ్యూహాలు రచించి ఉంటేగెలుపు పెద్ద కష్టం కాకపోయేది. సరైన వ్యూహాలు రచిస్తే అధికార బిజెపిని దెబ్బకొట్టడం పెద్ద కష్టమేమీ కాదు. ఎందుకంటే బిజెపికి బలం, బలహీనత రెండూ ప్రధాని నరేంద్రమోడీయే. ఇండియాలో ప్రతి మూడు ప్రభుత్వాలలో రెండు ఎన్నికల తర్వాత అధికారం కోల్పో తుంటాయి. అదే అమెరికాలో అయితే దీనికి పూర్తిగా విరుద్ధంగా జరుగుతుందన్న విషయం తెలిసిందే. మూడింట రెండు ప్రభు త్వాలను ప్రజలు మళ్లీ ఎన్నుకుంటుంటారు. అయితే భారతదేశం లో ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురుకావడానికి బిజెపి నేత నరేంద్ర మోడీ మినహాయింపుగా చెప్పుకోవచ్చు. నరేంద్రమోడీ గుజరాత్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరుసగా మూడుసార్లు బిజెపిని గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఏడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం. ప్రస్తుత గుజరాత్ ఎన్నికలను మోడీ తనకు రిఫరెండమ్ అన్నట్లుగామార్చే శారు. ఆయన అక్కడ 30కిపైగా ఎన్నికల ప్రచార ర్యాలీలలో మాట్లాడారు. ఒక ప్రధాన మంత్రి ఇలా అసెంబ్లీ ఎన్నికకు ఇంత సమయం కేటాయిస్తారని ఎవరూ అనుకోరని ప్రజలు అభిప్రాయ పడ్డారు. హిందూ జాతీయ వాదం, ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు రెండింటినీ కలిపి మోడీ ఇచ్చే హామీలు ఓటర్లను ఆకట్టుకోగలుగు తున్నాయి. పెట్టుబడులను ఆకర్షించడం, తలసరి ఆదాయం విషయంలో భారత్‌లోని అనేక రాష్ట్రాల కంటే గుజరాత్ ముం దుంది. దేశంలోనే తమది నాలుగో అతిపెద్ద ఎకానమీ అని కూడా గుజరాత్ ప్రభుత్వం చెబుతుంది. అయితే మిగతా అన్ని రాష్ట్రాల మాదిరిగానే గుజరాత్‌లోనూ నిరుద్యోగం, ధరలు పెరు గుతున్నాయి. మరోవైపు గుజరాత్ కంటే పేద రాష్ట్రాలు కూడా మాతాశిశుమరణాల నివారణలో గుజరాత్ కంటే మెరుగ్గా ఉన్నాయి. గుజరాత్‌ను మూడుసార్లు పాలించిన మోడీ తరువాత ఆ పార్టీ నుంచి ముఖ్యమంత్రులైన వారు మోడీ స్థాయిలో ఓటర్ల అండదండలు సంపాదించలేకపోయారు. 2014లో మోడీ వార ణాసిలో పోటీ చేసినప్పుడు కేజ్రీవాల్ ఆయనపై పోటీచేసి ఓటమి పాలయ్యారు. జాతీయస్థాయిలో బిజెపికి ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందన్న వాతావరణం కనిపిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ స్థానాన్ని ఆక్రమిస్తున్నట్లు అగుపిస్తోంది. బిజెపి గెలుపు సమీకరణం నుంచి మోడీని వేరు చేసి చూడండి ఏమవుతుంది. బిజెపి చాలా బలహీనంగా కనిపి స్తుంది కదా. మరి కాంగ్రెస్ పరిస్థితి? దాన్ని ఏ విధంగానూ అంచనా వేయలేనిస్థితి చేరుకోవడం శోచనీయం. ●




సత్తెనపల్లిలో తెదేపా నేతల గృహనిర్బంధం అరెస్ట్‌ల నేపథ్యంలో.. ఉద్రిక్తత


# గుంటూరు వార్త




## ఫ్యాక్షనిస్టులే ఘర్షణకు కారణం

పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

మెయిన్‌లో



# మాచర్లలో కొనసాగిన ఉద్రిక్తత!

## -నిర్మానుష్యంగా మారిన రహదారులు-తిరగని ఆర్టీసీ బస్సులు







మెయిన్‌లో

## రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేసిన సిఎం జగన్: ప్రత్తిపాటి ధ్వజం



చిలకలూరిపేట,డిసెంబర్17,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి ఆలోచన విధానం చూస్తుంటే రాష్ట్రాన్ని రావణకాష్టంగా తయారు చేస్తున్నట్లుగా తెలుస్తుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వైకాపా సమీక్షా సమావేశాలలో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు రాష్ట్రంలో వైకాపా దయనీయ స్దితిలో ఉన న్నట్లు తెలుసు _ందన్నారు. ఈ ప్రభుత్వంలో అరాచకాలు, విధ్వంసాలు, కూల్చటాలు తప్ప అభివృద్ధి సున్నా అని ఎద్దేవా చేశారు. మాచర్లలో బ్రహ్మారెడ్డికి ఉన్నప్రజాదరణ తట్టుకోలేక నిన్న మాచర్లలో విధ్వంసం సృష్టించారన్నారు. ఎక్కడైనా ప్రతిపక్ష నాయకుడిని నియోజకవర్గం దాటించిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. గతంలో బుద్ద వెంకన్న, బోండా ఉమా మీద దాడిచేసి చంపే ప్రయత్నం చేశారన్నారు. వారిపై దాడికి పాల్పడ్డ వ్యక్తి ఛైర్మన్ అయ్యాడన్నారు. వైకాపా ప్రభుత్వంలో దాడులు చేసేవారికి అరాచకాలు సృష్టించేవారికి ప్రమోషన్‌లు ఇస్తారని ఎద్దేవా చేశారు. మాచర్ల కార్యకర్తలను పరామర్శించేందుకు వెళుతున్న తనను పోలీసులు గృహ నిర్బందం చేశారన్నారు. ప్రతిపక్ష నాయకులను అణచి వేసేందుకు పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంపూర్ణ మద్యనిషేదం పేరుతో అడపడుచులను, జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులన మోసం చేశారన్నారు.

**పేదవారిపై మంత్రి విడదల రజినికి ఎందుకింత కక్ష ?**

పేదవారిపై మంత్రి విడదల రజనికి ఎందుకింత కక్ష అని మాజీమంత్రి ప్రత్తిపాటి అన్నారు. తెలుగుదేశం పార్టీ హయంలో నిరుపేదలకు 6500 గృహాలు నిర్మిస్తే వైసిపి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలైనా ఇప్పటివరకు లబ్దిదారులకు ఆ ఇళ్లను ఇవ్వకపోవటం ఏమిటని ప్రశ్నించారు. మూడున్నర సంవత్సరాలుగా లబ్దిదారులు ఇళ్ల అద్దెలు చెల్లిసు_న్నారన్నారు. ఇప్పటికే పెట్టుబడులకు వడ్డీలు కడుతూ నష్టపోయారని తెలిపారు. ఆనాడు డ్రా సిస్టంలో లబ్దిదారులను తన,మన చూడకుండా ఇళ్లు కేటాయించామన్నారు. నేడు సింగిల్ బెడ్‌రూం ఉన్నవారికి డబుల్ బెడ్‌రూం ఇస్తూ లబ్దిదారుల ఎలాట్‌మెంట్‌ను కూడా మార్చి అవినీతిని పాల్పడ్డారన్నారు. ఇళ్ల స్దలాల పేరుతో మంత్రి అవినీతికి పాల్పడ్డారని దీనికి నిదర్శనం హైకోర్టు నుండి వచ్చిన నోటీసులేనని అన్నారు. మంత్రికి కప్పం కట్టనిదే నియోజకవర్గంలో ఏ పని జరగటల్లేదని అన్నారు.

# అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

### కష్టకాలంలో దూరంగా ఉండడం బాధేస్తోంది: టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి



మాచర్ల, డిసెంబరు 17 ప్రభాతవార్తః కార్యకర్తలెవరూ అధైర్య పడొద్దు.. అండగా ఉంటా.. కష్టకాలంలో మీకు దూరంగా ఉండడం బాదేస్తోందని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. రాష్ట్రం మొత్తం వైసీపీ దహనకాండను చూస్తోందన్నారు. రానున్న రోజుల్లో మాచర్ల నియోజకవర్గంలో టీడీపీని గెలిపించుకుందామన్నారు. మనకు భరోసాగా నిలిచేందుకు త్వరలోనే మన అధినేత చంద్రబాబునాయుడు, లోకేష్, రాష్ట్ర నేతలు మాచర్లకు విచ్చేస్తారన్నారు. ఎవరెన్ని కేసులు పెట్టినా వెనక్కు తగ్గేది లేదన్నారు. నష్టపోయిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటామన్నారు. తనను పట్టణం నుంచి పంపేందుకు ఉత్సాహం చూపిన పోలీసులు అల్లర్లను అడ్డుకోవడంలో ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. శనివారం జిల్లా ఎస్పీ పట్టణంలో ఉన న్నప్పటికీ ఉదయం సమయంలో వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యాలయానికి వెళ్లి మరోసారి ధ్వంసం చేశారన్నారు. పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, తురకా కిషోర్‌లు అల్లర్లకు పాల్పడి టీడీపీ కార్యకర్తల వాహదాలను ధ్వంసం చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంపై ముందుగానే సమాచారం ఇచ్చినప్పటికీ ఘర్షణ జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోలేదన్నారు. తన వాహనం కనీసంగా పోలీసులు ఎస్కార్ట్స్‌ను కూడా పంపలేదన్నారు. వైసీపీ నేతలు తమ కార్యకర్తలపై చేసిన దాడిని ప్రతిఘటించగానే వైసీపీ వర్గీయులు అక్కడి నుంచి పారిపోయారని, తరువాత పోలీసులు వచ్చి తమ కార్యకర్తలపై లాఠీ చార్జి చేశారన్నారు. టీడీపీ నేతల గృహాలు, వాహనాలపై దాడులు చేయడం సిగ్గు మాలిన చర్య అని బ్రహ్మారెడ్డి అన్నారు.

## బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు

మాచర్ల, డిసెంబరు 17 ప్రభాతవార్తః పట్టణంలో శుక్రవారం రాత్రి టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డితోపాటు మరో 9 మందిపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. చల్లా మోహన్ ఫిర్యాదు మేరకు మొత్తం 32 మంది టీడీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. జూలకంటి బ్రహ్మారెడ్డి, కుర్రి శివారెడ్డి, పంగులూరి అంజయ్య, షేక్ బాబుఖాన్, సయ్యద్ అన్వర్, కొమెర దుర్గారావు, యర్రం పోలురెడ్డి, పులుసు ప్రతాపరెడ్డి, సాతులూరి కుమార్, షేక్ నాగూర్‌బాషా, కారుమంచి రామకృష్ణ, జానకి రామయ్య, బూసాని వేణుగోపాల్, బృంగా వెంకటేశ్వర్లు, గొంటు సుమంత్‌రెడ్డి, మేకల దాసు, మున్నా రాంబాబు, సురేష్, కొమెర శివ, బృంగా రామాంజినేయులు, షేక్ మొహిద్దీన్, కొండ్రు మధు, జవిశెట్టి సైదయ్య, తోట వీరాంజనేయులు, చెన్నూరి శివ, బండారు కృష్ణవేణి, పెరుమాళ్ల పుల్లారావు, మూఢావత్ వజ్రం నాయక్, రెడ్యానాయక్, మంజుల వెంకటేశ్వర్లు, ఎస్‌కే సైఫుల్లా, గుండాల సైదులుపై కేసులు నమోదు చేశారు.

# నరేంద్ర ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత



7

## శాశ్వత అధికారమే లక్ష్యంగా దాడులను ప్రోత్సహిస్తున్న వైకాపా

### --జనసేనాని సభకు రైతుల్ని రానికుండా అడ్డంకులు

### --నేడు సత్తెనపల్లిలో జనసేనాని భారీ సభ : నాదెండ్ల మనోహర్



గుంటూరు అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త : శాశ్వత అధికారమే లక్ష్యంగా వైకాపా నాయకులు రాష్ట్రంలో దాడుల ను ప్రోత్సహిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. శనివారం స్థానిక లాడ్జి సెంటర్లో జనసేన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ఊహించిన దానికంటే కౌలు రైతులు ఆత్మహత్యలు అధికంగా ఉన్నాయి.సుమారు 280మందికి పైగా మృతి చెందిన రైతు కుటుంబాలకు పవన్ కళ్యాణ్ చెక్కులు పంపిణీ చేస్తారన్నారు.అప్పుడే కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు వైకాపా నాయకులు మొదలు పెట్టారని ఆరోపించారు. సత్తెనపల్లిలో రైతు భరోసా సభ మధ్యాహ్నం 12గంటలకే ప్రారంభించనున్నామని తెలిపారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమల్,జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షుడు అడపా మానిక్యాలరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు రామచంద్రప్రసాద్,జనసేన కార్పొరేటర్లు యర్రంశెట్టి పద్మావతి,దాసరి లక్ష్మీ ౖదుర్గ,కొత్తకోట ప్రసాదు,వీర మహిళలు పాకనాటి రమాదేవి,జనగాం మల్లేశ్వరీ,ఆసియా తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఉందని దాడులకు తెగబడితే ఖబడ్దార్: జివి



వినుకొండ, డిసెంబర్17 ,ప్రభాతవార్త: ప్రజాస్వా మ్యంలో అధికార పార్టీ రౌడీయిజానికి వైకాపా గూండాల దాడులకు కొమ్ము కాస్తారా అని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పోలీసులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మాచర్ల నియోజక వర్గంలో తెదేపా శ్రేణులపై వైకాపా నాయకులు, కార్యకర్తలు చేసిన దాడులు, విధ్వంసకాండను ఖండిస్తూ బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా ఎస్పీకి వినతిపత్రం ఇచ్చేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని వినుకొండ పోలీసులు అడ్డుకున్నారు. శనివారం ఉదయం జీ.వీ కార్యకర్తలతో తన నివాసం నుండి శాంతియుత పద్దతిలో నర్సరావుపేట ఎస్పీ కార్యాలయంకు వెళుతుండగా పట్టణ సీఐ అశోక్‌బాబు, ఎస్సై రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోలీసులు అడ్డగించారు. దీంతో తెదేపా నాయకులకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం తోపులాట జరిగింది. రాజ్యాంగ బద్దంగా నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పోలీసుల తీరుపై జీ.వీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా జీ.వీ మీడియాతో మాట్లాడుతూ వైకాపా నేతలకు అధికారం ఉందని విచ ్చలవిడిగా దాడులకు తెగబడుతున్నారని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంతగా దిగజారాయో మాచర్ల సంఘటన నిదర్శమన్నారు. తెదేపా నాయకుల ఇళ్ళను, కార్యాలయాలను, వాహనాలను తగలబెడుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేక తట్టుకోలేక మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పల్నాడులో ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. దీనికి వైకాపా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కేసులు, దాడులకు బెదిరేది లేదని నిందితులపై కఠిన చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం పోలీసులు వాహనంలో జీ.వీని పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు జీ.వీని విడుదల చేయాలని నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో డిఎల్‌డిఏ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు, రోడ్డా వీరాంజనేయరెడ్డి, దాసరి కోటేశ్వరరావు, బొట్ల అంజయ్య, బచ్చు అంజిరెడ్డి, సోమేపల్లి శ్రీనివాసరావు, దస్తగిరి, ముప్పూ ్వరి చౌడమ్మ, బొట్లగుంట్ల లక్ష్మి, సీనియర్ న్యాయవాదులు రామకోటేశ్వరరావు, సైదారావు, సిద్దయ్య, మీసాల శ్రీనివాసరావు, పట్టణ తెదేపా అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు, నాయకులు షమీమ్, సొదాగర్‌జానీ, పెమ్మసాని నాగేశ్వరరావు, గన్నమనేని వెంకయ్య, గడిపూడి విశ్వనాథం, గోవిందునాయక్, వంకాయలపాటి పేరయ్య, ముంద్రు సుబ్బారావు, గుంటూరు సాంబశివరావు, గోరంట్ల హనుమంతరావు, మక్కెన కొండలు, కర్నాటి వెంకటరెడ్డి, ముత్తినేని ఏడుకొండలు, మాదినేని ఆంజనేయులు, పువ్వాడ కృష్ణ, సోమేపల్లి బ్రహ్మయ్య, ఐనాల కోటేశ్వరావు, బైలడుగు రామయ్య, నంబుల గురునాధం,రావుల మల్లేశ్వరరావు, మాదాల చిరంజీవి, గాయం శివ మల్లారెడ్డి, వంకాయలపాటి రామకృష్ణ, బాల గురవయ్య తదితరులు ఉన్నారు.

# యువజనోత్సవాల విజేత గుంటూరు బి.హెచ్.కళాశాల

### - ఛాంపియన్ ట్రోఫీలను అందించిన మంత్రి రోజా

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు17, ప్రభాతవార్త: మూడు రోజుల యువ సంబరాలు శనివారంతో ముగిశాయి. అంతర కళాశాలల యువజనోత్సవాలు -అనుసృజన -2022 అట్టహాసంగా ముగిశాయి. 23 ఈవెంట్లలో జరిగిన పోటీలలో అనుబంద కళాశాలల కేటగిరిలో 74మార్కులు సాధించిన గుంటూరుకు చెందిన బండ్లమూడి హనుమాయమ్మ మహిళా కళాశాల ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకుంది. రన్నర్స్‌గా గుంటూరు హిందూ కళాశాల నిలిచింది. విజ్ఞాన్ కళాశాల మూడవ స్థానంతో సరిపెట్టుకుంది. యూనివర్సిటీ కళాశాలల కేటగిరిలో ఆర్ట్స్, కామర్స్ అండ్ లా కళాశాల 42 మార్కులతో ఛాంపియన్‌గా నిలువగా, రెండవ స్థానంలో సైన్స్ కళాశాల నిలిచింది. విజేతలకు రాష్ట్ర క్రీడా, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖా మంత్రి ఆర్.కె.రోజా, బరి ్నంగ్ స్టార్ సంపూర్ణేష్‌బాబు, ఏఎన్‌యు వీసి ఆచార్య పట్టేటి రాజశేఖర్ తదితరులు ట్రోఫీలను అందజేశారు.

**ప్రతిభ ఒక్కటే గీటురాయి: మంత్రి రోజా**

నేటి తరం యువతకు ఎన్నో రకాల అవకాశాలున్నాయని వాటిని ప్రతిభతో అందిపుచ్చుకోవాలసి పిలుపునిచ్చారు. అంతర కళాశాలల యువజనోత్సవాలు- అనుసృజనకు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రోజా విద్యార్థులకు విలువైన సందేశం ఇచ్చారు. చదువుతో పాటు సాంస్కృతిక కళలపై విద్యార్థులు మక్కువ చూపాలన్నారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, జానపద




ప్రదర్శనలు రాబోవు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చదువు అంటే నాకు చాలా ఇష్టం. ఇక్కడ యువజనోత్సవాలను చూస్తుంటే నేను చదువుకున్న రోజులు గుర్తుకువస్తున్నాయని, నేను కూడా అప్పట్లో యువజనోత్సవాలలో పాల్గొన్నానని ఆ అనుభవంతో తనకు సినిమా అవకాశాలు వచ్చాయన్నారు. అప్పటి నుంచి నేడు 30ఏళ్ళు సినీ పరిశ్రమలో ఉన్నానన్నారు. మనిషి అన్నాక కాసింత కళాపోషణ ఉండాలని దివంగత దిగ్గజ నటులు రావుగోపాలరావు అంటారని యువతో కూడా అన్ని కళల్లో ప్రావీణ్యం ఉండాలన్నారు. ప్రతిభ ఎవరి సొత్తు కాదన్నారు. ప్రతిభకు కులం, మతం, డబ్బు అడ్డుకాదని పేర్కొన్నారు. యువజనోత్సవాల్లో మీరు చూపే ప్రతిభ మిమ్మలను ఉన్నత స్థానంలోకి నిలిపే అవకాశాలున్నాయన్నారు. ఇటువంటి



ఉత్సవాల్లో క్రియేటివిటి, టాలెంట్‌లు చూపితే మీరే బర్నింగ్‌స్టార్‌లుగా, స్మైలింగ్ స్టార్‌లుగా, రైటర్స్‌గా, డైరెక్టర్స్‌గా నిలుపుతాయన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, అల్లరి చేయొచ్చు కానీ దానికీ హద్దులుంటాయని అన్నారు. ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అప్పుడు తలిదండ్రులకు, విద్యా సంస్థకు పేరు తేవాలన్నారు. రాష్ట్రంలో మీరు ఏం చదువుకోవాలన్నా జగనన్న ఉన్నాడని, ఆయన ముఖ్యమంత్రిగా ఉండటం మన అదృష్టం అని పేర్కొన్నారు. కులం, మతం చూడకుండా విద్యను అందిస్తున్నాడని కొనియాడారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో మంచిస్థితిలో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు ట్రోఫీలు అందజేశారు. అనంతరం వైస్‌ఛాన్సలర్ ఆచార్య పట్టేటి రాజశేఖర్ మంత్రి రోజాను ఘనంగా సత్కరించారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టర్ విడుదల



చిలకలూరిపేట, డిసెంబర్17, ప్రభాతవార్త : ఇంధన పొదుపు వారోత్స వాలను పురస్కరించుకొని విద్యుత్‌శాఖ విడుదల చేసిన పోస్టర్లను, గోడ ప్రతులను శనివారం మంత్రి విడదల రజిని, జిల్లా కలెక్టర్‌లోతేటి శివశంకర్‌లు ఆవిష్కరించారు. టిడ్కో గృహ సముదాయాల ప్రారంభోత్స వంలో జరిగిన సభలో మంత్రి విడదల రజిని, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌లు ఈ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ విద్యుత్ పొదుపుతో జరుగుదేశ అభివృది ్ధతో భవిష్యత్ తరాలకు వెలుగులు నింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోడిఎస్పి విజయభాస్కర్, చిలకలూరిపేట మున్సి పల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సి పల్ ఛైర్మన్ షేక్ రఫాని, గుంటూరు టౌన్2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చల్లా రమేష్, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అశోక్‌కుమార్, విద్యుత్ శాఖ ఎఈలు పాల్గొన్నారు.

## జనసేన అధినేత రైతుభరోసా యాత్రను జయప్రదం చేయాలి: తోట రాజారమేష్



చిలకలూరిపేట, డిసెంబర్17 ,ప్రభాత వార్త: జనసేన అధినేత చేపట్టిన రైతుభరోసా యాత్రను జయప్రదం చేయాలని జిల్లా కార్య దర్శి తోట రాజారమేష్ అన్నారు. శనివారం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు సత్తెనపల్లి నియోజకవర్గంలో ధూళిపాళ్ల గ్రామంలో జరిగే రైతుభరోసా యాత్రలో పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ యాత్రలో చనిపోయిన 286మంది కౌలు రైతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ 1లక్ష ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 3వేలకు మందికిపైగా కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారనివారి కుటుంబాలని జనసేన పార్టీ ఆదుకుంటుందని, వారి పిల్లల ఉన్నత చదువులకు సహాయం అందిస్తుందన్నారు. పవన్‌కళ్యాణ్‌ను వారి ఇంటికి పెద్ద కొడుకుగా కౌలు రైతు కుటుంబాలు బావిస్తున్నాయన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ 7లక్షలు నష్టపరిహారం అందిస్తమన్న ప్రభుత్వం నేటికీ కూడా ఏ ఒక్కరికి సాయం చేయలేదన్నారు. నియోజవర్గం నుండి వేలాదిగా కార్యకర్తలు తరలివెళ్లి రైతు భరోసా యత్రాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌భాష, గల్లా వెంకట్రావు, కొసనా పిచ్చయ్య, జనసేన పార్టీ నాయులు మునీర్‌హన్, పెంటేల బాలాజి, లీలా కిషోర్, సన్నీ, లీగల్‌సెల్ తోట రామాంజనేయులు, ప్రోగ్రాం కమిటి సభ్యులు అచ్చుకోల బ్రహ్మస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి ప్రత్తిపాటి హౌస్ అరెస్ట్



చిలకలూరిపేట, డిసెంబర్17, ప్రభాతవార్త: మాజీమంత్రి ప్రత్తిపాటిని పట్టణ పోలీసులు శనివారం హౌస్ అరెస్ట్‌చేశారు. మాచర్లలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకుల మీద, కార్యకర్తల మీద వైసిపిపార్టీ దుండగులు చేసిన దాడిని ఖండిస్తూ, దాడిలో గాయపడిన వారిని పరామర్శించేందుకు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు మాచర్ల వెళుతున్నారన్న సమాచారం అందుకున్న పోలీసులు శనివారం తెల్లవారుజామునే ప్రత్తిపాటి ఇంటి వద్దకు చేరుకున్నారు. అనంతరం ప్రత్తిపాటిని కలిసి హౌస్ అరెస్టకు సంబందించిన పత్రాలు అందించి హౌస్ అరెస్ట్‌చేశారు. కాగాప్రత్తిపాటి హస్ అరెస్ట్‌ను టిడిపినాయుకులు తీవ్రంగా ఖండించారు. పరామర్శించటానికి వెళుతున్న ప్రత్తిపాటిని హౌస్ అరెస్ట్ చేయటం దారుణమని, ఇది అప్రజాస్వామికమని అన్నారు.

## మహిళా విద్య సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర



చిలకలూరిపేట, డిసెంబర్17, ప్రభాతవార్త: సమాజంలో మహిళలు,ఆడపిల్లలు ఉన్నత చదువులు అభ్యసించడం ద్వారానే సమాజ అభివృద్ధి లో కీలకపాత్ర వహిస్తారని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. శనివారం పురుషోత్తమపట్నం గ్రామంలో ఆడపిల్లల మదార్‌సాకు భవన నిర్మాణం నిమిత్తం రూ 50వేలు ముస్లిం పెద్దలకు అందించారు. ఈ సందర్భంగా జాన్‌సైదా మాట్లాడుతూ చదువుల్లో రాణించేవారికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ప్రోత్స హించి సహయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సి లర్ జాలాది సుబ్బారావు, ముఫ్తీ అనస్‌ఖాన్, షేక్ బాబు, షేక్ కరిముల్లా, అల్లాభక్షు, రజాక్, బడేమియా, బేరింగ్ కాలేషావలి, మానుకొండ శేషురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20మంది పెన్షనర్లకు ఘన సన్మానం



చిలకలూరిపేట, డిసెంబర్ 17,ప్రభాతవార్త: పట్టణంలో మున్సి పల్ ఆఫీస్ వద్దనున్న పెన్షనర్ ్స కార్యాలయంలో 75 సంవత్స రాలు పైబడిన పెన్షనర్స్‌కు సంఘం ఆధ్వర్యంలో ఘనసనా ్మనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ పెన్షనర్స్ పితామహుడు డిఎస్ నకరాగారు చిరస్మరణీయుడు అన్నారు. అనంతరం 75 సంవత్స రాలు దాటిన పెన్షనర్లకు సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ నుండి వైస్ ప్రెసిడెంట్ ప్రీ ఈశ్వర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరి కోటేశ్వరరావు, చిలకలూరిపేట ఎస్‌టిఓ శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, అధ్యక్షులు మురళీధరరావు, సెక్రటరీ బిట్రా నాగేశ్వరరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ జాషువా, గుదే వేంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి సాంస్కృతిక పోటీల కరపత్రాల ఆవిష్కరణ



చిలకలూరిపేటటౌన్, డిసెంబర్17, ప్రభాతవార్త: భారత కమ్యూనిస్ట్ పార్టీ 98వ వార్షికోత్స వాలను పురస్కరించుకొని డిసెంబర్ 27వ తేదీన ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో సాంస్కృతిక పోటీలు, పాటలపోటీల కరప త్రాన్ని శనివారం సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ పోటీలను నియోజకవర్గస్థాయిలో నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు మద్దుకూరి రవి ంద్రబాబు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ బొంతా నాగేశ్వరరావు తదితర నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జి నాగబైరు సుబ్బాయమ్మ, పార్టీ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఎమ్మీఓ తనిఖీ



నాదెండ్ల, డిసెంబర్17, ప్రభాతవార్త: మండలంలోని ఏండుగుంపాలెం గ్రామంలో నాడూనేడు కార్య క్రమానికి సంబంధించి యం పిడిఓ జాకీర్ హుస్సేన్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలలోని వసతులు తదితర అంశాలను శనివారం యంపిడిఓ జాకీర్‌హుస్సేన్ తనిఖీచేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు, ఎఈ రమణారెడ్డి, పాల్గొని వివిధ కార్యక్రమాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో తెదేపా నేతల రాస్తారోకో
### నేతల హౌస్ అరెస్టు

నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ నాయకులను అంతమొందించేందుకు అధికారపార్టీ నాయకులు కుట్ర చేస్తున్నారని, నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దాసరి రాజా, డాక్టర్ అరవింద్‌బాబులు అన్నారు. శనివారం స్థానిక గుంటూరురోడ్డులో టిడిపి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌లో నాయకులు డాక్టర్ అరవింద్‌బాబు, దాసరి రాజా మాస్టారు మాట్లాడారు. మాచర్లలో



జరిగిన సంఘటనను వారు తీవ్రంగా ఖండించారు. ఛలో మాచర్లకు పిలుపునిస్తే, శాంతియుతంగా నిరసన తెలిపితే పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. మాచర్లలో టిడిపి నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. పోలీసులు అత్యుత్సా హంతో తమను గృహ నిర్బంధం చేశారని, బయటకు రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. మాచర్లలో 30 ఏళ్ళుగా ఫ్యాక్షన్ దాడులను వైకాపా వారు చేస్తున్నట్లు విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న శాంతిభద్రతల పరిస్థితి మాచర్ల సంఘటనతో మారోమారు బయట పడిందన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకుల ఇళ్ళు, పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టడం దారుణమన్నారు. దాడులపై జిల్లా డిజిపి, ఎస్పీ ఎందుకు స్పందించడం లేదన్నారు. రాష్ట్రంలో బాదుడేబాదుడు, ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాలకు ప్రజల నుండి టిడిపికి విపరీతమైన ఆదరణ పెరిగిందన్నారు. ఖచ్చితంగా తగిన మూల్యాన్ని వైకాపా పార్టీ చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పద్ధతులు మార్చుకోవాలని, వచ్చే ఎన్నికల్లో వైకాపా పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త : సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం పాల్గొన్నారు. చిలకలూరిపేటరోడ్డులోని సెయింట్ లూథరన్ చర్చి నందు ఈ వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే గోపిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వంద సంవత్స రాలు పూర్తి చేసుకున్న సెయింట్‌పాల్ లూథరన్ చర్చి నిర్వాహకులను అభినందించారు. చర్చి అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు చూపిన శాంతిమార్గం ప్రపంచ దేశాలకు ఆదర్శమైందని తెలిపారు. ప్రేమ, కరుణ, దయ ప్రతి ఒక్కరికీ ఎదుటి వారిపై ఉండాలన్నారు. స్మశానతోట విషయంలో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి స్థలం ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు. నూతన వస్త్రాలను అందజేశారు. కొవ్వొత్తులను వెలిగించి పండుగ వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

## అధికారపార్టీవి ఫ్యాక్షన్ రాజకీయాలు : నాగోతు శౌరయ్య

నకరికల్లు, డిసెంబర్ 17 ప్రభాతవార్త : అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న రాజకీయాలు ఫ్యాక్షన్ రాజకీయాలని మాజీ ఎంపిపి, పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో శౌరయ్య శనివారం మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గంలో అక్రమంగా, అన్యాయంగా దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలన్నారు. రాజ్యాంగ హక్కులను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం హరిస్తుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జూలకంటి బ్రహ్మారెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులపై కొడవళ్ళు, రాళ్ళు, రాడ్లు, కర్రలతో దాడి చేయడం దుర్మార్గమన్నారు. ప్రజలలో పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఇటువంటి దాడులకు అధికారపార్టీ తెగపడుతుందన్నారు. పల్నాడులో ఎటువంటి రాజ్యాంగ హక్కులు లేకుండా చీకటి పాలన జరుగుతుందన్నారు. ఇటువంటి సంఘటనలు ముందుగానే పసికట్టి అడ్డుకోవాల్సి న పోలీసులు కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పల్నాడులో జరుగుతున్న ఫ్యాక్షన్‌కు పోలీసులు పరోక్షంగా సహకరిస్తున్నట్లు ఉందన్నారు. పోలీస్ ఉన్నతాధికారులు ఆరాచకశక్తులపై సమగ్ర విచారణ జరిపి శిక్షించాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



నరసరావుపేట టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త : మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆజాదీకా అమృత్ మహోత్స వంలో భాగంగా రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శనివారం అల్లూరి జయహో కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సి పాల్ తోటకూర వెంకట నారాయణ, విశ్రాంత అధ్యాపకులు దండా లక్ష్మీనారాయణలు హాజరై మాట్లాడారు. ఆంగ్లేయుల కబంధహస్తాల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడం కోసం అల్లూరి సీతారామరాజు నిరంతరాయంగా పోరాటం చేశారన్నారు. పోరాటంలో ఆయన ఆత్మత్యాగం యువతకు ఎంతో ఆదర్శమన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, ఓగూరి నాగేశ్వరరావు, పోటు అచ్యుతరావు, రామకోటేశ్వరరావు, రోటరీక్లబ్ డైరెక్టర్లు ఎస్.కె.జిలానీమాలిక్, జమ్ముల రాధాకృష్ణ, డివిఎస్ఎన్ పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

## అస్లాంను సన్మానించిన టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త : తమిళనాడులో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ అండర్–14 టీంలో నరసరావుపేటకు చెందిన ఎస్.కె. అస్లాం పాల్గొన్నారు. నవంబర్ 26,27 తేదీలలో అండర్–14 మినీ సబ్ జూనియర్ సౌత్ జోన్ టెన్నిస్‌బాల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో అస్లాం పాల్గొని ప్రతిభ కనపరచడం జరిగిందన్నారు. అస్లాం రానున్న రోజుల్లో మంచి ప్రతిభ కనపరిచిని దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా అస్లాంను డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభినందించారు.

## విక్టరీ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త : స్థానిక రావిపాడురోడ్డులో ఉన్న విక్టరీ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ వద్దుల సుబ్బారెడ్డి హాజరై మాట్లాడారు. ఆయన ఆమట్లాడుతూ విద్యార్థులు కృషితో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. చదువుతో పాటు ఇతర కార్యక్రమాల్లో ముందంజలో ఉండాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ పథకాలు అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదే: ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ, డిసెంబర్17, ప్రభాతవార్త: కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శనివారం పట్టణంలోని 5వ వార్డు పరిధిలో గడప–గడపకు మన ప్రభుత ్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ స ంక్షేమ



పథకాలు, కార్యక్రమాలు వివరించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత పరిపాలన, పథకాలు వర్తింపులో జవాబుదారీతనం తీసుకొచ్చామన్నారు. అవినీతికి తావులేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామన్నారు. గత తెదేపా పాలనలో ఈ పరిస్థితి లేదన్నారు. పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని చెప్పారు. అభివృద్ధికి అడ్డుపడటం తప్ప ప్రతిపక్షాలు ప్రజలకు మేలు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో పట్టణ వైకాపా నాయకులు, కౌన్సి లర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చుండూరి రాఘవమ్మ మృతి తీరని లోటు



శావల్యాపురం, డిసెంబర్17, ప్రభాత వార్త: మండల మాజీ ఎంపిపి వైకాపా సీనియర్ నేత చుండూరి వెంకటేశ్వర్లు సతీమణి రాఘవమ్మ మృతి కుటుంబానికి పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమె ్మల్యే మక్కెన మల్లిఖార్జున రావులు అన్నారు. యార్డు ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయాల్సి న సమయంలో దురదృష ్టక సంఘటన జరగడం పట్ల విచారం వ్యక్తం చేశారు. శనివారం కారుమంచి గ్రామంలో జరిగిన రాఘవమ్మ అంతిమయాత్రలో ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెన తదితర నాయకులు, మండల ప్రజలు, అభిమానులు పాల్గొని ఆమెకు ఘన నివాళులర్పించారు. చుండూరి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.

## గీతమ్స్‌గ్లోబల్‌మైండ్స్ విద్యార్థులకు బహుమతులు



వినుకొండ, డిసెంబర్17, ప్రభాతవార్త: పారిశుద్ధ్య వారోత్స వాల్లో భాగంగా స్థానిక మున్సి పల్ కార్యాలయంలో నిర్వహించిన ఎగ్జిబిషన్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో గీతమ్స్ గ్లోబల్‌మైండ్ ్స విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వ్యాసరచనలో డి. వైష్ణవి (10వతరగతి), డ్రాయింగ్ నందు జి. చాందిని (6వతరగతి), ప్రథమ బహుమతులు సాధించారు. అలాగే డ్రాయింగ్ నందు డి. వైష్ణవి ద్వితీయ బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్, హెచ్‌ఎం సూర్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందన సభ నిర్వమించి విద్యార్థులను సత్కరించారు.

## బిజెపి ఆందోళన




నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త : దేశ ప్రధాని నరేంద్ర మోడీపై పాకిస్తాన్ విదేశాంగమంత్రి బుట్టో చేసిన అణుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం బిజెపి పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బుట్టో దిష్టిబొమ్మను స్థానిక ఆర్డీవో కార్యాలయ సెంటర్‌లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ఇండియా ప్రధాని నరేంద్రమోడీపై అణుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. టెర్రరిస్ట్‌లకు ఆశ్రయం ఇచ్చి పబ్బం గడుపుకునే పాకిస్తాన్ ఉగ్రవాద దేశంగా ప్రపంచ దేశాలలో అంటరానిదిగా మారిందని రంగిశెట్టి రామకృష్ణ విమర్శించారు. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా బిజెపి నాయకులు నినాదాలు చేశారు. బిజెపి నాయకులు కామినేని హనుమంతరావు, అమ్మ జిలానీ, మధుబాబు, జయరాంరెడ్డి, సీతాదేవి, అంజనారెడ్డి పాల్గొన్నారు.

## రొంపిచర్లలో విద్యుత్ షాక్‌కు గురై ఒకరు మృతి

రొంపిచర్ల, డిసెంబర్ 17 ప్రభాతవార్త : మండలంలో విద్యుత్ షాక్‌కు గురై యువకుడు ఒకరు మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో ఈ సంఘటన జరిగింది. గ్రామంలోని సొసైటీ బిల్డింగ్ నిర్మాణంలో ఉంది. నిర్మాణ పనుల్లో కొండమోడు గ్రామానికి చెందిన రామచంద్రపు సందీప్ (20) అనే యువకుడు పని చేస్తున్నాడు. 11 కె.వి.హైటెన్షన్ వైరు తగలడంతో పనులలో ఉన్న సందీప్ అక్కడికక్కడే మృతిచెందారు. మృతుని కుటుంబసభ్యులు యువకుని మృతితో విషాదంలో మునిగిపోయారు.

## నేటి బాలలే దేశ నిర్మాతలు

నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త : నేటి బాలలే దేశ నిర్మాతలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక టౌన్‌హాల్లో చది విద్దాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మంత్రి అంబటి, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే చదివిద్దాం ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ప్రతిభావంతులకు ఆర్థిక



సహాయం అందిస్తున్న మోరా అశోక్‌ను అభినందించారు. విద్యార్థులు చదివిద్దాం ట్రస్ట్ అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఇప్పటి విద్యార్థులు అమెరికా వంటి దేశాలలో ఉన్నత స్థానాలలో ఉంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గణిత క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు రూ.30 వేలను అందజేశారు. నాటా ఆధ్వర్యంలో రూ.5.50 లక్షలను కొంత మంది విద్యార్థులకు చదువు నిమిత్తం అందజేశారు. రిటిల్‌హార్ట్స్ అనాథ శరణాలయం బిల్డింగ్‌కి రూ.40 వేలు, జెడ్పీహైస్కూల్‌లో ఫర్నీచర్ నిమిత్తం రూ.30 వేలు అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకులు మోరా ఉమాదేవి, మోరా ప్రతాప్‌రెడ్డి, ఏఏ మధుకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలలో వాసవి విద్యార్థుల ప్రతిభ



నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త : నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల జూడో పురుషుల, మహిళల 2022–23 టోర్నమెంట్‌లో వాసవి డిగ్రీ కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించారు. వివరాలను శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సి పాల్ రత్నకుమారి, పి.డి. పి.జాన్సన్, కార్యదర్శి డి.నాగేశ్వరరావు, కళాశాల డైరెక్టర్ పి.వి.ఎల్.ఎన్.జ్యోతి, భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాయపురెడ్డి, కోట సాంబశివ రావులు విజేతలైన విద్యార్థులను అభినందించారు. కళాశాలలో చదువుతో పాటు క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు. తమ ప్రతిభతో విజేతలుగా నిలిచిన విద్యార్థులు యూనివర్సిటీ తరపున ఆల్ ఇండియా ఇంటర్‌నేషనల్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. పంజాబ్‌లో ఈ పోటీలు జరుగుతాయని ప్రిన్సి పాల్ రత్నకుమారి తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు

## -జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్లరూరల్,డిసెంబర్17,ప్రభాతవార్త: వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నో యాక్సిడెండ్ డే సందర్భంగా సమావేశాన్ని




నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో వాటి నివారణకు ఇసుకతో నింపినడ్రమ్ములను రేడియం స్టిక్కర్లు అతికించి జిగ్‌లో అమర్చి వాహనాల వేగాన్ని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.అదే విధంగా అప్రోచ్ రోడ్డులలో స్పీడ్ బ్రేకర్లు వేయించి రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న ముల్ల పొదలను తొలగించామన్నారు.బాపట్ల సబ్ డివిజన్ పరిదిలోని 23,చీరాల సబ్ డివిజన్ పరిదిలో 31,రేపల్లె సబ్‌డివిజన్ పరిదిలో 21 మొత్తం 75 నో యాక్సిడెంట్ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు జరుగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించటం జరిగిందని ఆయన తెలిపారు.ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు సరిగా పాటించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది వారి విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. దాని ప్రభావం వారి కుటుంబం పై పడుతుందన్నారు. వారి జీవితం ఒక్కసారిగా చిన్నిబిన్నం అవుతుందని ఆయన తెలిపారు.అందువలన వాహనదారులు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలన్నారు. అతివేగం ,మద్యం మత్తులో వాహనాలు నడపరాదన్నారు.వాహనాలు నడిపేటప్పుడు మీ భద్రత మరియు మీ కుటుంబ క్షేమం దృష్టిలో ఉంచుకుని హెల్మెట్,సీట్‌బెల్ట్‌లను తప్పని సరిగా ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా గ్యమస్థానాలకు చేరుకోవాలన్నారు. రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులతో పాటు పట్టణ,గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. నోహెల్మెట్,సీటు బెల్టు ధరించక పోవడం ,అతివేగం ట్రిపుల్‌రైడింగ్,డ్రంకన్ డ్రైవింగ్ వలన కలిగే ప్రమాదాల గురించి వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ పరిదిలో పోలీసు అధికారులు,సిబ్బంది రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా వ్యాప్తంగా నో యాక్సిడెంట్ డే డ్రైవ్ చెపట్టడం జరుతుందన్నారు.ముఖ్యమైన కూడళ్ళలో,బ్లాక్ స్పాట్స్,యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాల వద్ద,జాతీయ రహదారుల పై ప్రమాద సంకేత బోర్డులు,రేడియం స్టిక్కర్లు అతికించి ఇసుకతో నింపిన డ్రమ్స్‌లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



## తూములూరులో అయ్యప్పస్వామి పడి పూజ



కొల్లిపర,డిసెంబరు 17 ప్రభాతవార్త: మండల పరిధిలోని తూములూరులో శనివారం రాత్రి అయ్యప్పస్వామి పడి పూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గురుస్వామి నీలం పూర్ణచంద్రరావు ఆద్వర్యంలో పడి పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పడిపూజను పురస్కరించుకుని అయ్యప్పస్వాములు 108 కలశాలతో ఊరేగింపుతో పాటు వేలుధారణ కార్యక్రమాన్ని అయ్యప్పస్వాములు నిర్వహించటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.అయ్యప్పస్వామిని గ్రామంలో మేళతాళాలతో వివిధ వేషాదారణలతో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వాములు పడిపూజ నిర్వహించారు.ప్రత్యేక పూజలు కేరళ సన్నిదానంలో జరిగే దివ్య పడిపూజ పూలంగిసేవ,పుష్పాభిషేకం ,నిర్వహించారు.హారతి,పడిపాట ,పవళింపు సేవాకార్యక్రమాలు నిర్వహించటంతో పాటు మండపాన్ని విద్యుత్ ధీపాలతో అలంకరించారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

బాపట్ల,డిసెంబర్17,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు.బాపట్ల జిల్లా చూండురు మండలం యడ్లమపల్లి గ్రామంలోని అలపాటి వెంకటరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో శనివారం మంత్రి నాగార్జునసమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదిన చుండూరు మండలం యడ్లపాడు గ్రామంలో ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్ పాఠశాల విద్యార్ధులకు ట్యాబ్‌లను పంపిణి చేసే కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు.వైఎస్ జగన్ పాలనలో విద్యారంగం కొత్త పుంతలు తొక్కుతుందన్నారు.విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పాఠశాల స్థాయి విద్యార్ధులకు ట్యాబ్‌లు పంపిణి చేయడం చరిత్రలోనే నిలిచి పోయే అంశమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చెపడుతున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేయాలన్నారు.బాపట్ల జిల్లా ఎర్పడిన తరువాత వేమూరు నియోజకవర్గంలో బై జ్యూస్ యాప్‌ను సిఎం ప్రారంబిచటం అదృష్టంగా బావిస్తున్నామన్నారు.అర్భాటాలకు దూరంగా ఉండే ముఖ్యమంత్రి విద్యార్ధుల మద్య జరుపుకోవడం



సంతోషదాయకమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా అధికారులు పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ తెలిపారు.8వ తరగతి విద్యార్ధులకు ట్యాబ్‌లు పంపిణి చేసే కార్యక్రమాన్ని యడ్లపల్లి పాఠశాల్లో ముఖ్యమంత్రి ప్రారంబిస్తారని ఆయన తెలిపారు.పోటీ ప్రపంచంలో మన రా ష్ట్రం విద్యార్ధులు సమర్ధవంతంగా అన్నింటిని ఎదుర్కోనే విధంగా నైపుణ్యాలను వృద్ది చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.సిఎం పర్యటన జయప్రదం చేయాలని జిల్లా అధికారులకు మార్గనిర్ధేశం చేయడం జరిగిందన్నారు.4వేల మంది విద్యార్ధులు తమ తల్లులతో కలిసి హాజరయ్యే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చెపట్టాలన్నారు. విద్యార్ధులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూడాలని ఆమె తెలిపారు.జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి బాపట్ల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు రహదారి మరమత్తులు చేయాలన్నారు.యడ్లపల్లి గ్రామంలో చేయాలని పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు.విఐపిలకు ఎటుంటి అసౌకర్యం కల్గకుండా చర్యలు చెపట్టాలన్నారు.విద్యార్ధులు హాజరయ్యే విధంగా 100 ఆర్టీసి బస్సులను సిద్ధం చేయాలన్నారు.పాఠశాల అవరణలోనే వైద్యశిభిరాలు,అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు.ముఖ్యంగా తాగునీరు,మరుగుదోడ్ల వసతి కల్పించాలని ఆమె తెలిపారు.వాహనాల పార్కింగ్ స్థలం సిద్ధం చేసుకోవాలన్నారు.ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు ప్రణాళికలు రూపొందించుకుని తమకు కేటాయించిన బాధ్యతలు చిత్త సుద్ధితో నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఎం కోఆర్డినేటర్ తలశీల రఘురామ్,శాసన మండలి సభ్యులు ఎల్ అప్పిరెడ్డి,జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు,ఉన్నత విద్య రాష్ట్ర సలహాదారులు సాంబశివారెడ్డి,పాఠశాల విద్యాకమీషనర్ కె.భాస్కర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత

పొన్నూరు, డిసెంబర్ 17,ప్రభాతవార్త: మాచర్ల సంఘటనపై పల్నాడు జిల్లా ఎస్పీని కలవాల్సిందే....మాచర్లలో జరిగిన సంఘటనలను వివరించాల్సిందే.....టిడిపి శ్రేణులుపై వైకాపా శ్రేణులు దాడులు చేయడం హేయమైన చర్య....హౌస్ అరెస్టు నోటీసు తీసుకొని ఇంట్లోనే కూర్చోవాలా....సంఘటనకు కారకులైనవారిపై చర్యలు తీసుకోకుండా టిడిపి శ్రేణులపైనే కేసులు పెడతారా..? ఇదెక్కడి న్యాయం....అంటూ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆగ్రహం, ఆందోళన వ్యక్తం చేశారు.

**-హౌస్ అరెస్టు నోటీసులు ఇచ్చేందుకు వచ్చిన పోలీసులు**
**-నోటీసును నిరాకరించిన నరేంద్రకుమార్**
**-మాచర్ల సంఘటనపై ఎస్పీని కలవాల్సిందే!**
**-పోలీసులు-టిడిపి కార్యకర్తల మధ్య తోపులాట**
**-పోలీసు వలయాన్ని ఛేధించి గుంటూరు వెళ్ళిన నరేంద్ర**
**-టిడిపి కార్యకర్తలను నిలువరించలేక చేతులెత్తేసిన పోలీసులు**

శుక్రవారం మాచర్ల పట్టణంలో టిడిపి ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించేందుకు ముందుగానే పిలుపున్విడం జరిగింది. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులకు, అక్కడ వున్న వైకాపా శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులను పల్నాడు జిల్లా ఎస్పీకి వివరించేందుకు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శనివారం ఉదయం పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలోని తన స్వగృహం నుంచి వెళ్ళేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయం తెలుసుకొన్న పొన్నూరు రూరల్, పట్టణ పోలీసులు నరే ంద్రకుమార్‌ను హౌస్ అరెస్టు చేస్తున్నట్లు నోటీసు ఇచ్చేందుకు చింతలపూడి గ్రామం వెళ్ళారు. అయితే నరేంద్రకుమార్ హౌస్ అరెస్టు ఎందుకు చేస్తారు..? మా పార్టీ కార్యకర్తలపై, శ్రేణులపై వైకాపా దాడులు చేస్తే అందుకు సంబంధించిన విషయాలను ఎస్పీకి, జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించాల్సిందేనని తెగేసి చెప్పారు. అయితే





పోలీసులు అందుకు ఒప్పుకోలేదు. ఈ లోగా నరేంద్రకుమార్ హౌస్ అరెస్టు దావానలంలా ఆనోట...ఈనోట...పడి టిడిపి కార్యకర్తలు భారీగా నరేంద్రకుమార్ ఇంటి వద్దకు తరలి వచ్చారు. జై ధూళిపాళ్ళ.....జై జై ధూళిపాళ్ళ....పోలీసుజులం నశించాలి....ఇదేమి రాజ్యం...ఇదేమి రాజ్యం...దొంగల రాజ్యం...దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇక ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పోలీసులను లెక్కచేయకుండా గుంటూరు వెళ్ళి అక్కడి నాయకులతో కలిసి ఎస్పీని కలిసేందుకు సిద్దపడ్డారు. నరేంద్రకుమార్‌ను ఇంటి నుండి బయటకు రాకుండా పోలీసుల అడ్డుకొన్నప్పటికీ కార్యకర్తలు పోలీసుల తీరును ప్రతిఘటించారు. పోలీసులు-టిడిపి శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఎట్టకేలకు నరేంద్రకుమార్ తన వాహనంలో గుంటూరుకు బయలు దేరారు. నరేంద్రకుమార్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మోటర్‌సైకిళ్ళు, కార్లతో భారీ ర్యాలీతో బయలు దేరారు. పోలీసులు కార్యకర్తను అడుగడుగునా నిలువరించాలని చూసినప్పటికీ పోలీసుల ఆటలు మాత్రం కార్యకర్తల ధాటికి సాగలేదనే చెప్పాలి. నరే ంద్రకుమార్ చింతలపూడిలో ఇంటి వద్ద నుండి బయలుదేరడంతోనే పొన్నూరు రూరల్ పరిధి బ్రాహ్మణకోడూరు అడ్డరోడ్డు వద్ద కొంతమంది పోలీసులు నరేంద్రకుమార్‌ను, నాయకులను అడ్డుకొన్నారు. అక్కడ కూడా నరేంద్రకుమార్, టిడిపి శ్రేణులు పోలీసులను ఖాతరు చేయకుండా పోలీసు వలయాన్ని దాటుకొంటూ చేబ్రోలుకు పయనమయ్యారు. ఈలోగా చేబ్రోలు పోలీసులు చేబ్రోలు కొమ్మమూరు కెనాల్‌పై వున్న వంతెన వద్ద నరేంద్రకుమార్‌ను, కార్యకర్తలను ఆపేశారు. అక్కడ కూడా నరేంద్రకుమార్ పోలీసు వలయాన్ని ఛేదించి గుంటూరుకు తరలి వెళ్ళారు. పోలీసులు టిడిపి కార్యకర్తలను ఏ కోశాన కూడా నిలువరించలేకపోమయారు. ఈ విషయంలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారని పలువురు చెప్తున్నారు. నరేంద్రకుమార్ ఇంటి వద్ద మీడియాతో మాట్లాడుతూ మాచర్లలో జరిగిన సంఘటనలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరుగుతుందని ముందస్తు సమాచారం ఉన్నా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యహరించారని చెప్పారు. జూలకంటి బ్రహ్మారెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆ పార్టీ శ్రేణులతో టిడిపి శ్రేణులపై రాళ్ళదాడి తదితర దాడులు చేయించారని, అందుకు పోలీసులు కూడా సహకరించారని చెప్పారు. మాచర్ల సంఘటన విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి వైకాపా శ్రేణులను అరెస్టు చేయాలని ధూళిపాళ్ళ డిమాండ్ చేశారు.

## తెనాలిలో టిడిపి పెద్ద ఎత్తున రాస్తారోకో

తెనాలి, డిసెంబర్ 17, ప్రభాత వార్త: మాచర్లలో టిడిపి నేతలపై దాడిచేసి, ఇంటిని తగులబెట్టిన సంఘటన అత్యంత దుర్మార్గమని, రాష్ట్రంలో రాజ్యాంగం అమలు జరుగుతుందా అని మాజీ జెడ్‌పిసి టిడిపి నాయకురాలు అన్నాబత్తుని జయలక్ష్మీ అన్నారు. సంఘటనను నిరసిస్తూ రణరంగు చౌక్ వద్ద ఆమె టిడిపి



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతకాని ప్రభుత్వం తన అసమర్ధతవల్ల తెలుగుదేశం శ్రేణులపై కక్షకట్టి దారుణాలకు పాల్పడుతుందని, పోలీసు శాఖ కూడా బాధ్యతలను విస్మరించిందని ఇందుకు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున్న నినాదాలు చేస్తూ సుమారు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో అటు నారాకోడూరు వైపు ఇటు మార్కెట్ వైపు వాహనాలు నిలిచిపోయి, భారులుతీరాయి. ప్రయాణీకులు,ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మహ్మద్ ఖుదూష్, రావి క్రిష్ణమోహన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సత్కరించిన ఈద్గా కమిటీ....

తెనాలి, డిసెంబర్ 17, ప్రభాత వార్త: మండల పరిధిలోని తేలప్రోలు గ్రామానికి చెందిన ఈద్గా కమిటీ సభ్యులు శనివారం తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను కలసి మర్యాద పూర్వకంగా



పుష్పగుచ్చం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ ముస్లీ మైనార్టీలు ప్రేమ, ఆప్యాయతలకు పెట్టింది పేరని, ఈద్గా కమిటీ ఆధ్వార్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా ఉండాలని కోరారు.

## ప్రభుత్వ ప్రోత్సాహంతోనే మాచర్ల ఘటన: ఈదర




తెనాలి, డిసెంబర్ 17, ప్రభాత వార్త: మాచర్ల ఘటన చూసిన తర్వాత ఎ.పి.లో ప్రజాస్వామ్యం బ్రతికి ఉందా అనే అనుమానం ఏర్పడుతుందని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర పూర్ణచంద్ అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జూలకంటి బ్రహ్మానందరెడ్డి భలమైన నాయకత్వాన్ని వై.సి.పి. జీర్ణించుకోలేక పోతుందన్నారు. ముమ్మాటికి ఇది ప్రభుత్వ ప్రోత్సాహంతో జరిగిన ఘటన అని, తాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు., కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. లేకుంటే రాష్ట్రంలో పూర్తి స్థాయిలో శాంతి భద్రతలు అధుపుతప్పుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు



పొన్నూరు, డిసెంబర్ 17,ప్రభాత వార్త: పట్టణంలోని పలు దేవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వేకువ జాము నుంచి శ్రీ గోదాదేవికి అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహిస్తూ ఉన్నారు. ప్రతి రోజు గోదాదేవిచే రచించబడిన పాశురములను పఠిస్తున్నారు. ఈ సందర్భంగా గోదాదేవి వైశిష్ట్యాన్ని భక్తులకు వివరిస్తున్నారు భక్తులు కూడా పెద్ద ఎత్తున దేవాలయాలకు వెళ్ళి గోదాదేవి ఆశీస్సులు అందుకొంటున్నారు. ధనుర్మాసంలో నెల రోజులపాటు గోదాదేవిని పూజిస్తే సర్వసుఖాలు, సుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం అందులో భాగంగానే భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. గత రెండు సంవత్సరాలు కరోనా వైరస్ ప్రభావంతో ఈ ఉత్సవాలకు దూరమైన భక్తులు ఈసారి భక్తిప్రపత్తులతో దేవాలయాలకు వచ్చి మొక్కులు తీర్చుకొంటున్నారు. సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా శ్రీ గోదాదేవిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలోకి వేంచేపుచేసి స్వర్ణపురి పట్టణ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తున్నారు. అర్చకులు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాథబాబు, పరాశరం కిషోర్ తదితరులు పూజాధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ పర్యవేక్షణలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## ప్రజలు టిడిపిని నమ్మరు: కిలారి వెంకట రోశయ్య



పొన్నూరు, డిసెంబర్ 17,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో అమలవుతున్న అనేక ప్రజా సంక్షేమ పథకాలకు పేద, బడుగు,బలహీన వర్గాలు వ ్రా ర్తి స్థా ం య లో ఆకర్షితులయ్యారని, ప్రభుతానికి మంచి పేరు వస్తుండండడంతో టిడిపి అక్కసుతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు తెరలేపిందన్నారు. పట్టణంలోని 18వ వార్డులో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో రోశయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను తట్టుకోలేక టిడిపి శ్రేణులో సహనాన్ని కోల్పోయి దాడులకు దిగుతున్నారన్నారు. టిడిపి కుట్రలను, కుయుక్తులను రాష్ట్ర ప్రజానీకం నిశితంగా పరిశీలిస్తున్నారని, టిడిపిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టలేక చతికిలపడి ఇప్పుడు ప్రభుతానికి వస్తున్న మైలేజిని చూసి ఓర్వలేకపోతుందన్నారు. ఏది ఏమైనా ఈసారి కూడా టిడిపి అధికారంలోకి వచ్చే కల్లేనన్నారు. ప్రజలు టిడిపిపై వ్యతిరే చూపిస్తుండడంతో రాష్ట్రంలో అలజడులు లేపేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. అందులో భాగంగానే మాచర్లలో టిడిపి శ్రేణులు బరితెగించి వైకాపా నాయకులు, కార్యకర్తలపై దాడులకు దిగారన్నారు. ప్రజా స్వామ్యంలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. మాచర్ల సంఘటనలో పోలీసులు నిజనిర్ధారణ చేసి అసైలన దోషులను శిక్షించాలన్నారు. తాము కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇలాంటి కార్యక్రమాలకు దిగలేదన్నారు. టిడిపి శ్రేణులు క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించి అతి కిరాతకంగా వైకాపా శ్రేణులపై దాడులు చేయడం హేయమైన చర్య అని చెప్పారు. ఇప్పటికైనా టిడిపి సహనంతో ముందుకు వెళ్ళాలని, లేకపోతే ప్రజలు తిరగబడి తన్నే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. సమావేశంలో ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి రామకృష్ణ తదితరులున్నారు.

## ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పొన్నూరు, డిసెంబర్ 17,ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60నుండి 62సంవత్సరాలకు పెంచిన సందర్భంగా ఉద్యోగుల తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మందపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి సుపరిపాలన అందిస్తూ రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులు, అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా పనిచేస్తున్నారన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రంథాలయాలను, గ్రంథాలను పరిరక్షిస్తూ వాటిని పరిష్కరిస్తున్న ఘనత కూడా జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రవికుమార్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కల్లేపల్లి మధుసూదన్‌రాజు, కంచాల నాగరాజు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## పెదపూడిలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ

అమృతలూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త: మండల పరిధిలో ఇప్పటి వరకు 2000 మందికి ఎన్‌టిఆర్ సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలు చేయటానికి సహకరిస్తున్న తమ మిత్ర బృందంకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పెదపూడి గ్రామంలో ఎన్‌టిఆర్ శత జయంతి నేపద్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 100 సేవా కార్యక్రమాలలో భాగంగా మైనేని శివరామయ్య జ్ఞాపకార్థం మనుమడు మైనేని



మహంత్ సహకారంతో గ్రామంలో 2 ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణకార్యదర్శి గొటిపాటి భానుగంగాధర్ , పాలకేంద్రం అధ్యక్షుడు కుర్రా సత్యనారాయణ, సంగం డెయిరి మాజీ డైరెక్టర్ మోర్ల ముసలయ్య చేతులమీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. 2000 మందికి వివిధ రకాల సేవలు అందించామన్నారు. 1300 మంది విద్యార్థులకు దుస్తులు, 300 మంది వృద్దులకు కంటి శుక్లాలు, కళ్ళజోళ్ళు, 200 మంది వృద్దులకు దుస్తులు, దుప్పట్లు, నిత్యావసరాలు, 200 మంది విద్యార్థులకు పుస్తకాలు, పోషకాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. దొడ్డపనేని సుధీర్, షేక్ సుభాని, కొడవలి బాబూరావు, హసైనా, ఉపాధ్యాయులు టి చంద్రశేఖర్, తదితరులు పాల్గొనా న్నరు.

## పేదల సొంతింటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: హౌసింగ్ ఈఈ వై.భాస్కరరావు

కొల్లిపర,డిసెంబరు 17 ప్రభాతవార్త: పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని హౌసింగ్ ఈఈ వై.భాస్కరరావు పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని అన్నవరం జగనన్నకాలనీలో గృహ నిర్మాణాలపై అబ్ధిదారులకు అధికారులు అవగాహాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ జగనన్నకాలనీల్లో లబ్ధిదారులందరూ



గృహాలు నిర్మించుకోవాలన్నారు.ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్నకాలనీల్లో ప్రభుత్వం అనేక మౌళిక వసతులు కల్పించనున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో సర్పంచ్ తాతా శ్రీలక్ష్మీ,తహాశీల్ధార్ నాంచారయ్య,హౌసిఒంగ్ డీఈ రఫీఉల్లాఖాన్,ఏఈ సుబ్బారావు,పీఆర్ఏఈ రవిశంకర్,ఏపిఎం ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల ఘటన ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

**- మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు**



సత్తెనపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా మాచర్లలో తెదేపా ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ ప్రజాస్వామ్య బద్ధంగా కార్యక్రమం నిర్వహిస్తుండగా వైకాపా గూండలు పథకం ప్రకారం తెలుగుదేశం కార్యకర్తలపై రాళ్ళు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేయడం అత్యంత దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అసమర్ధ పాలనను ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. ఒక పక్క నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోల్, విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్నుల పెంపుతో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. దోపిడి చేస్తున్న సిఎం జగన్‌రెడ్డి అసమర్థ పాలనను ఎండగడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి మాచర్ల పట్టణంలో పిలుపునిచ్చింది. ప్రతిపక్ష పార్టీలు ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమాలు చేయడం సర్వసాధారణమని, వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని వై.వి.ఆంజనేయులు అన్నారు.

## అంకాలును పరామర్శించిన కొమ్మాలపాటి సాయిసుధాకర్



బెల్లంకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త : మండలంలోని మాచాయపాలెం గ్రామానికి చెందిన సోమభత్తిన అంకాలు బైక్ ప్రమాదానికి గురై వెన్నుపూస ఆపరేషన్ జరిగింది. అంకాలు గుంటూరులోని ఆదిత్య హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ తనయుడు సాయి సుధాకర్ అంకాలును పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని కోరుకున్నారు.

## ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం



క్రోసూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త : మండలంలోని పెరికపాడు గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు బాషా, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, అనంతవరం సర్పంచ్ పిల్లకతువుల రామయ్య, పార్లమెంట్ రైట్ అధ్యక్షులు తోట వెంకట్రావు, గాదె సూర్యనారాయణ, పెరికపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు దొడ్లేరు మొగల్‌జాన్, విష్ణుమూర్తి తదితరులు పాల్గొని ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైకాపా పాలనతో ప్రజలు విసుగుచెందారన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను ఓడించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలంటూ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.

## మాచర్ల వెళ్ళేందుకు అనుమతి లేదంటూ అర్తిమళ్ళ రమేష్‌కు నోటీసులు



పెదకూరపాడు, డిసెంబర్ 17 ప్రభాతవార్త : మాచర్ల నియోజకవర్గంలో తెదేపా శ్రేణులపై వైకాపా నేతలు శుక్రవారం రాత్రి చేసిన దాడులు దుర్మార్గమని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెదేపా అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ తీవ్రంగా ఖండించారు. అధికారం ఉంది కదా అని దాడులకు తెగబడతారా అని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యంలో దాడుల సంస్కృతి మంచిది కాదన్నారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు ఈ విధంగా వ్యవహరించి ఉంటే వైకాపా నామరూపాలు లేకుండా పోయేదన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్ళిన బ్రహ్మారెడ్డిని అడ్డుకోవడం దారుణమన్నారు. వైకాపా అల్లరి మూకల దాడిలో గాయపడిన తెదేపా శ్రేణులను పరామర్శించేందుకు వెళ్ళడానికి పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. అక్రమ అరెస్ట్‌లు, గృహ నిర్బంధాలతో ఉద్యమాలను నిలువరించలేరన్నారు.

## వైఎస్సార్ బీమా అందజేత



రాజుపాలెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త : మండలంలోని అంచులవారిపాలెం గ్రామానికి చెందిన బిల్లూరి వెంకటేశ్వర్లుకు ప్రభుత్వం ద్వారా మంజూరైన వైఎస్సార్ భీమాను హరి సూరమ్మ నాగేశ్వరరావు శనివారం అందజేశారు. బిల్లూరి వెంకటేశ్వర్లు మృతి చెందడంతో మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను హరి సూరమ్మ నాగేశ్వరరావు అందించారు. ఈ కార్యక్రమంలో హరి నాగేశ్వరరావు, సెక్రటరీ ముక్తియార్, వేపూరి స్వామి, శంకరరావు, వాలంటీర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలపై వైకాపా దాడులు ఆపాలి : వెన్నా సాంబశివారెడ్డి

రాజుపాలెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త : టిడిపి కార్యకర్తలపై వైకాపా దాడులు ఆపాలని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, గుంటూరు మిర్చియార్డు మాజీ ఛైర్మన్ వెన్న సాంబశివారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రాజుపాలెంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శాంతియుతంగా ఇదేం కర్మ కార్యక్రమం చేయబోతుండగా ఉద్దేశపూర్వకంగా వైకాపా శ్రేణులు టిడిపి కార్యకర్తలపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, అల్లాభక్షు, శనగపూల నరసింహారావు, పెమ్మ వీర్ల వెంకయ్య, నర్రా మల్లయ్య, లంక వీరయ్య, మర్రిబోయిన వెంకటప్పయ్య, సకినాల ధర్మరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం తహశీల్దార్‌గా నళిని



రాజుపాలెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త : రాజుపాలెం తహశీల్దార్‌గా నళిని శనివారం బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నళిని మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు రెవిన్యూపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలన్నారు.

## నేడు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ధూళిపాళ్ళకు రాక

సత్తెనపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త : రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాణ్ ఆదివారం మండలంలోని ధూళిపాళ్ళ గ్రామానికి వస్తున్నారు. గ్రామంలో జరిగే కౌలు రైతుల భరోసాయాత్రకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరౌతున్నారు. ఈ సందర్భంగా పాత గుంటూరు జిల్లాలో ఆత్మహత్యకు పాల్పడిన 280 మంది రైతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు.

# కృష్ణవేణిలో ముగిసిన వాలీబాల్ పోటీలు

నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త : కృష్ణవేణి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటే శ్వర్లు మాట్లాడారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలిపారు. క్రీడల్లో ప్రత్యేక నైపుణ్యం చూపిన వారు భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగా లని, విజయాలు సాధించాల న్నారు. తమ కళాశాల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది యూనివర్శిటీస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. విజేతలుగా కందుకూరు టిఆర్ఆర్ కళాశాల, సింగరాయకొండ పిఎన్‌సిపి కళాశాల, తెనాలికి చెందిన ఏఎస్ఎన్ కళాశాల, బాపట్లకు చెందిన జిఐసి కళాశాలలు విజేతలుగా నిలిచాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు నాసరయ్య, శేషగిరిరావు, వీరరాఘవులు, సతీష్‌బాబు, ఆదిబాబు పాల్గొన్నారు.

## యువత మూస పద్ధతులను విడనాడాలి

వట్టిచెరుకూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : అన్ని రంగాల్లో యువత సామాజిక దృక్పదం కలిగి నూతన సృజనాత్మకతతో ముందుడుగులు వేయాలి. వట్టిచెరుకూరు మండల పరిధిలోని వింజనంపాడు వద్దగల కిట్స్ కళాశాలలో శనివారం ఈ-సెల్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెలగపూడి కృష్ణకుమారి హాజరై వ్యాపారవేత్తలకు ఉండాల్సిన లక్షణాలు వివరించారు. వ్యాపార రంగంలో జనపనారతో తయారుచేసే ఉత్పత్తులను నూతన సృజనాత్మకతతో వినియోగదారులకు అందించి ఏ విధంగా విజయం సాధిస్తున్నారో విద్యార్థులకు తెలిపారు. నూతన వ్యాపార ఆలోచనలతోపాటు ఎన్నో ప్రయత్నరూప ప్రయోగాలు చేయాలన్నారు. యువత తమదైన ముందస్తు ఆలోచనలతో నిబద్ధతతో సాంకేతిక రంగంతోపాటు, వ్యాపార రంగంలో కూడా ముందడుగులు వేయాలని విద్యార్థులకు ముందస్తు భవిష్యత్తు ప్రణాళికలను సూచించారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ చరిత్రలో కొందరు మహానుభావులు, వ్యాపార రంగంలో చేసిన వివిధ ప్రయత్నాల్లో ఓడి ఆ అనుభవంతోనే గెలుపును ఆస్వాధించారని విద్యార్థులకు గుర్తుచేశారు. కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, డైరెక్టర్ డాక్టర్ హరిబాబు, ప్రిన్సిపాల్ పి.బాబు, ఈ-సెల్ కన్వీనర్ డాక్టర్ పూర్ణకిషోర్, ఈ-సెల్ సభ్యులు పాల్గొన్నారు.

# సమయం వృధా చేసుకోవద్దు మిత్రమా..!

**- బర్నింగ్‌స్టార్ సంపూర్ణేష్‌బాబు స్ఫూర్తిదాయక సందేశం**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు17, ప్రభాతవార్త: సమయం చాలా విలువైందని బర్నింగ్‌స్టార్‌గా పేరొందిన సంపూర్ణేష్‌బాబు సూచించారు. వర్సిటీలో శనివారం అంతర కళాశాలల యువజనోత్సవాలు -అనుసృజన-2022 అట్టహాసంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో




విశిష్టఅతిథిగా పాల్గొన్న సంపూర్ణేష్‌బాబు మాట్లాడుతూ కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కష్టపడకుండ అదృష్టం అంటూ కాలయాపన చేయొద్దని సూచించారు. పరుగెత్తే వాడివెంట అదృష్టమూ వస్తుందని, పడుకున్నవాడికి ఉండదన్నారు. ఎవరో చెబితే తెలుసుకోవల్సిన అవసరం మీకు లేదు. విశ్వవిద్యాలయంలో చదువుతున్న మీరు ఉన్నత విద్యావంతులన్నారు. 1 నుంచి 10వ తరగతి వరకు అమ్మా, నాన్న, టీచర్ అంటే భయం ఉంటుందని, ఇంటర్‌కు వచ్చేసరికి పక్కదారి పట్టే స్థితిలోకి వెళ్తున్నామన్నారు. ఇంటర్ తర్వాత 10ఏళ్ళు కష్టపడండి మీకష్టమే మిమ్ములను ఉన్నతస్థితిలో నిలుపుతుందన్నారు. స్త్రీని గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతీ రోజు న్యూస్‌లలో చూస్తుంటాం ఏదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి. మనం మనుషులమని మానవతా విలువలు కాపాడాలని ఉద్భోద చేశారు. మనకు జన్మఇచ్చిన తల్లిదండ్రులకు, ఉన్నత విద్యను అందించిన విద్యాసంస్థలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసం కోసం యూనివర్సిటీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. వచ్చే ఏడాది యూనివర్సిటీ వేధికగా సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల యువజనోత్సవాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా యువజనోత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య కె.సునీత నివేదికను వివరించారు. రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్లు, యువజనోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి: డాక్టర్ రామచంద్రారెడ్డి



మాచర్ల, డిసెంబరు 17 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో శుక్రవారం రాత్రి ఘర్షణకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. అధికార పార్టీ నేతలు హక్కులను అతిక్రమించి భౌతిక దాడులకు దిగడం ఆటవిక న్యాయంగా కనపడుతుందన్నారు. రాజకీయ పార్టీ కార్యాలయాలపై దాడులు ప్రజాస్వామ్యంలో నీచమైన సంఘటన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జీవీ సత్యనారాయణ, రెంటచింతల మండల అధ్యక్షుడు రాగిడి ప్రతాపబాబు, మాచర్ల పట్టణ అధ్యక్షుడు షేక్ బాబు, గౌరీ ప్రసాద్, బెర్నాడి ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచకపాలన: గురజాల తెదేపా విమర్శ


గురజాల, డిసెంబరు 17 ప్రభాతవార్తః రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని, ఇందుకు నిదర్శనం మాచర్ల ఘటన అని టీడీపీ మండల నేతలు అన్నారు. శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బ్రహ్మనాయుడు సెంటర్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన



తెలిపారు. టీడీపీ కార్యకర్తల గృహాలు, వాహనాలపై దాడులు చేయడం దుర్మార్గమన్నారు. ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం శాంతియుతంగా నిర్వహిస్తుంటే వైసీపీ నేతలు రాళ్ల దాడికి దిగారన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్ సత్తెనపల్లి పర్యటనను విజయవంతం చేయండి : జనసేన

నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో ఆదివారం జనసేన పార్టీ అధినేత కొణిజేత పవన్‌కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల




సమావేశంలో నాదెండ్ల మనోహర్‌తో పాటు నాయకులు సయ్యద్ జిలానీ, జి.వి.ఎస్.ప్రసాద్, వెంకటేశ్వరరావు, అంకారావు, కమల్, పార్వతీ, షేక్.అర్రూఫ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. కౌలు రైతు భరోసా యాత్ర ధూళిపాళ్ళ గ్రామంలో జరుగుతుందన్నారు. అక్కడ జరిగే కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ రైతన్నల కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తారని తెలిపారు. మొత్తం 280 మంది రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున అందిస్తారని తెలిపారు. ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి రూ.7 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేస్తుందన్నారు. ఏళ్ళ తరబడి రైతులను తిప్పుతూనే ఉన్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించాలని డిమాండ్ చేశారు. అధికారులు పర్యటించి ఆత్మహత్యలు చేసుకున్నవారిని ఆదుకోవాలన్నారు. ఐదు జిల్లాల్లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రూ.5 కోట్లను ఆత్మహత్య చేసుకున్న అన్నదాతల కుటుంబాలకు అందజేస్తున్నారని తెలిపారు. 6వ జిల్లాగా పల్నాడులో 280 మందికి ఆర్థిక సహాయం జనసేనాని చేస్తున్నారని నాదెండ్ల మనోహర్ వివరించారు.

## వైకాపా అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడాలి



మంగళగిరి, డిసెంబర్ 17, ప్రభాతవార్త : మాచర్ల పట్టణ మెయిన్‌బజార్లో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులపై శుక్రవారం రాత్రి వైసీపీ కార్యకర్తల దాడులను ఖండిస్తున్నట్లు తెదేపా నేతలు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ టిడిపి కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, ఊట్ల శ్రీమన్నారాయణ, మున్నంగి శివశేషయ్య, పిచ్చిరెడ్డి, వేమూరి మైనర్‌బాబు, గుంటూరు పార్లమెంట్ బీసీ నగర సాధికార సమితీ కన్వీనర్ పందేటి తిరుపతయ్య, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, షేక్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమిపూజ



దుర్గి, డిసెంబర్ 17, ప్రభాతవార్త :జంగమ హేశ్వరపాడులో నూతనంగా నిర్మించనున్న పోలేరమ్మ, పోతురాజు దేవాలయాల నిర్మాణానికి శనివారం మాచర్ల శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు భూమిపూజ చేశారు. కార్యక్రమానికి వచ్చిన నాయకులను గ్రామ స్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తుల సహకారంతో నిరి ్మంచనున్న ఈ ఆలయాలకు వేద పండితుల మంత్రోచ్చరణలతో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ చేశారు. మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ బోయా రఘురామిరెడ్డి, మాజీ ఛైర్మన్ తురకా కిశోర్, దుర్గి వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఊరుబండి ఏగయ్య, ఊరుబండి మన్నెయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, గుండాల వెంకట్రామయ్య, ఎగటీల బుచ్చిబాబు, గంగవరపు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అగ్ని ప్రమాదం


దుర్గి, డిసెంబర్ 17, ప్రభాతవార్త :అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దేవాలయ ప్రాంగణంలో శనివారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం జరిగింది. తెల్లవారు జామున దేవాలయం వద్ద కరెంట్ లేకపోవటంతో జనరేటర్‌ను ఆన్ చేశారు. కొద్ది సేపటికే జనరేటర్ గది నుంచి భారీగా మంటలు వ్యాపించి జనరేటర్ పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలనే ఈ ప్రమాదం జరిగింది. దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందించారు.

## జగనన్న కాలనీ లబ్ధిదారుల సమావేశం



ప్రత్తిపాడు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని గనికపూడి గ్రామంలో శనివారం సర్పంచ్ షేక్ మహ్మద్ ఆధ్వర్యంలో జగనన్న కాలనీ లబ్ధిదారుల సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో పిఆర్ఏ కిషోర్, వైఎస్సార్ క్రాంతిపదం ఏపిఎం సురేష్‌కుమార్, ఈవోపిఆర్డి ఎం.మోషే, మండల గృహ నిర్మాణ ఏఈ సురేష్, డిపిఓ ఆర్ కేశవరెడ్డి హాజరై జగనన్న కాలనీలో త్వరితగతిన ఇళ్ళను నిర్మించుకోకపోవడంపై వాటి సమస్యలను లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీకి గ్రావెల్ తోలాలని ఉన్నతాధికారులు సర్పంచ్‌కు చెప్పగా.. సర్పంచ్ మాట్లాడుతూ మొదట చేసిన పనులకే ఇంతవరకు బిల్లులకు గతిలేదు సర్పంచ్‌గా నేనుకాబట్టి బ్రతుకున్నాను మరొకరు అయితే పురుగుమందు తాగి చచ్చేవాడని ఆగ్రహం వెలిబుచ్చాడు. సచివాలయానికి పోయే రోడ్డుకి గ్రావెల్ తోలకం జరిగి సంవత్సరం అయినా అధికారుల బిల్లులు చెల్లించలేదని ..అధికారుల సైతం మా గ్రామంలోని ఓ చోటా "మోటా" నాయకుని కనుసన్నల్లో పనిచేస్తూ నా బిల్లులను కాకుండా సంవత్సరం నుండి నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన చెందాడు. స్పందించిన టిపిఓ త్వరగా ఏడాదికాలం నుండి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే సర్పంచ్‌కి చెల్లించాలని సంబంధత అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు కొందరు అధికార పార్టీలోనే వర్గపోరు విభేదాలలతో గ్రామంలో అభివృద్ధి పనులను కుంటుబడుతున్నారని ఆరోపించారు గృహ నిర్మాణ ఏఓ సురేష్ మాట్లాడుతూ 37మంది లబ్దిదారుల్లో 18మంది మాత్రమే బేస్‌మెంట్ పూర్తి చేశారు. మిగిలినవారు కూడా సెల్ఫ్ హెలప్స్ గ్రూపు సంఘం ద్వారా ఇస్తున్న నగదు తీసుకొని గృహ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు .

## విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కిలారి



పెదకాకాని, డిసెబంర్ 17, ప్రభాత వార్త: పెదకాకాని గ్రామంలోని లూధరగిరిలో నూతనంగా ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్‌క్లినిక్ ను పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకటరోశయ్య శనివారం ప్రారంభించారు. సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, జిల్లా, మండల పార్టీ నాయకులు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నాణెం మింగిన చిన్నారిని కాపాడిన జిజిహెచ్ వైద్యులు



గుంటూరు మెడికల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త : ఇంటివద్ద ఆడుకుంటూ రెండు రూపాయల నాణేన్ని మింగిన 4సంవత్సరాల చిన్నారికి సత్వర చికిత్స అందించి జిజిహెచ్ జీర్ణకోశవ్యాధుల విభాగ వైద్యులు చిన్నారి ప్రాణాలను కాపాడారు. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు సమీపంలో లాం గ్రామానికి చెందిన 4సంవత్సరాల షేక్ బిబి హస్ర శుక్రవారం ఆడుకుంటూ రెండు రూపాయల నాణాన్ని మింగింది. అది గమనించిన తల్లిదండ్రులు హుటాహుటిన జిజిహెచ్ గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యులను కలిశారు. ఆ విభాగం హెచ్ఓడి డాక్టర్ జగన్మోహన్, సహాయ ఆచార్యులు డాక్టర్ షేక్ నాగూర్ భాషా పరీక్షించి నిమిషాల్లో ఎండోస్కోపి ద్వారా నాణాన్ని బయటకు తీశారుఅదేరోజున చిన్నారిని డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. పాప ఆరోగ్యంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. సత్వరమే స్పందించి మెరుగైన వైద్యం చేసి పాప ప్రాణాలను కాపాడిన వైద్యులను సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అభినందించగా పాప తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# కుమార్తెను ఆత్మహత్యకు పురికొల్పిన తండ్రికి జీవితఖైదు

**--రూ.1.50లక్షల పరిహారం**

గుంటూరు లీగల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త : కన్నబిడ్డనే కాటేసి ఆమె గర్భవతికావడంతో సాక్షాత్తు తండ్రి ఆత్మహత్యకు పురికొల్పినట్లు నేరం రుజువు కావడంతో గుంటూరు, సంపత్‌నగర శివాలయం వెనుక నివశించే మహంకాళి నాగరాజు అనే నిందితునికి జీవితఖైదు, రూ.2వేలు జరిమానా విధిస్తూ గుంటూరు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె.సీతారామ కృష్ణారావు తీర్పు చెప్పారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శ్యామల ఈ కేసులో వాదనలు వినిపించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం నిందితుడు నాగరాజు మార్బుల్స్ పరిచే పనిచేస్తుండేవాడు, దురలవాట్లకు గురైన అతడు వేశ్యల వద్దకు వెళుతుండేవాడు. ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు కాగా 2013లో చిన్నకుమార్తెకు వివాహం జరపగా ఆమె భర్తతో కొంతకాలం వేరుకాపురం ఉండి. అద్దెఇంట్లో ఉండలేక భర్తతో కలసి తిరిగి పుట్టింటికి వచ్చి ఉండసాగింది. వేశ్యాలోలుడైన నాగరాజు కన్ను చివరికి తన కన్నకూతురు పైనే పడింది. వావివరసలు మరచి కామాంధుడైన అతడు కుమార్తె స్నానం చేస్తుండగా చూస్తూ ఆమెపై కోరిక పెంచుకున్నాడు. 2016డిసెంబర్‌లో ఆమె ఒక్కతే ఇంట్లో ఉండగా ఆమెపై అత్యాచారం జరిపాడు. బయటకు చెపితే చంపేస్తానని బెదిరించి అనంతరం తరచూ ఆమెపై అత్యాచారం చేసేవాడు. అంతేకాకుండా ఆమెను తన భర్తతో కూడా కాపురం చేయనీయకుండా భయకంపితురాల్ని చేశాడు. భర్తతీరుపై అనుమానంతో ప్రశ్నించిన భార్యను కూడా బెదిరించాడు. సుమారు 3నెలలపాటు అమానుషంగా ప్రవర్తించగా ఆమె అస్వస్థతకు గురైంది. చికిత్సకై వెళ్ళగా ఆమెకు 4వ నెల గర్భం అని వైద్యులు చెప్పారు. దీంతో తన భాగోతం బయట పడకుండా ఉండేందుకు కుమార్తెను ఆత్మహత్యకు ప్రేరేపించాడు. 2017 మార్చి 23న మానసిక క్షోభ భరించలేక ఆమె ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అయితే నాగరాజే ముందుగా లాలాపేట పోలీస్టేషన్‌కు వెళ్ళి తనకుమార్తె మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్య చేసుకుందని రిపోర్టు ఇవ్వగా కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె భర్తను తొలుత అనుమానించారు. అయితే మృతురాలి భర్తను అతని తరపు బంధువులు నిర్ధోషి అని గట్టిగా సమర్ధించడంతోపాటు కాపురం చేయకుండానే మృతురాలికి 4వ నెల గర్భం ఎలావచ్చిందని ప్రశ్నించటంతో పోలీసులు ఆకోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పోస్టుమార్టం సమయంలో మృతురాలి గర్భం నుంచి సేకరించిన పిండానికి ఆమె భర్త డిఎన్ఏతో పోల్చేందుకు టెస్టుకు పంపడంతో కేసు తనపైకి వస్తుందని గుర్తించిన నాగరాజు పరారయ్యాడు. పోలీసు దర్యాప్తులో నాగరాజే కుమార్తెను చెరచి, ఆమె గర్భవతి కావడంతో ఆత్మహత్య చేసుకునేందుకు ప్రోత్సహించాడని తేలింది. దీంతో అప్పటి ఈస్ట్ డివిజన్ డిఎస్పీ కె.సుప్రజ కోర్టులో నాగరాజుపై చార్జిషీటు దాఖలు చేశారు. 2020జనవరి 6న నాగరాజును పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో నాగరాజు పై నేరం రుజువు కావడంతో జీవితఖైదు (ఆజన్మాంతం), రూ.2వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి సీతారామ కృష్ణారావు తీర్పు చెప్పారు. దీంతోపాటు నష్టపరిహారం కింద రూ.75వేలు చొప్పున మృతురాలి తల్లి, భర్తలకు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు.

# సూపర్ పవర్‌గా ఎదగాలన్న తపనతో దురాక్రమణలకు పాల్పడే ఉద్దేశం భారత్‌కు లేదు



## చైనానుద్దేశిస్తూ రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 :** ప్రపంచంలోనే సూపర్ పవర్‌గా ఎదగాలనే తపనతో ఇతర దేశాలపై దురాక్రమణలకు పాల్పడే ఉద్దేశం భారత్‌కు లేదని రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఢిల్లీలో శనివారం జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య(ఫిక్కీ) 95వ వార్షిక సదస్సులో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ రక్షణ, వృద్ధి గురించి రాజ్‌నాథ్ మాట్లాడుతూ పరోక్షంగా చైనాపై విమర్శలు గుప్పించారు. ప్రపంచ సంక్షేమం కోసం తాము సూపర్ పవర్ కావాలని కోరుకుంటున్నామని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. భారత్‌ను సూపర్ పవర్‌గా మార్చడానికి అవసరమైన ఐదు అంశాల గురించి ప్రధాని మోడీ తన ఎర్రకోట ప్రసంగంలో చెప్పారని రాజ్‌నాథ్ గుర్తు చేశారు. అయితే, ఇతర దేశాలపై ఆధిపత్యం చెలాయించడం కోసం లేదా ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించడం కోసం తాము శక్తివంతమైన దేశంగా మారాలని కోరుకోవడంలేదని ఆయన అన్నారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్న జవాన్ల సేవలను రాజ్‌నాథ్ కొని యాడారు. గల్వాన్‌లో అయినా, తవాంగ్ లో అయినా మన జవాన్లు తమ శౌర్య పరాక్రమాలను నిరూపించుకున్నారని రాజ్‌నాథ్ గుర్తు చేశారు. విపత్కర పరిస్థితుల్లో వారు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు ప్రశంసనీయమని, వారిని ఎంత పొగిడినా సరిపోదని రాజ్‌నాథ్ అన్నారు. డిసెంబర్ 9న తవాంగ్ సెక్టార్‌లో చైనా సైన్యంతో జరిగిన ఘర్షణలో ఏ ఒక్క భారత సైనికుడూ మరణించలేదని, తీవ్రంగా గాయపడనూలేదని రాజ్‌నాథ్ ఇప్పటికే పార్లమెంట్ ఉభయసభల్లో వెల్లడించారు. చైనా, భారత్‌ల జిడిపి వృద్ధి రేట్ ఎలా మారుతూ వచ్చిందీ ఈ సందర్భంగా రాజ్‌నాథ్ గుర్తు చేశారు. 1949కి పూర్వం భారత్ జిడిపికన్నా చైనా జిడిపి తక్కువేనని ఆయన తెలిపారు. 1980 వరకూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ 10 స్థానాల్లో ఎక్కడా లేదన్నారు. 2014లో భారత్ 9వ స్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుతం 3 లక్షల 50 వేల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ ఐదో స్థానానికి చేరిందని రాజ్‌నాథ్ తెలిపారు.

# వయనాడ్‌లో రాహుల్‌గాంధీ ఎన్నికపై

## పిటిషన్ విచారణార్హమైనది కాదు

## తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** కేరళలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 2019లో ఎన్నికైన కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. కేరళ హైకోర్టు 2019 అక్టోబరు 31న ఇచ్చిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సరిత ఎస్.నాయిర్ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు ఎ.ఎస్.బోపన్న, దీపాంకర్‌దత్తాలతో కూడిన బెంచ్ తిరస్కరించింది. అయితే సరిత ఎస్.నాయర్ వయనాడ్, ఎర్నాకులం లోక్‌సభ నియోజక వర్గాలకు జరిగిన ఎన్నికలను సవాల్ చేస్తూ కేరళ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా వాటిని హైకోర్టు తోసిపుచ్చిన సంగతి విదితమే. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికను సవాల్ చేస్తూ 2020 నవంబరు 2న నాయిర్ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ విచారణ అర హ్లమైనది కాదంటూ సుప్రీంకోర్టు బెంచ్ తిరస్కరించింది. ఆ తర్వాత ఆమె తన పిటిషన్‌ను మళ్లీ పరిశీలించాలంటూ సుప్రీం కోర్టుకు ఆశ్రయించారు. శుక్రవారం కోర్టు ముందుకు ఈ విషమయమై విచారణకు రాగానే సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఆమె దరఖాస్తును పునఃపరిశీలించేందుకు అనుమతించింది. సుప్రీంకోర్టులో దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై పిటిషనర్ తరఫున వాదనలు విన్న తర్వాత.. ప్రస్తుత కోర్టు ఆదేశాలపై జోక్యం చేసుకుని ఆక్షేపణ తెలపడానికి తమకు ఏ కారణం కనబడటం లేదని, ఆ కారణంగా సదరు పిటిషన్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను తోసిపుచ్చుతున్నామని సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎస్ఎ బాబ్డే నేతృత్వంలోని త్రిసభ్య బెంచ్ ముందుకు ఈ విషయం 2020 నవంబరు 2న విచారణకు వచ్చిన సంగతి విదితమే. అయితే రెండోసారి జరిగిన విచారణ సమయంలోనూ విడియో కాన్ఫరెన్స్ విచారణకు ఎవరూ అందుబాటులోకి రాలేదని, ఆ కారణంగా స్పెషల్ లీవ్ పిటిషన్ విచారణ అర్హమైనది కాదంటూ సుప్రీంకోర్టు చెప్పింది.



## గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపై

# పార్టీలోనే పెరిగిన అసమ్మతి

**అహ్మదాబాద్, డిసెంబరు 17:** చరిత్రాత్మక విజయంతో గుజరాత్ అసెంబ్లీలో కొత్తప్రభుత్వం పాలనపగ్గాలు చేపట్టినా పార్టీలో అసమ్మతి సెగలు మాత్రం తగ్గలేదు. ఓటమి చెందిన అభ్యర్థులు తమతమ పరిధిలో బిజెపి కార్యకర్తలే తమకు చేసిన ద్రోహాన్ని నిలదీస్తున్నారు. మాజీ రాష్ట్ర మంత్రి నాను వానాని అయితే ఏకంగా బహిరంగ లేఖను విడుదలచేసారు. పార్టీ పనితీరును విమర్శించారు. గుజరాత్ బిజెపిలో చిన్న కార్యకర్తలను పట్టించుకునేవారు ఎవ్వరూ లేరన్నారు. ఈ ప్రస్తుత పరిస్థితి ఎంతో కలవరం కలిగిస్తోందని పేర్కొన్నారు. గతంలో ఉన్న బిజెపి కార్యకర్తల ఉత్సాహం 2022 అసెంబ్లీ ఎన్నికల్లో తాను చూడలేదని గతంలో కార్యకర్తలు స్వచ్ఛందంగా ఓటర్లను పోలింగ్‌కేంద్రాలకు తీసుకుని వచ్చేవారన్నారు. ఈసారి పోలింగ్‌కూడా తక్కువశాతంలోనే ముగిసిందని,బిజెపి పనితీరుకుఇదొక నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ పనితీరుపై మరోసారి సమగ్ర సమీక్ష జరగాల్సిందేనని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు భిన్నంగా ఉన్నాయని, కాగితాలపైనే అంతా సవ్యంగా ఉందని చెపుతున్నారన్నారు. పార్టీ విధానం ఇలాగే కొనసాగితే కార్యకర్తల మనోధైర్యం దెబ్బతీసినట్లవుతుందన్నారు. ఇతర బిజెపి నాయకులు కూడా ఇదే ప్రశ్నలు సంధించారు. కాంక్రేజ్‌లో ఓటమి పాలయిన కిరిటిసింహ్ వాఘేలా మాట్లాడుతూ స్థానిక నాయకులు పార్టీకి వ్యతిరేకంగాపనిచేసారన్నారు. పార్టీ సభ్యులు పంచాయతీ ఎన్నికల్లో కూడా నెగ్గలేనివారు టికెట్లకోసం డిమాండ్‌చేస్తున్నారన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి తమకు హానిచేసారన్నారు. సోమనాథ్‌లో ఓటమి పాలయిన మాన్‌సింహ్‌పర్మార్‌మాట్లాడుతూ కొంతమంది ద్రోహులుగా మారారని, పార్టీ ఎప్పటికీ వారిని క్షమించదని విమర్శించారు. పటాన్ నియోజకవర్గంలో పోటీచేసి ఓడిపోయిన రాజుల్‌దేశాయి మాట్లాడుతూ స్థానిక నాయకులు, మున్సిపాలిటీపరిధిలో పార్టీ నేతలు తనకు వ్యతిరేకంగా పనిచేయడంవల్లనే ఓటమి పాలుకావాల్సి వచ్చిందని ఆరోపించారు.

# యుద్ధంలో మేమైనా గెలవాలి, లేదంటే ప్రపంచం నాశనమే: రష్యా హెచ్చరిక

**మాస్కో, డిసెంబర్ 17:** రష్యా అధ్యక్షుడు పుతిన్ సలహాదారుడు అలెగ్జాండర్ డుగిన్ చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై తమ దేశం సాగిస్తున్న యుద్ధంలో విజయం సాధించడం ద్వారా శాంతి నెలకొంటుందని డుగిన్ అన్నారు. లేదంటే ఈ యుద్ధం ప్రపంచ వినాశనానికి కారణమవుతుందని డుగిన్‌హెచ్చరించారు. డుగిన్ వ్యాఖ్యలు పుతిన్ ఆలోచనా ధోరణిని బయటపెడుతున్నట్లుగా విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుత యుద్ధం ఏకధ్రువ ప్రపంచానికి వ్యతిరేకంగా, బహుళ ధ్రువ ప్రపంచం కోసం అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు పరోక్షంగా ప్రపంచంపై అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేయడానికే అన్నట్లుగా ఉన్నాయి. తమది ఆధిపత్యానికి వ్యతిరేకంగా మానవత్వం కోసం సాగిస్తున్న యుద్ధం అని కూడా ఆయన అన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో తామైనా గెలవాలి లేదా ప్రపంచం నాశనం కావాలి అంటూ డుగిన్ హెచ్చరించారు. ఇప్పటివరకూ అమెరికా భాగస్వామిగా ఉన్న నాటో కూటమి ప్రత్యక్షంగా రష్యాతో యుద్ధానికి తలపడలేదు. ఒవేళ అలాంటి పరిస్థితి తలెత్తితే ఊహించనిరీతిలో యుద్ధంతీరు మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల్లో

# మోడీ ఎన్నికల ప్రచారం షురూ

## పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** వచ్చే యేడాది ఫిబ్రవరి ఎన్నికలు జరగనున్న మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల్లో ప్రధాని మోడీ ఆదివారం సుడిగాలి పర్యటన చేపట్టనున్నారు. దాదాపు రూ.6,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టన్ కౌన్సిల్ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు. ఎన్ఇసి 1972, నవంబరు 7న ప్రారంభమైంది. వివిధ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా ఈశాన్య ప్రాంతాల్లో సాంఘిక, ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తోంది. రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో విద్య, వైద్యం, క్రీడలు, వ్యవసాయం, పర్యాటకం తదితర రంగాల్లో పౌరులు అభివృద్ధి చెందేలా కృషి చేస్తోంది. స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు. దాదాపు రూ.2,450 కోట్లతో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రంలో టెలికం సేవలను అభివృద్ధి చెందేలా అగర్తల బైపాస్ రోడ్డు విస్తరణ చేపట్టారు. దీనిని ప్రధాని లాంఛనంగా ప్రారంభించనున్నారు. అంతేకాకుండా ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన కింద 230 కిలోమీటర్ల పొడవైన 32 రహదారులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత ఆనంద్‌నగర్‌లోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, అగర్తలలోని గవర్నమెంట్ డెంటల్ కాలేజీలను ప్రధాని ప్రారంభించనున్నారు.



# నిండుచూలాలిపై దుండగుల దాడి

**లక్నో, డిసెంబరు 17:** నిండుచూలాలు అని కూడా చూడకుండా కొందరు గూండాలు ఘోరంగా దాడిచేసారు. అందుకు సంబంధించిన ఘటన నెట్టింట వైరల్‌కావడంతో పోలీసులు సీరియస్ అయి కేసునమోదుచేసుకుని దర్యాప్తుచేయడం ప్రారంభించారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సందీప్ అనే యువకుడు ఆతడి భార్య ఉపాసనపై కొందరు దుండగులు ఘోరంగా దాడిచేసారు. కొందరు దుండగులు వచ్చి ఆయువకుడిని ఆతడి మామగురించి ఆరాతీసారు. ఐతే ఆ యువకుడు ఆతని మామగురించి సరైన సమాచారం ఇవ్వడంలేదని వారంతా దుర్భాషలాడటంప్రారంభించారు. దీన్ని సందీప్ వ్యతిరేకంచడంతో ఆతడిపై దుండగులు దాడిచేయడంప్రారంభించారు. దాడిన ఆపేందుకు సందీప్‌భార్య ఉపాసన ప్రయత్నించగా ఆమెపైకూడా దారుణంగా దాడిచేసారు. దీనితో ఉపాసన స్పృహతప్పి పడిపోయింది. తర్వాత వారికేకలు విని స్థానికులు రావడంతో గొడవ సద్దుమణిగింది. ఈ మేరకు పోలీసులు నిందితులు రవీంద్ర, మన్మోహన్, మన్మోహన్‌కుమారుడు ఆదేశ్‌లుగా గుర్తించి కేసునమోదు చేసారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి శైలేంద్ర భాజ్‌పాయ్ వెల్లడించారు.

# యుద్ధం ముగించేందుకు దౌత్యప్రక్రియలే మార్గమన్న ప్రధాని మోడీ



## ఆయన వ్యాఖ్యలను స్వాగతిస్తామన్న అగ్రరాజ్యం అమెరికా

**వాషింగ్టన్, డిసెంబరు 17:** ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు చర్చలు, దౌత్య ప్రక్రియలే మార్గమన్న భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ వ్యాఖ్యలను స్వాగతిస్తామని అగ్రరాజ్యం అమెరికా తెలిపింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోడీ ఫోన్‌లో సంభాషించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలపై అమెరికా స్పందించింది. ప్రధాని మోడీ మాటలను మేం పరిగణలోకి తీసుకుంటాం. ఆయన సూచనలు ఆచరణలో అమలైనపుడు మేం వాటిని స్వాగతిస్తాం. రష్యాతో ఒప్పందాలపై ఇతర దేశాలు తమ సొంత నిర్ణయాలు తీసుకుంటాయి. కానీ యుద్ధం ప్రభావాన్ని తగ్గించేందుకు మేం మాత్రం మిత్రదేశా లతో సమన్వయం కొన సాగిస్తాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ తెలిపారు. యుద్ధాన్ని ముగించాలంటూ మోడీ ఇచ్చిన పిలుపుపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా బదులిచ్చారు. ఇక రష్యా , ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడంలో భారత పాత్ర గురించి ప్రశ్నించగా యుద్ధాన్ని ముగించి శాంతి స్థాపనకు పాటుపడాలనే ఆసక్తి ఉన్న ఏ దేశమైనా ఉక్రెయిన్ మిత్ర దేశాలతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది అని పటేల్ పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోడీ ఫోన్లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు చర్చలు, దౌత్య ప్రక్రియలే మార్గమని భారత ప్రధాని పునరుద్ఘాటించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మోడీ అభ్యర్థన మేరకు ఉక్రెయిన్ విషయంలో రష్యాప్రాథమిక అంచనాలు ఏమిటన్నది పుతిన్ వివరించినట్లు సమాచారం. రష్యా, భారత్ దేశాధినేత మధ్య ఈ యేడాది అయిదు సార్లు ఫోన్ చర్చలు జరిగాయి. ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభించిన సమ యంలోనూ మోడీ, పుతిన్‌తో ఫోన్లో మాట్లాడారు. ఇక, ఈ యేడాది సెప్టెంబరులో ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌లో ప్రత్యక్షంగా కలుసుకొన్నప్పుడు ఇది యుద్ధాల యుగం కాదు అంటూ మోడీ రష్యాకు హితవు పలికిన విషయం తెలిసిందే.

## ఒక్కరోజులో కరోనా కేసులు 164, ఒకరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,776

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 164 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మతి, ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,776కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,41,501 మంది కోలుకోగా 3608మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,667కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,306కి చేరగా,79,87,731 మంది వరకు కోలుకున్నారు.1,48,410మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,504కి చేరింది.అందులో 67,54,540 మంది కోలుకున్నారు.71,530మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,644కి చేరింది.అందులో 40,29,966మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,298కి చేరింది.అందులో 35,56.196 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## చొరబాట్లు, స్మగ్లింగ్ కట్టడిపైనే తూర్పురాష్ట్రాల ఫోకస్

## అమిత్‌షా అధ్యక్షత బెంగాల్‌లో సమావేశం

**కోల్‌కత్తా, డిసెంబరు 17:** అక్రమ చొరబాట్లు, సరిహద్దుల్లో స్మగ్లింగ్, ఇతర కీలక అంశాలతో పాటు భారత్ బంగ్లాదేశ్ సరిహద్దులపైనా తూర్పుజోనల్ మండలి సమావేశంలో చర్చలు జరిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగిన2 5వ తూర్పుప్రాంత జోనల్ మండలి సమావేశంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్, బీహార్ సిఎం తేజస్వియాదవ్ తదితరులు పాల్గొన్నారు. రవాణా సౌకర్యాలు, రాష్ట్రాలపరంగా జలవనరుల భాగస్వామ్యం వంటివి కూడా ఇజడ్‌సి సమావేశంలో చర్చకు వచ్చాయి. సమావేశంలో ఒడిశామంత్రి ప్రదీప్ అమత్‌కూడా ఈ సమస్యను లేవ నెత్తారు. అమిత్‌షాతోపాటు ఐదుగురు హోం మంత్రిత్వ శాఖ అదికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. బీహార్‌సిఎం నితీష్ కుమార్, ఒడిశా సిఎం నవీన్ పట్నా యక్‌లు ఈ సమావేశానికి హాజరు కాలేదు. తమ ప్రతినిదులను పంపించారు. సమావేశం తర్వాత అమిత్‌షా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆమె ఛాంబర్‌లోకలిసారు. సచివాలయంలోని 14వ అంతస్తులో సిఎం మమతా బెనర్జీ చాంబర్ ఉన్న సంగతి తెలిసిందే. అక్కడినుంచి కేంద్ర మంత్రి అధికారులు మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌కు బయలుదేరి వెళతారు.

## ప్రపంచదేశాల్లో 65.72 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు

## 66.70 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు

జెనీవా, డిసెంబరు 17: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 65.72 కోట్లమందికికరోనాసోకి వారిలోఓ 66.70 లక్షలమంది చనిపోయారు. మరో 38,007 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.94 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.13 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.72 లక్షలమందిచనిపోయారు. మరో 7776 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.51 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 43లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 1.20 కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 15.73 లక్షలమందిచనిపోయారు. మరో 9320 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.32కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.05 లక్షలమందిచనిపోయారు. మరో 9732 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.





## కరోనా ఆంక్షలను ఎత్తివేస్తున్న చైనా

## వచ్చే యేడాదికి 10 లక్షలకు పైగా కొవిడ్ మరణాలు!

## అమెరికా అంతర్జాతీయ సంస్థ వెల్లడి

**బీజింగ్, డిసెంబరు 17:** జీరో కొవిడ్ విధానంతో కొత్త తలనొప్పులు తెచ్చుకుని ప్రజాగ్రహంతో దిగివచ్చిన చైనా కరోనా ఆంక్షలను క్రమంగా ఎత్తేస్తోంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో నిబంధనలు ఎత్తేసిన చైనా టెస్టింగ్ సెంటర్లను కూడా మూసేస్తోంది. దీంతో ప్రతిరోజూ వేలాది కేసులు నమోదవుతున్నాయి. చైనా తీరు ఇలాగే కొనసాగితే వచ్చే యేడాది నాటికి ఆ దేశంలో కరోనా మరణాలు 10 లక్షలు దాటిపోతాయని అమెరికాకు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ అంచనా వేసింది. వచ్చే యేడాది ఏప్రిల్ 1 నాటికి చైనాలో కేసులు పతాకస్థాయికి చేరుకుంటాయని, అప్పటికి మరణాలు 3,22,000కు చేరుకుంటాయని పేర్కొంది. అంతేకాదు, అప్పటికి చైనా జనాభాలో మూడొంతుల మంది కరొనా బారినపడతారని ఐహెచ్‌ఎంఇ డైరెక్టర్ క్రిస్టోఫర్ ముర్రే తెలిపారు. చైనా నేషనల్ హెల్త్ అథారిటీ చివరిసారి డిసెంబరు 3న కరోనా మరణాలను నివేదించింది. కరోనా ఆంక్షలు ఎత్తివేసిన తర్వాత నుంచి ఇప్పటివరకు అధికారికంగా కరోనా మరణాలను వెల్లడించలేదు. చైనా అధికారులు చెబుతున్న దాని ప్రకారం ఆ దేశంలో ఇప్పటి వరకు 5,235 మంది మాత్రమే కరోనా కారణంగా మృతి చెందారు. ప్రపంచంలోనే అత్యంత కఠినంగా కరోనా ఆంక్షలు అమలు చేస్తున్న చైనా ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత పెరగడంతో ఈ నెలలో ఆంక్షలను ఎత్తివేసింది. అయితే ఇప్పుడు వైరస్ మరింత వేగంగా వ్యాప్తి చెందుతుండడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. వచ్చే నెలలో చైనా జరుపుకోనున్న కొత్త సంవత్సరం వేడుకల నాటికి దేశంలోని అందరికీ కరోనా సోకుతుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.



## బెర్లిన్ నగరంలో పగిలిన

# అతిపెద్ద ఆక్వేరియం

## 1500 చేపలు మృతి

## పదిలక్షల లీటర్ల నీరు వృధా

**బెర్లిన్, డిసెంబరు 17:** జర్మనీ రాజధాని బెర్లిన్‌నగరంలోని అత్యంత రద్దీగా ఉన్న ప్రాంతంలో అతిపెద్ద ఆక్వేరియం పగిలిపోవడంతో పదిలక్షల లీటర్ల నీరు రోడ్లపైకి ఎగచిమ్మడంతో పాటు 1500కిపైగా వివిధ రకాల చేపలు మృతిచెందాయి. ఈ చేపలు కూడా కొన్ని ఎగురుకుంటూ హోటల్ లాబీలోకి పోయాయి. సమీపంలోని వీదుల్లోకి గాజు ముక్కలు కూడా ఎగిసిపడ్డాయి. 14 మీటర్ల ఎత్తయిన ఈ ఆక్వేరియం పగిలిపోవడానికి గల కారణాలు తెలియరాలేదు. సిలిండర్ ఆకారంలోని ఆక్వాడామ్ ఆక్వేరియం ఉదయం 5.50 గంటలకు పగిలిపోయిందని పోలీసులు తెలిపారు. హోటల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన అక్వేరియం పగిలిపోవడం వల్ల మొత్తం గ్రౌండ్‌ఫ్లోర్ లోకి నీళ్లు చేపలు వచ్చిచేరినట్లు తెలిపారు. రాడిసన్ బ్లూ హోటల్‌లోని అతిథులు ఈ పెద్దశబ్దాలకు తాము ఒక్కసారిగా లేచామని చిన్నపాటి భూకంపం వచ్చినట్లుగా శబ్దాలు వచ్చాయని తెలిపారు. హోటల్ లాబీని ఈ ఆక్వేరియం శకలాలు ధ్వంసం చేసాయి. ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు కావడంతో వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్సలుచేయించారు. అయితే ఆక్వేరియంలో ఉన్న చేపలు మొత్తం చనిపోయినట్లు పోలీసులు ధృవీకరించారు. సునామి తరహాలో నీళ్లు కొట్టుకు వచ్చినట్లు బెర్లిన్ మేయర్ ఫ్రాన్‌జికా గిఫీ తెలిపారు. ఉదయంపూట జరగడంవల్ల కేవలం కొద్దిమంది మాత్రమే ఆప్రాంతంలో ఉన్నారని లేనిపక్షంలో మరింతగా గాయాలు అయ్యేవని తెలిపారు. ఆక్వేరియంలోని 1500 చేపలను రక్షించలేకపోయామని అన్నీ చని పోయినట్లు వివరించారు. వంద మందికిపైగా అత్యవసర సిబ్బంది పగిలిన ఆక్వేరియం ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. 2004లో ఈ సిలిండర్ ఆకారంలోని ఆక్వాడోమ్‌ను ప్రారంభించారు. పర్యాటకులను ఆకర్షించేందుకు జర్మనీ రాజధాని బెర్లిన్‌లో ఈ ఆక్వాడోమ్ ఏర్పాటయింది. రాడిసన్ బ్లూ హోటల్‌బయట ఉన్న ప్రాంతంలో ఈ ఆక్వేరియం ఏర్పాటుచేసారు. సందర్శకులు వీక్షించేందుకు వీలుగా కూడా ఏర్పాట్లుచేసారు.



# ఎంవిఎ ఆధ్వర్యంలో ముంబయిలో హల్లాబోల్ ర్యాలీ

**ముంబయి, డిసెంబరు 17:** మహారాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తీవ్రస్థాయి నిరసన వ్యక్తంచేస్తూ ఉద్ధవ్‌థాకరే నేతృత్వంలోని మహావికాస్ అగాఢి కూటమి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించింది. ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తోందంటూ ర్యాలీలో నినాదాలుచేసారు. బైకుల్లాలోని జెజె ఆసుపత్రినుంచి బయలుదేరిన ఈ ర్యాలీ ఛద్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ వద్దముగిసింది. ఏక్‌నాథ్‌షిండేబిజెపి ప్రభుత్వం మహారాష్ట్ర యోధుడు ఛత్రపతిశిఆజీ మహరాజ్‌ను అవమానించిందని, సామాజిక సంస్కరణల రూపశిల్పులు వమాత్మా జ్యోతిభా పూలే, సావిత్రిబాయ్‌పూలేలను గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారి ఇతరులు కించపరిచారని నేతలు ఆరోపించారు. అలాగే మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు వివాదాలను పెంచిపోషిస్తున్నారని, మహారాష్ట్రకు వచ్చిన ప్రాజెక్టులు ఇతరప్రాంతాలకు తరలిపోతున్నాయని, ఇదంతా షిండే ప్రభుత్వ వైఖరివల్లనేనంటూ ఎంవిఎనేతలు దుయ్యబట్టారు. థాకరేగ్రూప్‌నకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఎన్‌సిపి, కాంగ్రెస్ పార్టీలు కలిసి ఉమ్మడిగా ఈ ర్యాలీనినిరణయించాయి. బ్యానర్లు, ప్లకార్డులు, శివాజీ మహరాజ్, పూలే, బాల్‌థాకరే చిత్రాలున్న బ్యానర్లను చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీకి ముందు సునీల్ తత్కరే మాట్లాడుతూ కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయి మహారాష్ట్రను అవమానించారని, కొన్ని ప్రాంతాలను తమవేనని చెపుతూ వాటిని ఆక్రమించుకుంటున్నా షిండే ప్రభుత్వంస్పందించలేదని దుయ్యబట్టారు. ఎంవిఎ ర్యాలీకి ప్రతిగా బిజెపి కూడా 'మాఫీ మాంగో' ర్యాలీనిచేపట్టింది. ముంబయిలోని ఆరు పార్లమెంటరీ నియోజకవర్గాలపరిధిలో ఈ నిరసనప్రదర్శనలు ర్యాలీలునిర్వహించింది. శివసేననేత సంజయ్‌రౌత్ డా.బిఆర్ అంబేద్కర్ జన్మస్థలంపై వివాదం లేవనెత్తుతున్నారని, పార్టీనేత సుష్మ అంధేర్ హిందూ దేవుళ్లు, మఠాధిపతులను అవమానిస్తున్నారని నిరసనలు తెలిపారు. ఎంవిఎ నేతలు క్షమాపణలు చెప్పాని బిజెపి ఆరోపించింది. ప్రత్యేకించి ఉద్ధవ్‌థాకరే వీటన్నింటికీ బాధ్యులని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పాటోల్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ప్రజాగ్రహాన్ని నిరసన ర్యాలీతో ప్రభుత్వానికే తెలియజేసామని బిజెపి ప్రజల మనోభావాలనుంచి మళ్లించేందుకు జిమ్మిక్కులుచేస్తోందని విమర్శించారు

# మాచర్ల ఘటన దారుణం వైఎస్సార్సీపాలనకు పరాకాష్ఠ



**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనందసాగర్**

**అంబాజీపేట,డిశెంబర్ 17, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా మాచర్లలో శుక్రవారం సాయంత్రం టీడీపీ నాయకులపై జరిగిన దాడి ఘటన దారుణమని,వైసీపీ పాలనకు పరాకాష్ఠగా నిలుస్తుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ ఎద్దేవా చేసారు.ప్రభాతవార్త'తో ఆనందసాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనకు ప్రజలు తల్లడిల్లిపోతున్నారని,ప్రజలకు తోడుగా మేమున్నామంటూ' ఇందేంఖర్మ..రాష్ట్రానికి' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి ఇంటింకీ తిరుగుతున్నామన్నారు. దీనిలో బాగంగా మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మాచర్లలో ఇదేం ఖర్మ..రాష్ట్రానికి..కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారని ఆనందసాగర్ తెలిపారు.తెలుగుదేశం పార్టీకి ప్రజలనుండి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరులు టీడీపీ నాయకులపై దాడి చేసి విధ్వంసం సృష్టించారన్నారు.ప్రశాంతంగా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులపై భౌతిక దాడులకు దిగడమే కాకుండా,వ్యాపార సంస్థలు, గృహాలు, వాహనాలను తగులబెట్టి నగదు, బంగారంను దోసుకుపోయి, భయానాత్మక వాతావరణంను సృష్టించారన్నారు. జిల్లా పోలీసు అధికారుల కనుసన్నల్లోనే ఈ దారుణం జరగడం శోచనీయం.విధ్వంసానికి పాల్పడిన వైసీపీ నాయకులను వదిలిపెట్టి,ఆస్తులు బుగ్గిపాలై,గాయాలపాలైన టీడీపీ నాయకులపై కేసులు పెట్టడం వైసీపీ ప్రభుత్వానికే చెల్లిందని ఆరోపించారు.

ఈ దారుణ ఘటనకు వైసీపీ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని,పోలీసులు నిక్ష్పత్తపాతంగా ధర్యాప్తు జరిపి దోషులను గుర్తించాలని ఆనందసాగర్ డిమాండ్ చేసారు.రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు పునరావృతంగా కాకుండా సీబీఐతో విచారణ జరిపించాలన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని,కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఆనందసాగర్ కోరారు.

# సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలు విద్యార్థుల వికాసానికి సోపానాలు

## - యువజన సర్వీసుల మంత్రి రోజా



మంత్రి రోజాను సన్మానిస్తున్న విసి ఆచార్య రాజశేఖర్, అధికారులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు17, ప్రభాతవార్త:** సాహిత్య, నృత్య, సాంస్కృతిక ఉత్సవాలే విద్యార్థుల వికాసానికి సోపానాలుగా నిలుస్తాయని రాష్ట్ర యువజన, సాంస్కృతిక, పర్యాటక శాఖా మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న అంతర కళాశాలల యువజనోత్సవాల ముగింపు సందర్భంగా మంత్రి రోజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆటపాటలు, చదువులో భాగమైనప్పుడే విద్యార్థులు అద్భుతంగా రాణిస్తారన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించడం ఇక్కడి విద్యాప్రమాణాలతో భవిష్యత్ నిర్మించుకోగలగడం విద్యార్థుల అదృష్టమన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతీ ఒక్కరినీ విద్యా వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మరొక అతిథిగా పాల్గొన్న సంపూర్ణేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు అని న్ని రంగాల్లో రాణిస్తేనే విజయాలు సొంతమౌతాయన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ వచ్చే ఏడాది సౌత్ జోన్ యువజనోత్సవాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థుల మనోవికాసానికి వర్సిటీ ముందుంటుందన్నారు. చివరి రోజు విద్యార్థులు వివిద రూపాలలో చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యువజనోత్సవాలలో ఓవరాల్ చాంపియన్‌గా గుంటూరు బిహెచ్‌హెచ్ మహిళా కళాశాల ప్రథమ, హిందూ కళాశాల ద్వితీయ, విజ్ఞాన్ కళాశాల తృతీయ స్థానాల్లో నిలిచాయి.

ఆయా కళాశాలలకు మంత్రి రోజా, హీరో సంపూర్ణేష్‌బాబు, వీసి రాజశేఖర్ ఇతర అధికారులు ట్రోఫీలను అందచేశారు.

# దుర్గమ్మను దర్శించుకున్న రాజకీయ ప్రముఖులు



**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో భవానీ దీక్ష విరమణ సందర్భంగా అధికంగా ఉన్నది. అలాగే శనివారం కూడా భక్తుల రద్దీ అధికంగా కొనసాగింది. భవానీలకు కొండపైకి చేరుకోవడానికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, నిరంతర అన్న ప్రసాద వితరణ కొనసాగుతున్నది. ఆలయానికి భక్తులు ఒక రోజుకు సుమారు 50 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. - దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను దర్శించుకోవడానికి శనివారం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి రేణుక సింగ్ సరుత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, అరకు ఎంపి మాధవి, పాలకొండ ఎమ్మెల్యే వి.కళావతి'లు రాగా ఆలయ ఇవో దర్శనార్థులను ఆలయ మర్యాదలతో స్వాగతించి, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, ఆలయ ఇవో శేషవస్త్రములు అమ్మవారి ప్రసాదములు అందచేశారు.

# 11వ పిఆర్సీలో పెన్షనర్లకు తీరని అన్యాయం

## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ ప్రతినిధి కె.ఆల్ఫ్రెడ్



**విజయవాడ,సెప్టెంబర్17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెన్షనర్లు చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో జీవిస్తున్నారని స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర కె.అల్ఫ్రెడ్ తెలిపారు.ప్రభుత్వం మారితే జీవితాలు మారుతాయని ఎంతో నమ్మకంతో ఎన్నికలల్లో గెలిపించుకున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇచ్చిన తరువాత అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు.ఇంత దారుణంగా పెన్షనర్లు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ తమను కుంగదీస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ విజయవాడ శాఖ ఆధ్వర్యలో ఆల్ ఇండియా పెన్షన్సర్‌డేను స్థానిక ఐజీఎం కాంప్లెక్స్‌లోని సంఘ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అల్ఫ్రెడ్ మాట్లాడుతూ 11వ పీఆర్సీలో పెన్షనర్లు తీరని అన్యాయం జరిగిందన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 2019 మార్చిలో 20శాతం ఐఆర ఇస్తూ జీవో ఇచ్చి,జూన్ నుంచి అమలు చేస్తామన్నారు.ఇంతలో ఎన్నికలు రావడం,కొత్త ప్రభుత్వం ఏర్పడటం జరిగిందన్నారు. కొత్తగా వచ్చిన ముఖ్యమంత్రి అత్యుత్సాహంతో 27శాతం ఐఆర్ ఇవ్వడంతొ సంతోష వ్యక్తం చేసారు.

# వైకుంఠ ఏకాదశి దర్శనాల పేరుతో మోసం

**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి 2023 జనవరి 2వతేదీ తిరుమలేశుని దర్శనాలు చేయిస్తామని భక్తులను మోసంచేసిన ఇద్దరిపై తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. గుడివాడ, నెల్లూరుకు చెందిన యాత్రికులకు తిరుమల సేవ టిక్కెట్స్, వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్లు ఇప్పిస్తామని తిరుపతికి చెందిన చైతన్యకుమార్, కె.సురేష్ అనే ఇద్దరూ భక్తులను నమ్మించారు. వారి వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు తీసుకుని మోసం చేశారు. దీని పై భక్తులుతిరుమల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశా రు. భక్తులు శ్రీవారి దర్శనంలో దళారులను నమ్మవద్దని, వైకుంఠ ఏకాదశి టిక్కెట్లు టిటిడి ఉచితంగా ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేస్తుం దన్నారు.

# విజయవాడ గిరిజన విద్యార్థుల జాతీయ క్రీడాపోటీలు

## ప్రారంభ సభలో ఉపముఖ్యమంత్రి రాజన్నదొర



**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన విద్యార్థులు జాతీయ క్రీడాపోటీలు 2022 విజయవాడలో జరగడం సంతోషంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. ఏ రాష్ట్రంలో లేనంతగా క్రీడాకారులకు సీఎం జగన్ ప్రోత్సాహన్ని అందిస్తున్నారన్నారు.క్రీడాకారులకు ఆర్థిక ప్రయోజనాలను కల్పించేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసారన్నారు. రాష్ట్రీయంగా, జాతీయంగా.అంతర్జాతీయంగా రాణిస్తున్న వారికి సీఎం జగన్ ప్రత్యేక నగదు ప్రోత్సహం, ప్రతిభా, విద్యార్హతలను బట్టి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తున్నారన్నారు.,సహాయ మంత్రి రేణుకా సింగ్ సరుటాతో తో కలిసి రాజన్నదొర విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శనివారం సాయంత్రం ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ క్రీడలు ప్రాంంభించారు.ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన గిరిజన విద్యార్థులు పీడిక రాజన్నదొర ,కేంద్ర గిరిజనశాఖా మంత్రిరేణుకా సింగ్ గౌరవం వందనం తెలిపారు.ఆటల ప్రారంభానికి సూచనలు బెలూన్లు ఎగరవేసారు.ఆయా రాష్ట్రాలనుంచి వచ్చిన విద్యార్ధిని,విద్యార్థులు సంప్రదాయక నృత్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.పోటీల ప్రారంభ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ క్రీడాకారులకు సీఎం జగన్ పంపిన శుభాకాంక్షలను చదివి విన్పించారు.కేంద్రమంత్రి రేణుకా సింగ్ సరుటాలు మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల్లో అపార క్రీడా ప్రతిభ దాగివుందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ ఆ ప్రభితను వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటున్నా రన్నారు. అందులో భాగంగా క్రీడా రంగంలో వారిని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఆదివాసీలు ప్రకృతిలో భాగమన్నారు. కృష్ణాతీరం కృష్ణాది ఒడ్డున ఈ పోటీలు జరుగడం శుభ సూచకమన్నారు.ఆకాశమే హద్దుగా ముందుకు సాగాల న్నారు. విజయవాడలో నేడు ప్రారంభమైన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ క్రీడలు 22వ తేది వరకు జరుగుతాయి. విలువిద్య, క్రీడలు, బ్యాడ్మింటిన్, బాక్సింగ్, చదరంగం, జిమ్నాస్టిక్స్, జ్యూడో, షూటింగ్ ,ఈత, టెబుల్ టెన్నిస్, టెన్నిస్, టైక్వాండో, రెజ్లింగ్, యోగా, కబడ్డీ,హాకీ, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, ఖో, ఖో, వాలీబాల్ తదితర పోటీలు ఈ టోర్నమెంట్‌లో ఉంటాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన ఆదివాసి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారు,

ఆయా ఆటలు,క్రీడలు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, ఆంధ్ర లయోలా కళాశాల,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతాయి.కరోనా తరువాత ఇంత భారీ స్థాయిలో జరుగుతున్న ఈ పోటీలకు భారీగా క్రీడాభిమానులు తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను 445, అరుణాచల్ ప్రదేశ్ నుంచి 39,చత్తీస్‌గడ్‌నుంచి 259 దాద్రానగరజ హవేలి నుంచి 43, గుజరాత్‌నుంచి 375 మంది,హిమాచల్ ప్రదేశ్ నుంచి 163 మంది,జార్ఖండ్ నుంచి 162 మంది, మహారాష్ట్ర నుంచి 441 మంది, తమిళనాడు నుంచి 176 మంది,మణిపూర్ నుంచి 91, మిజోరాం నుంచి 159 మంది, ఒడిశా నుంచి 212, రాజస్తాన్ నుంచి 115,సిక్కిం నుంచి 83 మంది, తమిళనాడు నుంచి 176 మంది తెలంగాణా నుంచి 485,త్రిపుర నుంచి 115,ఉత్తర ప్రదేశ్ నుంచి 80 మంది,ఉత్తరాఖాండ్‌నుంచి 150 మంది,పశ్చిమబెంగాల్ నుంచి 68 మంది విద్యార్ధ్దులు ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో పాల్గొంటున్నారు,

# బంగ్లాదేశ్ విముక్తిలో భారత్‌ది పెద్దన్న పాత్ర

- ఆ దేశ చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్ షేక్ అబ్దుల్‌హసన్
- దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ పెరేడ్
- గర్జించిన సుఖోయ్ ఎంకెఐ

అలరించిన సూర్యకిరణ్ సారంగ్, ఆకాశ గంగ విన్యాసాలు

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 17, ప్రభాతవార్త:** భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య రాజకీయ, రక్షణపరంగా బలమైన అనుబంధం ఉందని బంగ్లాదేశ్ చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్ షేక్ అబ్దుల్ హసన్ పేర్కొన్నారు. శనివారం నగర శివారు దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో జరిగిన 210వ గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఒక విదేశీ సైనికాధికారి భారతీయ వాయుసేన గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు హాజరై గౌరవవందనం స్వీకరించడం చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం. శనివారం గ్రాడ్యుయేషన్ పెరేడ్ అట్టహాసంగా జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న 168 మంది యువ అధికారులు జోష్ పెరేడ్‌లో కనిపించింది. వాయుసేనతో పాటుగా ఇండియన్ నేవి నుంచి ఆరురురు, కోస్టగార్డ్‌కు చెందిన తొమ్మిది మంది వియత్నాం ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఓ అధికారి పెరేడ్‌లో పాలుపంచుకున్నారు.పెరేడ్ సందర్భంగా జరిగిన ఆకాశ విన్యాసాలు అబ్బుర పరిచాయి. అంతకుముందు ముఖ్యఅతిధి చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్ బంగ్లాదేశ్ పెరేడ్‌ను పర్యవేక్షించి యువ ఫ్లైయింగ్ అధికారులు నుంచి గౌరవ వందనం అందుకున్నారు.

శిక్షణ పూర్తిచేసిన వారికి వింగ్స్, ఉత్తములుగా నిలిచిన వారికి బహుమతులు అందచేశారు. ఫ్లైయింగ్ ఆఫీసర్ అసుతోష్ నారాయణ్ ఫ్లైయింగ్ విభాగంలో ఉత్తముడిగా నిలిచిన నేపథ్యంలో ఆయన ప్రెసిడెంట్ ఫ్లాగ్‌తోపాటుగా స్వోర్డ్ ఆఫ్ హానర్‌ను అందుకున్నారు. గ్రౌండ్ డ్యూటీనందు ఉత్తముడిగా ఫ్లైయింగ్ ఆఫీసర్ ఆకాన్స్‌కర్ఫ్ నేవిగేషన్ నందు ప్రెసిడెంట్ ఫ్లాగ్‌ను ఫ్లైయింగ్ ఆఫీసర్ షేరల్ మయురేష్‌లు అందుకున్నారు. అనంతరం షేక్ అబ్దుల్ హసన్ మాట్లాడుతూ 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం భారతదేశం నిర్వహించిన పాత్రను ఆయన వివరించారు. బంగ్లాదేశ్ వాయుసేన భారత గడ్డపై ఊపిరి పోసుకుందనే విషయాన్ని మరువరాదన్నారు. ఆసియా ప్రాంతంలో రెండు దేశాలు కీలకమైన పాత్రను పోషిస్తున్నాయని వివరించారు. సంయుక్త సైనిక విన్యాసాలు ద్వారా విశ్వాసాన్ని పెంపొందించుకుంటున్నాయని తెలిపారు. ఒక విదేశీ ఎయిర్ చీఫ్‌ను ముఖ్య అతిధిగా గ్రాడ్యుయేషన్ పరడ్ పర్యవేక్షణకు ఆహ్వానించడం రెండు దేశాలు మైత్రికి నిదర్శ నమని చెప్పారు. ప్రపంచంలో భారతీయ వాయుసేనకు ప్రత్యేకస్థానం ఉందని కొని యాడారు. శిక్షణ పూర్తి చేసిన అధికారులు వాయుసేన గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేసే విధంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు.

**అలరించిన ఆకాశ విన్యాసాలు**

గ్రాడ్యుయేషన్ పెరేడ్ సందర్భంగా నిర్వహించిన ఆకాశ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతీయ వాయుసేనలో అత్యాధుని యుద్ధ విమానాలులో ఒకటిగా ఉన్న సుఖోయ్ ఎంకెఐ ఆకాశ గర్జన అబ్బుర పరిచింది. భారీ విహంగం ఆకాశంలో దూసుకు పోతూ చేసిన విన్యాసాలు అకట్టుకున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత గాంచిన సూర్యకిరణ్ ఎయిరోబెటిక్ టీమ్ మరోసారి తన జాదూను ప్రదర్శించింది. తొమ్మిది సూర్యకిరణ్‌లు సారంగ్ హెలికాప్టర్ ఎయిరోబెటిక్ టీమ్ వివిధ ఆకృతులను నీలాకాశంలో ప్రదర్శించాయి. తమ ఎయిర్‌షో ఆఖరిలో ఆకాశంలో హృదయం ఆకారాన్ని సృష్టించడం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. పదిహేను వేలు అడుగులు ఎత్తు నుంచి ఆకాశ గంగ పారాట్రూపర్లు నిర్దేశిత పెరేడ్‌గ్రౌండ్ వద్ద ల్యాండ్ అవ్వడం హైలెట్‌గా చెప్పుకోవచ్చు పిలాట్ హాక్ విమానాలతోపాటుగా చేతక్ హెలికాప్టర్‌లు ప్రదర్శనలో పాలు పంచుకున్నాయి.



వింగ్స్ ప్రదానం చేస్తున్న బంగ్లాదేశ్ చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్ షేక్‌అబ్దుల్ హసన్

# పైలట్ రోహిత్‌రెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలి

## బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తాం డూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అనర్హుడిగా ప్రకటించాలని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్ చేశారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. 2009 ఎన్నికల అఫిడవిట్‌లో విద్యార్హత ఒకరకంగా 2018 ఎన్నికల అఫిడవిట్‌లో మరో రకంగా చూపించారని ఆరోపించారు. దీనిపై భారత ఎన్నికల సంఘానికి లిఃతపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నామన్నారు. 2009 అఫిడవిట్‌లో రోహిత్‌రెడ్డి స్వీడన్ యూనివర్సిటీలో బిటెక్ ఎంఎస్ చదవినట్లు చూపించారన్నారు. 2018లో ఇంటర్మీడియట్ చదవినట్లు ఎందుకు చూపారో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రజలను, తాండూరు వాసులను ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి మోసం చేశారని రఘునందన్ ఆరోపించారన్నారు. 1200 మంది అమరులైన త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిందనే విషయాన్ని రఘునందన్‌రావు గుర్తు చేశారు. ఇతర పార్టీ నుంచి గెలిచి టిఆర్ఎస్ పార్టీలోకి జంప్ అయిన ఎమ్మెల్యే తెలంగాణ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నందు, సింహయాజులతో ఎప్పటి నుంచి కాంటాక్ట్ ఉన్నారో రోహత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. సర్వన్ పల్లి ప్రాజెక్టు రిసార్టు, మొయిన్‌బాద్‌లో ఉన్న భూములు, ఎంఐఎంతో కలిసి విద్యావికాస్ సమితి పేరుతో రూ.200కోట్లు ఆస్తును కబ్జా చేసే ప్రయత్నాలను రఘునందన్‌రావు ప్రస్తావించారు. వీటికి సంబంధించిన నోటీసులకు కూడా రోహిత్‌రెడ్డి సమధానం చెప్పాల్సి ఉంటుందన్నారు.

# జగిత్యాల ఆర్టీసి డిపో పరిశీలించిన ఎండి సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) జిల్లా కేంద్రం జగిత్యాలలోని కొత్త బస్టాండు, డిపోను ఆ సంస్థ ఎండి సజ్జనార్ పరిశీలించారు. ఆర్టీసీ కార్గో సెంటర్‌ను సందర్శించి కార్యకలపాలను గూర్చి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించి అక్కడ ఉన్న ప్రయాణీకులతో సౌకర్యాలను గూర్చి వివరాలను రాబట్టారు. కండక్టర్లను సైతం పలు వివరాలు, సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయోగాత్మకంగా ఆర్టీసీలో అమలు చేస్తున్న కార్గో, కొరియర్ సేవలు సత్ ఫలితాలు ఇస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా వినూత్న కార్యక్రమాలు, చర్యలను తీసుకుంటామని వెల్లడించారు.

# విద్య ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తోన్న బిజెపి

- కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలి
- ఆలిండియా మహాసభలకు సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు
- ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు విపి సాను

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యను ప్రైవేటీ కరణ చేయడానికి కుట్ర చేస్తోందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జాతీయ అధ్యక్షులు విపి సాను విమర్శించారు. అందులో భాగంగానే జాతీయ విద్యా విధానం- 2020ని రూపొందించారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ పనిచేస్తోందని తెలిపారు. ఈ నెల 13 నుంచి 16 వరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలు జరిగిన నేపథ్యంలో మహాసభల ముగింపు అనంతరం శనివారం ఆయన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశంలో ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, ఉపాధ్యక్షులు తాటికొండ రవి, హైదరాబాద్ నగర కార్యదర్శి అశోక్‌రెడ్డి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. మహాసభల్లో 83 మందితో కేంద్ర కమిటీని, 19 మందితో కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నట్టు విపి సాను తెలిపారు. మహాసభల్లో 36 అంశాలపై చర్చించి తీర్మానాలు చేసినట్టు చెప్పారు. మేధావులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులతో చర్చించి ప్రత్యామ్నాయ విద్యా విధానం ముసాయిదా రూపొందించినట్టు తెలిపారు. ఎన్ఈపీ-2020ని అమలు చేయకుండా ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని అమలు చేయాలని దేశంలో మిలిటెంట్ ఉద్యమాలు చేయాలని మహాసభలో నిర్ణయించినట్టు చెప్పారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కొఠారి కమిషనన సిఫారసుల మేరకు జీడీపీలో 6 శాతం, కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులను విద్యకు కేటాయించాలన్నారు. కానీ మోడీ ప్రభుత్వం మాత్రం జీడీపీలో 2.8 శాతం నిధుల మాత్రమే కేటాయిస్తూ.. కేంద్ర బడ్జెట్‌లో 5 శాతం లోపు బడ్జెట్‌ను విద్యకు కేటాయిస్తోందన్నారు. పాఠశాల విద్యలో డ్రాపౌట్స్ 45 శాతం ఉంటుందన్నారు. అందులో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉంటారని ఆవేదన వ్యక్తం చేశారు.

# నిమ్స్ న్యూరో విభాగంలో రెండు కోట్లతో అత్యాధునిక పరికరాలు



హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త: డయాలసిస్‌రోగులకు సేవలందించే విషయంలో రాష్ట్రం ముందుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు

## ● ప్రారంభించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

అన్నారు. ఈమేరకు శనివారం నిమ్స్ ఆసుపత్రి న్యూరో విభాగంలో రూ.2కోట్లతో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు నిత్య విద్యార్థులేనని కొత్తగా వస్తున్న మార్పులు ,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సి ఉంటుందన్నారు. దేశంలో సింగిల్ యూజ్ ఫిల్టర్ డయాలసిస్ సిస్టమ్‌ను ప్రభుత్వ దవాఖానల్లో అందుబాటులోకి తెచ్చిన మొందటిరాష్ట్రం తెలంగాణ అన్ని చెప్పారు. గతంలో ఇది కార్పొరేట్ హాస్పిటల్లకే పరిమితమైందన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో ఆరోగ్యశ్రీ కింద ఒక్కరూపాయి ఖర్చు పెట్టకుండా పేద ప్రజలకు సింగిల్ యూజ్ ఫిల్టర్ సిస్టం ద్వారా డయాలసిస్ అందిస్తున్నామన్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు 10వేలమందికి డయాలసిస్ చేస్తున్నానమి వెల్లడించారు. డయాలసిస్ చేయించుకునేవారికి బస్‌పాస్, పెన్షన్లు ఉచితంగా మందులు అందిస్తున్నా మన్నారు. ప్రతిఏటా ఆరోగ్యశ్రీకింద రూ.1000కోట్లు, అత్యాధునిక వైద్య పరికరాల కోసం రూ.150కోట్లు మంజూరు చేశామన్నారు. శుద్ధిచేసిన తాగునీరు అందిస్తున్న మొదటిరాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు.

**కెసిఆర్ కిట్ ఎంతో ఉపయోగకరం : ఆసక్తికర ట్వీట్**

రాష్ట్రంలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కేసీఆర్ కిట్ ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు అన్నారు. కేసీఆర్ కిట్‌పై మంత్రి శనివారం ఆసిక్తర ట్వీట్ చేశారు. ఒక మహిళకు ఇచ్చిన కేసీఆర్ కిట్‌ను చూస్తూ బుడతడు తాత.. తాత.. అంటూ ఆడుతున్న చిన్నారి సంబరం చూస్తేత మనస్సు పొందిపొర్లుతుందన్నారు. తల్లికి మేనమామగా, బిడ్డకు తాతయ్యగా కేసీఆర్‌గారు అందించిన కేసీఆర్ కిట్ ఆప్యాయతతో కూడిన సరంక్షణను అందిస్తుందని మంత్రి ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు.



డిజిపి కార్యాలయంలో జరిగిన కేన్సర్ నిర్ధారణ వైద్య శిబిరంలో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది

## డిజిపి కార్యాలయంలో కేన్సర్ నిర్ధారణ వైద్యశిబిరం

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి కార్యాలయంలో శనివారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం ఏర్పాటయ్యింది. ఒమెగా ఆసుపత్రి ఆ ధ్వర్యంలో పోలీసు సిబ్బంది కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో అలసట లేకుండా పనిచేస్తున్న పోలీసులు తమ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పని ఒత్తిళ్లు పోలీసులకు సహజమే అయినా ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని, ఈ విషయంలో ఎంతమాత్రం అశ్రద్ధ వహించరాదని ఆయన సూచించారు. పోలీసులు క్రమం తప్పకు ఒడా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. కాగా ఈ శిబిరంలో ఒమెగా ఆసుపత్రి చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ మోహన్ వంశీతో పాటు ఐదుగు రు సీనియర్ వైద్యులు, 20 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ శిబిరంలో డిజిపి కార్యాలయం, ఇంటెలిజెన్స్ విభాగం, సిఐడి, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్, కమ్యూనికేషన్స్ తదితర విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది 544 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారు. కాగా పరీక్షల అనంతరం ఒమెగా ఆసుపత్రి చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ మోహన్ వంశీ మాట్లాడుతూ పరీక్షల సందర్భంగా ఎవరికైనా క్యాన్సర్ లక్షణాలు వుంటే తదుపరి చికిత్స విషయంలో వారికి సమాచారం అందిస్తామని చెప్పారు.

## వచ్చే నెల కేరళలో ఎమ్మెల్సీ కవిత పర్యటన

### ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** వచ్చే నెల(జనవరి) 2,3 తేదీల్లో టిఆర్ఎస్ నాయకురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేరళలో పర్యటించనున్నారు. కేరళలోని కన్నూరులో జరుగనున్న ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్‌లో ఆమె పాల్గొననున్నారు. ఈ మేరకు ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ ప్రతినిధులు కవితకు ఆహ్వానం పలికారు. జనవర 2వ తేదీ సాయంత్రం జరగనున్న సాంస్కృతిక ఉత్సవాలకు కవిత ముఖ్య అతిథిగా హాజరవుతారు. 3వ తేదీన సంస్కృతిపై జరిగే చర్చలో పాల్గొంటారు. ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ సమావేశాలను జనవరి 1న కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, బీహార్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు పాల్గొంటారు.

## పేజల్ సర్వేక్షణ్ ద్వారా తాగునీటి సర్వే

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పే జల్ సర్వేక్షణ్-2022లో భాగంగా దేశ వ్యాప్తంగా అమృత్ నగరాలతో పాటు హైదరాబాద్‌లో సైతం తాగునీటి సర్వే నిర్వహించారన్నారు. కేంద్ర బృందాలు చేపడుతున్న ఈసర్వే నేపథ్యంలో జలమండలి ప్రధాన కార్యాలయంలో శనివారం ఎండి దానకిశోర్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ జలమండలి ప్రజలకు అందిస్తున్న సేవలను ఆ సర్వే బృందాలని వివరించాలన్నారు. నీటి వినియోగ సేవలు, శుద్ధి చేసిన నీటి పునర్వియోగ సేవలు, నీటి వనరులు, ఆదాయం లేని నీరు, ఉత్తమ అభ్యాసాలు, ఆవిష్కరణలు అనే ఐదు అంశాల్లో సర్వే ఉంటుందన్నారు. ఈ అంశాల్లో జలమండలి సేవలను ఆ బృందానికి వివరించి మంచి స్కోర్ సాధించేలా కృషి చేయాలన్నారు. నీటి సరఫరా, నాణ్యత, పరిణామం, కవరేజ్, మురుగునీరు, సెప్టేజీ నిర్వహణ, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, రీ సైకిల్ పరిధి, నగరంలో నీటి వనరుల సంరక్షణ తదితర విషయాలపై ప్రత్యేక బృందం సర్వే నిర్వహించనుంది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి

### ఐఎఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని అఃల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తూ.. విద్యార్థుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్‌ను ఎగ్గొట్టి కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఉన్నత విద్యా సంస్థలను కేటాయించడం లేదన్నారు. దీనిపై రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు ఏమీ మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులను పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలో చెలగాటం ఆడుతోందని మణికంఠ, లక్ష్మణ్ మండిపడ్డారు. జిల్లాకొక నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ విభజన హామీ చట్టంలో ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు కావస్తున్నా.. కేంద్రం ప్రభుత్వం విభజన హామీ చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్రం గుజరాత్ రాష్ట్రానికి కేటాయింపులు ఎక్కువగా చేస్తూ.. తెలంగాణ రాష్ట్రానికి కేటాయించకుండా కక్ష పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ రూపొందించిన జాతీయ విద్యా విధానం-2020ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-5

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 5 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,232 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4501 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,01,370మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,080మంది కోలుకోగా (99.51శాతం) శనివారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 41కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో నలుగురికి కరోనా పాజిటీవ్ కేసు నమోదైంది.

## పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డితో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నేతల భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులురేవంత్‌రెడ్డిని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నేతలు కలిసారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్రం వైఖరిని పార్లమెంటులో ఎండగట్టాలని నేతలుకోరారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని రావాలని విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున పార్లమెంటులో వర్గీకరణపై ప్రశ్నిస్తామని రేవంత్ హామి ఇచ్చారు.పార్టీ నేతల్లో ఎవరికి అవకాశం వచ్చినా సమావేశాల్ల ఈ అంశాన్ని ప్రస్తావిస్తామన్నారు.

## దేహదారుఢ్య పరీక్షల్లో అపశ్రుతి

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :** పోలీస్ నియామకల్లో భాగంగా కేయూ మైదానంలో నిర్వహిస్తున్న దేహ దారుడ్య పరీక్షల్లో భాగంగా నిర్వహించిన 1600 మీటర్ల పరుగు అనంతరం ఆస్వస్థతకు గురైన అభ్యర్థిని ఎంజీఎంకు పోలీస్ అధికారులు తరలించారు. అభ్యర్థి అస్వస్థతకు గురైనట్లు సమాచారం అందుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఎంజీఎం చేరుకొని అస్వస్థతకు గురైన అభ్యర్థికి అందిస్తున్న చికిత్సను పరిశీలించడంతో పాటు అభ్యర్థి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని అస్వస్థతకు గురైన అభ్యర్థికి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా పోలీస్ కమిషనర్ సూచించారు.



నిరుద్యోగులతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## టైపిస్ట్ పోస్టులు భర్తీ చేయకుంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముట్టడి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** గ్రూప్ 3, 4లలో టైపిస్టు పోస్టులను భర్తీ చేయాలని లేకుంటే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి. ఆర్.కృష్ణయ్య అన్నారు. శనివారం బిసి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు టైపిస్టు నిరుద్యోగులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఇంటర్ నుంచి మొదలుకుని ఒకేషనల్ పాలిటెక్నిక్, ఐటిఐ వంటి వృత్తివిద్యా కోర్సుల పేరుతో టైప్‌రైటింగ్‌కోర్స్‌ను ప్రవేశపెట్టి సర్టిఫికేట్లు జారీచేసిన ప్రభుత్వం గ్రూప్-4 నోటిఫికేషన్‌లో టైపిస్టు పోస్టులు ఎందుకు వేయలేదో చెప్పాలన్నారు. దీనివల్ల ఆ కోర్సులు చేసిన దాదాపు లక్షమంది విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్‌బిటిఈటిలో రిజిస్టర్ అయిన 319 ఇనిస్టిట్యూషన్ల నుంచి టైపింగ్ అండ్ షార్ట్ హ్యాండ్ అర్హత పొంది ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న నిరుద్యోగులు గ్రూప్4 నోటిఫికేషన్లలో టైపింగ్ పోస్టుల లేకపోవడంతో తమను వారి బాధను వెల్లడించారని నిరుద్యగుల యువతకోసం ఎన్నో పోరాటల చేసిన బిసి సంక్షేమసంఘం టైపిస్టు నిరుద్యోగులకు సైతం అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2015లో ఇచ్చిన జీవోనెంబర్ 330 ప్రకారం టైపిస్టు పోస్టులను భర్తీ చేయాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, టైపిస్ట్ నిరుద్యోగులు వీరేశ్, గిరీష్, బిసి సంఘం నాయకులు భూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, మంజుల, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోధికులను ఆదుకోనివాడు మనిషే కాదు

### ● హోంమంత్రి మహమూద్‌అలీ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 17, ప్రభాతవార్త :** వయోధికులు నియమ నిబద్ధ తలతో, మానవత్వం, సేవాతత్పరతతో వారి కుటుంబంతోపాటు సమాజానికి విశేష సేవ లందించిన విజ్ఞానులు, అనుభవజ్ఞులు, యావత్ సమాజానికి గొప్పసంపదని, వారికి ఎంత సేవచేసినా తక్కువేనని, కని, పెంచి, పోషించిన మంచి జీవితాన్నిచ్చిన వయోధిక తల్లిదండ్రులను, వయోధికులను ప్రతీఒక్కరూ ఆదరించి, సేవలందించాలని, వారికి దేవుడు తప్పక మేలుచేస్తాడని, అలాచేయని వాడు మనిషే కాదని హోంమంత్రి మహమూద్‌అలీ అన్నారు. పెద్దలను అన్నివిధాలా గౌరవించి వారి శుభాశీస్సులు అందుకున్నవారు తప్పకుండా అత్యున్నత శిఖరాలకు చేరుకుని పేరుప్రఖ్యాతులు పొందు తారని ఆయన స్పష్టం చేశారు. ఇక వయోధికుల దినోత్సవమంటే స్వాతంత్ర్య దినోత్స వంతో సమానం, ముఖ్య మని ఆనం దోత్సాహాలను వ్యక్తపరి చారు. వయోజనుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వారు ప్రభుత్వానికి అందించిన నివేదన పత్రంలో సమస్యలను, డిమాండ్లను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లి అవన్నీ తప్పకుండా పరిష్కరిస్తానని, కోరినవాటికంటే ఎక్కువే చేస్తామని భరోసానిచ్చారు. రాష్ట్ర వయోధికుల సంఘం (టస్కా), రాష్ట్ర దివ్యాంగుల సాధికారత, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్స్ శాఖ, ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలో వయోధికుల దినోత్సవం, సంస్థ ఆరవ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకొని సీనియర్ సిటిజన్స్ నూతన సంవత్సర డైరీ 2023, పిలుపు మ్యాగజైన్ ఆవిష్కరించారు. 33 జిల్లాల్లో జిల్లాకు ముగ్గురు చొప్పున విశేష సేవలందిస్తున్న సీనియర్ సిటిజన్స్‌కు ఘనంగా సన్మాన కార్యక్రమాలు జరిగాయి. సంస్థ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఆర్.నరసయ్య, పి.నరసింహారావు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహమూద్‌అలీ, విశిష్ట అతిథులుగా సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్సీ, చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, జస్టిస్ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు అంటే చాలా గౌరవమని, వారికి నగరంలో కార్యాలయం, ప్రతిజిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలతో వసతిఏర్పాటు చేయడంతోపాటు వారి డిమాండ్లు నెర వేర్చడం, సమస్యలను పరిష్కరించడం, కోర్కెలు తీర్చడంలో తనవంత సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీనిచ్చారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల మంది వయోధికు లున్నారని, అన్ని కులాలు, వర్గాల వారికి ఆత్మగౌరవంగా బతికేందుకు ఉచితంగా కల్పిస్తున్న కనీసం ఒక ఎకరం భూమి, ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కోటి రూపాయల నిధులను, ప్రతీ మున్సిపాలిటీల్లో డే కేర్ సెంటర్లను, రాయితీలతో ఆర్టీసిలో బస్‌పాస్, ఉచిత వైద్యసహాయానికై హెల్త్‌కార్డులతో పాటు ముఖ్యంగా శాసనసభ, శాసనమండలిలో ఒక్కో సీటు కేటాయించడం తదితర డిమాండ్లతో మంత్రులకు వినతిపత్రం సమర్పిం చారు. సుధాకర్‌రెడ్డి రాష్ట్ర జనాభాలో 11 శాతమున్న సీనియర్ సిటిజన్లకు బడ్జెట్‌లో అరకొర నిధుల కేటా యింపు, అవీ సక్రమంగా వినియో గించకపోవడం, తగిన ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరమని, ముఖ్యమంత్రి కెసిఆర్‌తో చర్చించి వీరికి న్యాయం జరిగే తోడ్పడతానని స్పష్టం చేశారు. జస్టిస్ చంద్రకుమార్ సీనియర్ సిటిజన్లకు ముఖ్యంగా వైద్యసదుపాయాలు అందించి ఆరోగ్యవంతులుగా ఉంచగలిగితే వారు తమకుతామే సుఖజీవితాన్ని గడిపే అవకాశముంటుందని, వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తప్పక అందిస్తూ వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న సదుపా యాల గురించి వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కలిగించాలని ప్రభుత్వాన్ని కోరా రు. వారికి అన్నివేళలా అందుబాటులో వుంటూ వారి సమస్యలకు ఉచిత న్యాయసలహాలు అందిస్తానని వాగ్దానం చేశారు. చివరిగా మంత్రుల చేతులమీదుగా విశిష్ట సేవలందించిన సీనియర్ సిటిజన్లను ఘనంగా సత్కరించారు.



జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభిస్తున్న మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి తదితరులు

## పీపుల్ పర్సెప్షన్ సర్వేలో హైదరాబాద్‌ను ముందంజలో ఉంచాలి

### మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** నగరంలో ఈజీ ఆఫ్ లివింగ్ కోసం పీపుల్స్ పర్సెప్షన్-2022లో పాల్గొని హైదరాబాద్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రజలను కోరారు. హైదరాబాద్ నగర నివాసితులకు జిహెచ్ఎంసి అందిస్తున్న మౌలిక సదుపాయాలపై సేవలపై కేంద్ర పట్టణ, హౌజింగ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 10లక్షల జనాభా ఉన్న పట్టణాల నుంచి నవంబరు 9వ తేది నుంచి డిసెంబరు 23వ వరకు నిర్వహించే ఈజీ ఆఫ్ లివింగ్ కోసం చేపట్టే పీపుల్స్ పర్సెప్షన్ సర్వే-2022 నిర్వహిస్తున్న నేపథ్యంలో నగర నివాసితులను మన హైదరాబాద్ నగరానినన అగ్రగామిగా ఉండే విధంగా సర్వేలో అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలన్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి, హౌజింగ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క అంశంపై ప్రజల నుంచి ప్రభుత్వం అందిస్తున్న సేవలపై సర్వే సేకరిస్తుందన్నారు. ఈనేపథ్యంలో ఈజీ ఆఫ్ లివింగ్ కోసం చేపట్టే పీపుల్స్ పర్సెప్షన్ సర్వేలో నగరాలలో ఇంటి అద్దె, వైద్యం, ప్రజా రవాణతో పాటు రిక్రియేషన్ అంశాల గురించి 17 ప్రశ్నలపై తమ అభిప్రాయాన్ని తెలియజేయాలన్నారు. ఈ సర్వేలో పాల్గొనేవారు †https//eol/2022.org గానీ క్యూర్ ఆర్ కోడ్ వినియోగించుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసిన తరువాత హైదరాబాద్ నగర యుఎల్‌బి కోడ్ 800935ని సైతం ఎంపిక చేయాలన్నారు. నిర్దేశించిన 17 ప్రశ్నలపై మంచి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తే దేశంలో హైదరాబాద్ అగ్రగామిగా నిలిచి అవార్డు పొందుతుందన్నారు.

## వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటరు పెట్టాలి

### వ్యవసాయానికి వాడుతున్న కరెంట్ లెక్కలు తీయాలి
### తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్ శ్రీరంగరావు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగానికి వినియోగిస్తున్న విద్యుత్‌కు సంబంధించిన లెక్కలు తీయాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్ శ్రీరంగరావు స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్లు, ఫీడర్ల వద్ద మీటర్లు పెట్టాలని సూచించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నందున రైతాంగం పొదుపుగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 13 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉండగా ఇప్పుడు వాటి సంఖ్య 25 లక్షలకు చేరిందని చెప్పారు. ఇదే సమయంలో లక్షకు పైగా అనధికారిక వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ అనధికార కనెక్షన్లను రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత డిస్కంలపై ఉందని తెలియచేశారు.

కాగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల నుండి భారీగా బకాయిలు ఉన్నాయని వివరించారు. 8 ప్రభుత్వ శాఖల నుండి విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలకు 20,841 కోట్ల రూపాయల మేర బకాయిలు ఉన్నాయని ఆయన వెల్లడించారు.

ఒక్క నీటి పారుదల శాఖ నుంచే 9,268 కోట్ల రూపాయలు బకాయి ఉందని పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకాలకు భారీగా విద్యుత్‌ను వినియోగిస్తున్నారని, ప్రభుత్వం ఈక్విటీ ద్వారా రూ.7,961 కోట్లు అందించిందని పేర్కొన్నారు. మరోపక్క రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. అన్ని కేటగిరీలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలను బలోపేతం, మెరుగుపరిచే బాధ్యత వినియోగదారులపై కూడా ఉందని తేల్చిచెప్పారు. విద్యుత్ పంపిణీ సంస్థలు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లావాదేవీలు, ఆదాయ, వ్యయాలు, నిర్వహణ తదితర వాటిపై ఇటీవల సమర్పించిన ప్రతిపాదనల్లో కరెంటు చార్జీలు పెంచాలని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు.

## జికె వైర్స్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

### ● రూ.20 లక్షల వరకు ఆస్తి నష్టం

**చిన్నశంకరంపేట, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తూ పరిశ్రమలో మంటలు వాపించి ఆస్తినష్టం వాటిల్లిన సంఘటన చిన్నశంకరంపేట పట్టణంలో శనివారం జరిగింది. స్థానికులు, పరిశ్రమలో పనిచేసే సిబ్బంది తెలిపిన వివరాలు.. పట్టణ కేంద్రంలోని జీకే వైర్స్ పరిశ్రమలో వివిధ గ్రామాలకు చెందిన కార్మికులు రోజూ పనికి వెళ్తుంటారు పరిశ్రమలో అట్టపెట్టెలు భద్రపరిచే గది నుండి ఒక్కసారిగా మంటలు వ్యాప్తించడంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. మంటలు నిమిషాల వ్యవధిలో వ్యాప్తి చెందడంతో చుట్టూ ఉన్న పరిశ్రమలో పనిచేసే కార్మికులు, చిన్నశంకరంపేట, రుద్రారం గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి అక్కడికి చేరుకున్నారు. పరిశ్రమలో ఎం జరుగుతుందో తెలియక కార్మికుల కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారు. విద్యుత్తు తీగల షాట్‌సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని యజమాన్యం తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో రామాయంపేట, మెదక్, గజ్వేల్, కామారెడ్డి నుండి ఫైర్ ఇంజన్లు చేరుకోని నాలుగు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తిసుకోచ్చారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో అందరు ఊపిరి పిల్చుకున్నారు.



జికె వైర్ పరిశ్రమలో మంటలను అదుపులోకి తిసుకోస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**రూ.15 లక్షల వరకు ఆస్తి నష్టం**

పరిశ్రమలో తయారు చేసిన మొలలను తరలించడానికి ఉపయోగించే అట్టపెట్టలు అగ్నికి ఆహుతి ఆయ్యాయి. ప్రమాదంలో సుమారు రూ.15లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని పరిశ్రమ యజమాని ఘన్‌శ్యామ్‌దాస్ తెలిపారు.

## కానిస్టేబుల్, ఎస్ఐ పరీక్ష పత్రాల్లో గందరగోళం

### హైకోర్టు తీర్పు మేరకు ఏడు ప్రశ్నలను తొలగించండి
### సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ నినాదం, నీళ్లు, నిధులు, నియామకాలు, తెలంగాణ వస్తే లక్షలాది ఉద్యోగాలు వస్తాయని మీరు, మీ పార్టీ నాయకులు ఆశ చూపించారు. కానీ గద్దెనెక్కి మీరు అన్ని మరిచిపోయి వారి నోట్లో మట్టికొట్టారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో తీవ్ర నిరాశ మిగిల్చారన్నారు. పోలీసు విభాగంలో ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కోసం గత ఆగస్టులో ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించారు. కొలువుల వస్తారని ఆశించిన యువతకు ఈ పరీక్ష తీవ్ర ఆవేదనను మిగిల్చిందిందన్నారు. ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ విధానాన్ని చూస్తే చాలు కొలువుల భర్తీలో మీ ప్రభుత్వం చితశుద్ధి ఎంతో తెలుస్తుందన్నారు. ప్రిలిమినరీ రాత పరీక్షలో పోలీసుల్లో కానిస్టేబుల్ ఎస్ఐ రెండుప్రశ్నాపత్రాల్లో చెరో ఏడు మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు సంబంధించిన అభ్యర్థులలో గందరగోళం నెలకొందన్నారు. ఈ ఏడు ప్రశ్నలకు ఒకటి కంటే ఎక్కువ సమాధానాలు ఉన్నాయన్నారు. ఈ ప్రశ్నలకు సంబందించి కొందరికి మార్కులిచ్చారని, అసలు సమాధానం ఇవ్వని వారికి సైతం మార్కులు కేటాయించారన్నారు. కానీ కొందరు అభ్యర్థులకు మాత్రం మార్కులు ఇవ్వలేదన్నారు. ఈ విషయాన్ని అభ్యర్థులు తెలంగాణ స్టేట్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు దృష్టికి తీసుకువెళ్లారు. అయినా ఎటువంటి స్పందన లేకుండానే మెరిట్ జాబితాను రూపొందించి ఫిజికల్ టెస్టులు నిర్వహిస్తున్నారన్నారు.

ఈ నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని అన్నారు. దీనిపై హైకోర్టు డిసెంబరు 9న తీర్పు నిచ్చిందన్నారు. అభ్యర్థులు పేర్కొన్న ఏడు ప్రశ్నలకు తొలగించాలని ఆదేశించిందన్నారు. ఆ మేరకు అర్హత సాధించిన వారికి ఫిజికల్ ఈవెంట్లలో పాల్గొనే అవకాశమివ్వాలని కోరింది. అయినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. టిఎస్ఎల్పీఆర్బా హెల్ప్‌డెస్‌కు ఫోన్ చేస్తే తీర్పు కాపి మాకు అందలేదని సమాధానం వస్తుందన్నారు. దీంతో వేలాది మంది అభ్యర్థులు మనోవేదనకు గురౌవుతున్నారన్నారు. హైకోర్టు తీర్పును అమలు చేస్తే దాదాపు 50-60వేల మంది అభ్యర్థులకు ఫిజికల్ టెస్టులకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. అభ్యర్థులు తమ ఆవేదనను ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్, డిజిపిలకు విన్నవించుకున్న సమాధానం లేదని, సంబంధిత శాఖను చూసే హోంమంత్రి ఉన్నాడా లేదా తెలియదన్నారు. మీరు ఇవేవి పట్టన్నట్లు బిఆర్ఎస్ అంటూ దేశమంతా తిరుగుతుంటారన్నారు.పాలన ఈ విధంగా ఉంటే ఉద్యోగార్థుల సమస్యను తీర్చేదేవరని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశించిన ప్రిలిమినరీ పరీక్షలో ఏడు ప్రశ్నలకు తొలగించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తున్నారు. అదేవిధంగా ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఎంపిక కోసం నిర్వహించే ఫిజికల్ ఈవెంట్‌లలో మూడింటికి మూడు ఈవెంట్‌లలో అర్హత సాధించిన వారికి ఏఆర్, టిఎస్ఎస్పీ కేటగిరి పోస్టుల భర్తీలో అవకాశం కల్పించాలి అన్నారు. అదేవిధంగా ఫిజికల్ ఈవెంట్‌లలో మూడింటిలో రన్నింగ్‌లో అర్హత సాధించి మిగితా రెండింటిలో ఏదో ఒక దాంట్లో క్వాలిఫై అయిన వారిని సివిల్ పోస్టుల కోసం పరిగణలోకి తీసుకోవాలని సిఎంక ఎసిఆర్‌కు రాసిన లేఖలో కోరారు.



## అంధుల టి20 క్రికెట్ విజేత టీమిండియా!

**బెంగళూరు, డిసెంబరు 17:** అంధుల క్రికెట్‌లో భారత్ జట్టు హ్యాట్రిక్ కప్పు కొట్టేసింది. తొలిసారిగా 2012లో అంధుల టి20 ప్రపంచకప్ టోర్నీనిర్వహించారు. తర్వాత ఐదేళ్లకు 2017లో ఈ టోర్నీని నిర్వహించారు. తాజాగా ఈ ఏడాది నిర్వహించిన అంధుల టి20 ప్రపంచకప్ టోర్నీలో మూడోసారి కూడా టీమిండియా టైటిల్ గెలిచింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై భారత జట్టు 120 పరుగులతేడాతో ఓడించింది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ అజయ్‌కుమార్‌రెడ్డి మరో ఆలోచనలేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. జట్టునిర్ణీత20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 277 పరుగులుచేసింది. ఆదిలోనే రెండు వికెట్లుకోల్పోయినా భారీ స్కోరు చేసింది. డి వెంకటేశ్వరరావు 10 పరుగులుచేసి వెనుదిరిగాడు. లలిత్‌మీనా డకౌట్ అయ్యాడు. 29 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత జట్టునుసునీల్‌రమేష్, కెప్టెన్ అజయ్‌కుమార్‌రెడ్డిలు ఆదుకున్నారు. మూడో వికెట్ రికార్డుస్థాయిలో 248 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ఈ క్రమంలో ఇద్దరూ సెంచరీలుచేసి నాటౌట్‌గా నిలిచారు. సునీల్‌రమేష్ 63బంతుల్లో 136 పరుగులు చేయగా కెప్టెన్ అజయ్‌కుమార్‌రెడ్డి 50 బంతుల్లో 100 పరుగులుచేసాడు. ఎక్స్‌ట్రాలరూపంలో 31 పరుగులు అదనంగా లభించాయి. 278 పరుగుల టార్గెట్‌తో బరిలో దిగిన బంగ్లాదేశ్‌జట్టు నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లనష్టానికి 157 పరుగులే చేసింది. జట్టులో సల్మాన్ 66 బంతుల్లో 77 పరుగులుచేసాడు. సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాను భారత్‌జట్టు 207 పరుగుల భారీతేడాతో ఓడించింది. ఫైనల్లో బంగ్లాను 120 పరుగులతేడాతో ఓడించింది.

# నాలుగు వికెట్లు తీస్తే భారత్‌దే విక్టరీ



### తొలిటెస్టులో తడబడుతున్న బంగ్లా

**ఛతోగ్రామ్:** భారత్ బంగ్లాదేశ్‌లమధ్య జరుగుతున్న తొలిటెస్టు నాలుగోరోజు ఆటముగిసింది. టీమిండియా నిర్దేశించిన 513 పరుగుల లక్ష్యఛేదనలో బంగ్లా నాలుగో రోజు ఆట ముగిసేసరికి 102 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 272 పరుగులుచేసింది. చివరిరోజు ఆదివారం బంగ్లా విజయానికి ఇంకా 241 పరుగుల అవసరం కాగా భారత్‌మరో నాలుగు వికెట్లు తీస్తే విజయం సాధిస్తుంది. ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 40 పరుగులు, మెహిదీ హసన్‌మిరాజ్ తొమ్మిదిపరుగులతో ఉన్నారు. తొలిటెస్టుమ్యాచ్ ఆడుతున్న బంగ్లా ఓపెనర్ జకీర్‌హసన్ 100 పరుగులుచేసి తొలిసెంచరీకొట్టాడు. మరో ఓపెనర్ నజ్ముల్ షాంటో 67తో కలిసి తొలివికెట్‌కు 124పరుగులు జోడించారు. అయితే భారత బౌలర్లు స్వల్ప వ్యవధిలో నజ్ముల్‌తోపాటు యాసిర్ అలీ ఐదు వికెట్లు నష్టపోయారు. కాసేపు లిటన్‌దాస్ 19, ముష్ఫికర్ 23 ఆదుకునే ప్రయత్నం చేసినా టీమిండియా బౌలర్లదెబ్బకు పెవిలియన్‌కు చేరారు. నరుల్‌హసన్‌మూడు పరుగులకే ఘోరంగా విఫలం అయ్యాడు. భారత బౌలర్లలో అక్షర్‌పటేల్ మూడు, ఉమేష్, కుల్దీప్, అశ్విన్‌లు తలోవికెట్‌తీశారు. తొలిటెస్టులో భారత్ విజయానికి చేరువయింది. నాలుగు వికెట్లు తీస్తే టీమిండియాదే గెలుపు. శనివారం 14 ఓవర్ల ఆట మిగిలి ఉంది. స్వల్పవ్యవధిలో ముష్ఫికర్ రహీమ్ 23తోపాటు నురుల్‌హసన్‌లు పెవిలియన్‌కు చేరడంతో బంగ్లాదేశ్ 88 ఓవర్లు ముగిసేసరికి ఆరువికెట్లనష్టానికి 238 పరుగులుచేసింది. ఇంకా 275 పరుగులు సాధించాల్సి ఉంది. అందుకే భారత్‌కు విజయావకాశాలుపెరిగాయి.

# ఐపిఎల్ అన్‌సోల్డ్ హీరోలకు పాక్‌లో డిమాండ్!




**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత క్యాష్‌రిచ్‌లీగ్ అయిన ఐపిఎల్‌లో ఎవరూ వద్దనుకున్న ఆటగాళ్లు పిఎస్‌ఎల్‌లో హాట్‌కేకుల్లా అమ్ముడుపోతున్నారు. గత ఏడాది ఐపిఎల్ వేలంలో అమ్ముడుపోని ఆటగాళ్లు పిఎస్‌ఎల్‌లో మాట్‌కేకుల్లా అమ్ముడుపోయారు. వయసు మీదపడుతున్నా తనలో పదును తగ్గలేదని నిరూపిస్తున్న స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్‌ప్రస్తుతం ఆతని వయసు 43 సంవత్సరాలు గత ఏడాది ఐపిఎల్‌వేలంలో తాహిర్‌ను ఎవరూ కొనుగోలు చేయలేదు. సాధారణంగా సీనియర్లను కొనుగోలుచేసే చెన్నై కూడా ఆసక్తి చూపించలేదు. అయితే పిఎస్‌ఎల్‌లోమాత్రం ఆతడిని కరాచీ కింగ్స్ ప్లాటినం కేటగిరీలో తీసుకుంది. ఈ జట్టులో షోయబ్‌మాలిక్, హైదర్ అలీ, ఇమాద్ వాసిం తదితరులతో కలిసి తాహిర్ ఆడుతున్నాడు.ఐర్లాండ్ లెఫ్ట్‌హ్యాండ్ పేసర్ జోష్ లిటిల్‌ను కూడా ఐపిఎల్‌లో గత ఏడాది అన్‌సోల్డ్ హీరోగానే మిగిలాడు. అయితే 2023 పిఎస్‌ల్ డ్రాఫ్ట్‌లోమాత్రం ఆతడిని ప్లాటినం విభాగంలో ముల్తాన్ సుల్తాన్స్‌జట్టు తీసుకుంది. ఇదే విభాగంలో దక్షిణాఫ్రికా స్టార్ డేవిడ్‌మిల్లర్‌ను కూడా ఈజట్టు తీసుకుంది. ఐపిఎల్‌లో ఎవరూ కొనుగోలు చేయకపోయినా చెన్నై జట్టులో జోష్ లిటిల్‌నెట్‌బౌలర్‌గా సేవలందించాడు. టి20 ప్రపంచకప్‌లో కూడా రాణించడంతో ఐపిఎల్‌మినీ వేలంలో మంచి ధర లభించే చాన్స్‌ఉంది. టి20 క్రికెట్‌లో జేమ్స్ విన్స్ రాణిస్తున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్‌పై ఐపిఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తిచూపించలేదు. అయితే పిఎస్‌ఎల్‌లో మాత్రం మంచి డిమాండ్ ఉంది. కరాచీ కింగ్స్‌జట్టు ఆతడిని డైమండ్ కేటగిరీలో తీసుకుంది. జేమ్స్‌ఫుల్లర్‌ను కూడా ఇదేవిభాగంలో జట్టులోకి తీసుకుంది. ఆఫ్ఘనిస్తాన్ లెగ్‌స్పిన్నర్ ముజీబుర్ రెహ్మాన్ అంతకు ముందు ఐపిఎల్‌లో ఆడాడు. పంజాబ్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లతరపున పర్వాలేదనిపించాడు.
అయితే 2022మెగావేలంలో ఆతడిని ఎవరూకొనుగోలుచేయలేదు. పిఎస్‌ఎల్‌లో మాత్రం పెషావర్ జల్మీజట్టు ఆతడిని డైమండ్ కేటగిరీలో తీసుకుంది. జట్టులో బాబర్ ఆజమ్ వాహబ్ రియాజ్‌వంటి పాక్‌స్టార్లుకూడా ఉన్నారు. రహ్మానుల్లా గుర్బాజ్‌నుకూడా ఐపిఎల్‌లో ఎవరూ కొనుగోలు చేయలేదు. చివరిక్షణంలో గుజరాత్ టైటాన్స్ గుర్బాజ్‌నుతీసుకుంది. ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. బెంచ్‌కే పరిమితం అయ్యాడు. టి20 వరల్డ్‌కప్‌లో పర్వాలేదనిపించాడు. పిఎస్‌ఎల్ డ్రాఫ్ట్‌లో ఆతడిని ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు ప్లాటినం కేటగిరీలో తీసుకుంది.



## ఫైనల్స్‌కు ముందు ఫ్రాన్స్‌కు భారీ షాక్

### వైరల్ ఫ్లూతో మరో ముగ్గురు ఆటగాళ్లు దూరం

**దోహా:** ఖతార్‌లో జరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ ఫైనల్స్‌కు చేరేముందు ఫ్రాన్స్‌కు షాక్‌మీద షాక్‌లు తగులుతున్నాయి. సెమీఫైనల్‌కు ముందే కొందరు ఆటగాళ్లు అనారోగ్యంతో జట్టుకు దూరం అయ్యారు. ఇపుడు అర్జంటీనాతో ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్ ఆడేందుకు ముందే జట్టులోని మరో ముగ్గురు అనారోగ్యం పాలయ్యారు. దీనితో ఆ జట్టు అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఫ్రాన్స్ ఆటగాళ్లలో రఫేల్ వారానే, ఇబ్రహీం కొనాటే, కింగ్స్‌లీ కొమన్‌ముగ్గురిలో వైరల్‌ఫ్లూ లక్షణాలు కనిపించాయి. దీనితో వాళ్లుప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. వైరల్‌ఫీవర్ లక్షణాలతో కోమన్ ఇప్పటికే ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదని ఫ్రెంచ్‌ఫుట్‌బాల్ ఫెడరేషన్ వెల్లడించింది. మొరాకోతో ఫ్రాన్స్ ఆడిన సెమీఫైనల్‌లోకూడా కోమన్‌ను సబ్‌స్టిట్యూట్‌గా పంపాలని మేనేజర్ డిడియర్ డెస్‌ఛాంప్స్ అనుకున్నాడు. కానీ ఈ సబ్‌స్టిట్యూషన్‌ను ఉపయోగించుకోలేదు. అయితే వరానే కొనాటేల ఆనారోగ్యం మాత్రం డెస్‌ఛాంప్స్‌కు తలనొప్పిగా మారింది. వీళ్లిద్దరూ ఫ్రాన్స్ మిడ్‌ఫీల్డ్‌లో కీలకమైన ఆటగాళ్లు. మరో ప్లేయర్ డాయట్ ఉపామెకానో కూడా అనారోగ్యంతో జట్టుకు దూరం కావడంతో సెమీఫైనల్‌లో ఆతనిస్థానంలో కొనాటే రంగంలోకి దిగి అద్భుతంగా రాణించాడు. అంతకుముందే ఫ్రాన్స్ మిడ్‌ఫీల్డ్‌లో కీలకమైన ఆటగాడు ఆడ్రియన్ రాబియాట్‌కూడా అనారోగ్యంతో జట్టుకుదూరం అయ్యాడు. దీనిపై ఫ్రాన్స్ ఫార్వార్డ్ రాండల్ కోలోలోమోనీ మాట్లాడుత జట్టు ఆటగాళ్ల మధ్య ఫ్లూ వంటి వ్యాధి వ్యాపిస్తున్నట్లు తెలుస్తోందన్నాడు. కీలకమైన ఆటగాళ్ల అనారోగ్యం పాలుకావడంతో ఫ్రాన్స్ విజయావకాశాలపై ప్రభావంచూపిస్తోంది. అర్జంటీనావంటి బలమైనజట్టుతో ఫైనల్స్‌కుముందు ఫ్రాన్స్‌కు ఈ సమస్య పెద్ద భూతంలా కనిపిస్తోంది.

## భారత్‌నుంచి తరలిపోనున్న వన్డేప్రపంచకప్?

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ 2023 వచ్చే ఏడాది అక్టోబరు నవంబరుమధ్య జరగాల్సి ఉంది. ఈ మెగా టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. మ్యాచ్‌లను ప్రత్యక్షంగాచూసే అవకాశం లభిస్తోందని ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేస్తుంటే ఐసిసి మాత్రం వన్డేప్రపంచకప్ ఆతిథ్యం భారత్‌నుంచి తప్పిస్తోందని తెలుస్తోంది. భారత ప్రభుత్వానికి పన్నులచెల్లింపు విషయమై ఇందుకు కారణమని తెలుస్తోంది. భారత ప్రభుత్వంనుంచి ఈ టోర్నీకి పన్ను మినహాయింపు పొందాలని ఐసిసిసి భారత్‌లోని బిసిసిఐని కోరింది. టోర్నీకి ఆతిథ్యం ఇచ్చేదేశాలు ఆదేశ ప్రభుత్వంనుంచి పన్ను మినహాయింపులు పొందాలనిగతంలో ఐసిసి నిర్ణయం తీసుకుంది. పన్ను చెల్లింపుల్లో తాము ఏమీ చేయలేమని, అవసరమైతే టోర్నమెంట్‌ను భారత్‌లోకాకుండా ఇతరత్రా నిర్వహించుకోవచ్చని ఐసిసికి బిసిసిఐ తెలియజేసిందని వినిపిస్తోంది. 2016 టి20 ప్రపంచకప్ భారత్‌లోజరిగింది. అప్పుడుకూడా భారత ప్రభుత్వం ఐసిసికి పన్ను మినహాయింపులివ్వడానికి తిరస్కరించింది. భారత్‌లో చివరిగా వన్డేప్రపంచకప్ 2011లో జరిగింది. ధోనీ సారథ్యంలోని టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. ఈ వివాదం సత్వరమే పరిష్కారం జరిగితే భారత్‌లోనే ప్రపంచకప్ జరుగుతుంది. లేదంటే వన్డే వరల్డ్‌కప్‌టోర్నీ మరోచోటికి తరలింపు తప్పదు.



## గోల్‌కీపర్‌పై మెటల్‌బకెట్‌తో దాడి

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఎలీగ్ మెన్‌సాకర్‌లీగ్‌లో అపశృతి దొర్లింది. లీగ్‌లోభాగంగా మెల్‌బోర్న్‌సిటీ, మెల్‌బోర్న్ విక్టరీ జట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో ఘర్షణ జరిరింది. గ్రౌండ్‌లోకి చొచ్చుకొచ్చిన అభిమానులు మెల్‌బోర్న్‌సిటీ గోల్‌కీపర్ టామ్ గ్లోవర్‌పై బకెట్‌తో దాడికి పాల్పడారు. దానితో టామ్‌గ్లోవర్‌తలనుంచి రక్తం కారింది. నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దుచేయాల్సివచ్చింది. మ్యాచ్ 1:0తో మెల్‌బోర్న్‌సిటీ ఆధిక్యంలో ఉన్న దశలో ఈ ఘటన జరిగింది. 20 నిమిషాల్లోనే మెల్‌బోర్న్‌సిటీ గోల్‌చేయడంతో ప్రత్యర్థిజట్టు ఫాన్స్‌కు నచ్చలేదు. గోల్‌కీపర్ టామ్‌గ్లోవర్ తొండిగా ఆడుతున్నాడంటూ మొదటినుంచి అరుస్తూవచ్చారు. ఇంతలో గోల్ నమోదుకావడంతో మెల్‌బోర్న్ విక్టర్స్ అభిమానుల్లో ఆగ్రహావేశాలు చెలరేగాయి. రిఫరీ అడ్డుకుంటున్నా తోసి మెటల్ బకెట్‌తో గోల్‌కీపర్ టామ్‌గ్లోవర్‌పై దాడిచేసారు. తలకు గట్టిగా తగలడంతో రక్తం కారింది. వెంటనే అప్పటికప్పుడు మ్యాచ్‌ను రద్దుచేసి గోల్‌కీపర్‌ను ఆసుపత్రికి తరలించారు. గోల్‌కీపర్‌పై దాడిని ఫుట్‌బాల్ ఆస్ట్రేలియా తీవ్రంగా ఖండించింది. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# వాణిజ్యం

## టెక్ కంపెనీల్లో పెట్టుబడులపై ఇన్వెస్టర్ల మీనమేషాలు!

**ముంబై, డిసెంబరు 17:** ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నది ముఖ్యంగా ఐటి రంగమనే చెప్పుకోవాలి. ఈ రంగంలోని చాలా కంపెనీలు భారీ పతనాన్ని చూస్తున్నాయి. ఉద్యోగుల కోత, రాజీనామాల నుంచి ఆదాయం పడిపోవడం వరకు అనేక కష్టాలు ఒక్కసారిగా చుట్టుముట్టాయి. అయితే ఈ ట్రెండ్ ఎంతకాలం ఉంటుంది, టెక్ కంపెనీల భవితవ్యం ఏమిటీ అనేది ఇప్పుడు ఇన్వెస్టర్ల ముందున్న ప్రశ్న. ఇలాంటి గందరగోళం మధ్య దేశంలోని ప్రముఖ టెక్ కంపెనీలైన విప్రో, ఇన్ఫోసిస్, టిసిఎస్ కూడా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. విప్రో కంపెనీ షేర్లు గత సంవత్సరం డిసెంబర్ 3న రూ.715.20 వద్ద ఉండగా, వాటి విలువ ఈ సంవత్సరంలో దాదాపు 45 శాతం పడిపోయింది. దీంతో ప్రస్తుతం స్టాక్‌ధర దాదాపుగా రూ.394.95 వద్ద ఉంది. అలాగే టిసిఎస్ షేర్ 11.45శాతం, ఇన్ఫోసిస్ షేరు ధర 18.19శాతం మేర క్షీణించి ఇన్వెస్టర్లకు ఆందోళన కలిగిస్తున్నాయి. టెక్ షేర్లకు అంతర్జాతీయ రాజకీయ గ్రహణం పట్టిందని చెప్పుకోవాలి. దీని కారణంగా ఏర్పడిన ద్రవ్యోల్బణంతో అమెరికా, యూరప్ మార్కెట్లు మాంద్యం బారిపడ్డాయి. ఇది భారత్‌తో పాటు అనేక వర్ధమాన దేశాల అభివృద్ధిని, ఆదాయాలను ప్రభావితం చేసింది. ప్రాజెక్టులు తగ్గడం, అధిక అట్రిషన్ కారణంగా మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడులు కంపెనీలకు అధిక భారాన్ని మోపుతున్నాయి. ఇది నేరుగా కంపెనీల ఆదాయంపై ప్రభావాన్ని చూపుతోంది. మరీ ముఖ్యంగా అమెరికా, యూరప్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత సంవత్సరం ఐటి ఇండెక్స్ చాలా పేలవమైన పనితీరును కనబరిచింది. బిఎస్‌ఇ ఐటి ఇండెక్స్ 22.58శాతం, నిఫ్టీ ఐటి ఇండెక్స్ 24.54శాతం తగ్గడం దాని పనితీరుకు అద్దం పడుతోందని నిపుణులు అంటున్నారు. అయితే ఇలాంటి సమయంలో ఐటి రంగంలోని షేర్లపై అసలు పెట్టుబడులు పెట్టాలా?వద్దా? అనే గందరగోళంలో రిటైల్ ఇన్వెస్టర్లు ఉన్నారు. కానీ చాలా మంది మాత్రం మాంద్యం కారణంగా పడిపోయిన ఐటి షేర్లను తక్కువ ధరలకు కొనుగోలుచేయడంపై నిశితంగా పరిశీలిస్తున్నారు. డాలరుతో మారకంలో రూపాయి విలువ పడిపోవడం ఐటి రంగానికి కొంత ఆర్థికంగా ఆదాయాన్ని పెంచుతోంది. ప్రస్తుతం పరిస్థితులు ఆందోళనకర స్థాయిలకు పడిపోలేదు కాబట్టి దేశీయ ఐటి స్టాక్స్ తిరిగి పుంజుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. అయితే విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ కంపెనీలు మంచి పోర్ట్‌ఫోలియో స్టాక్స్ కావడంతో నూతన సంవత్సరం ఇవి తిరిగి గాడినపడవచ్చని ప్రాథమికంగా మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇన్ఫోసిస్‌కు రూ.1,750 టార్గెట్ ధర, టిసిఎస్‌కు రూ.4,650-5,050వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



## సిఎన్‌జి ధర మరోసారి పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** దేశ వ్యాప్తంగా కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సిఎన్‌జి) ధరలను పెంచుతున్నట్లు ఇంద్రప్రస్త గ్యాస్ లిమిటెడ్ పేర్కొంది. పెరిగిన ఈ ధరలు శనివారం నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించింది. పెరిగిన ఇన్‌పుట్ ఖర్చులను భరీ చేయడానికి ఈ ధరల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు ఇంద్రప్రస్త గ్యాస్ లిమిటెడ్ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. దీంతో ఢిల్లీకి కేజి సిఎన్‌జి ధర రూ.78.61 నుంచి రూ.79.56కి చేరింది. రెండు నెలల తర్వాత ధరలు మళ్లీ ఇప్పుడు పెరిగాయి. ఇంతకు ముందు అక్టోబర్ నెలలో సిఎన్‌జి ధర కిలోకు రూ.3 పెరిగింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా పశ్చిమ దేశాల మధ్య భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వలన ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి. అలాగే నోయిడా, ఘజియాబాద్‌లలో కిలో సిఎన్‌జి ధర రూ.81.17 నుంచి రూ.82.12కి పెరిగింది. గురుగావ్‌లో సిఎన్‌జి ధరలు ప్రస్తుతం కిలోకు రూ.87.89గా ఉంది. హైదరాబాద్‌లో సిఎన్‌జి ధర రూ.95గా ఉంది.



## ఫ్లిప్‌కార్ట్‌కు నోటీసులు..




**ముంబై, డిసెంబరు 17:** ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్‌లో యాసిడ్ అమ్మకాలను సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) ప్రశ్నించింది. దీనికి సంబంధించి వచ్చే ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. రెండు రోజుల క్రితం ఢిల్లీలోని ద్వారకలో బాలికపై యాసిడ్ దాడి జరిగింది. యాసిడ్ దాడికి పాల్పడిన యువకుడు ఫ్లిప్‌కార్ట్ నుంచి యాసిడ్‌ను కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.
గతంలో ఫ్లిప్‌కార్ట వేదికపై ఓ యువకుడికి యాసిడ్ విక్రయించినందుకు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీచేసింది. ఫ్లిప్‌కార్ట్‌లో యాసిడ్ విక్రయిస్తున్నట్లు విన్న ఢిల్లీ పోలీసులు నోటీసు కూడా జారీచేశారు. "ఢిల్లీలో యాసిడ్ దాడి జరిగింది. ఈ దాడి కోసం ఫ్లిప్‌కార్ట్ నుంచి యాసిడ్ కొనుగోలు చేసినట్లు సమాచారం అందింది" అని నోటీసులో పేర్కొన్నారు. ఫ్లిప్‌కార్ట్‌లో యాసిడ్ తక్షణమే, ఎటువంటి పరిమితి లేకుండా అందుబాటులో ఉందని సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ యాసిడ్ సులభంగా లభ్యం కావడం వినియోగదారులకు చాలా ప్రమాదకరం, సురక్షితం కాదు అని సిసిపిఎ నోటీసుల్లో పేర్కొంది. ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన పత్రాలను కూడా అందించాలని కోరింది. ముసుగులు ధరించిన ఇద్దరు యువకులు బాలికపై యాసిడ్ దాడి చేసిన ఘటన ఢిల్లీలో చోటు చేసుకుంది. బాలిక ఇంటి నుంచి పాఠశాలలకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు.

## పన్ను పరిమితి పెంచాలన్న అసోచామ్




**ముంబై, డిసెంబరు 17:** మరి కొద్ది నెలల్లో కేంద్రం కొత్తబడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. దీనికి సంబంధించిన పనులు ఆయా విభాగాల అధికారులు ప్రారంభించారు. ఆయా రంగాలు తమ బడ్జెట్ రికమండేషన్స్‌ను తెలుపుతున్నాయి. ఈ క్రమంలోనే ఇన్‌కం టాక్స్ ఎగ్జమ్షన్ లిమిట్‌ను కనీసం రూ.5 లక్షలకు పెంచాలని ఇండస్ట్రీ బాడీ అసోచామ్ తన ప్రీ-బడ్జెట్ రికమండేషన్స్‌లో ప్రభుత్వాన్ని కోరింది. దీంతోప్రజల వద్ద డిస్పోజబుల్ ఇన్‌కం మిగిలిపోతుందని, వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని పేర్కొంది. ప్రస్తుతం యేడాదికి రూ.250లక్షల వరకు మొత్తం ఆదాయంపైఆదాయ పన్ను ఎగ్జమ్షన్ ఉంది. అయితే ఒక సంవత్సరంలో మొత్తం ఆదాయం రూ.5 లక్షల వరకు ఉంటే ఆదాయం రూ.5 లక్షలకుపైగా ఎగ్జమ్షన్ పొందవచ్చు. ఆదాయం రూ.5 లక్షలకు మించితే, రూ.2.50 లక్షలు మినహా మిగతా మొత్తంపై పన్ను విధిస్తారు. అసోచామ్ ప్రెసిడెంట్ సుమంత్ సిన్హా విలేకరులతో మాట్లాడుతూ, ఆదాయ పన్ను ఎగ్జమ్షన్ పరిమితిని పెంచడానికి ప్రభుత్వానికి ప్రత్యక్ష, పరోక్ష పన్నులు రెండింటిలో అవకాశం ఇవ్వాలన్నారు. భారత దేశం మేజర్ ఎనర్జీ ప్రొడ్యూసర్‌గా నిలవాలని చూస్తోందని చెప్పారు. దీంతో గ్రీన్ హైడ్రోజన్ ప్రొడక్షన్‌కు సపోర్ట్ చేసేందుకు ఇతర దేశాలు తీసుకుంటున్న చురుకైన చర్యలను భారత ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు. ఉద్యోగాల కల్ప, గ్రీన్ ఎకానమీని ప్రోత్సహించడానికి స్థిరమైన, గ్రీన్ ఇండస్ట్రీలపై దృష్టిపెట్టాలని సుమంత్ సిన్హా అన్నారు. మాన్యుఫాక్చరింగ్ సెక్యూరిటీ కంటే ఎకానమీ సెక్యూరిటీ పెద్దదని తెలిపారు. వినియోగంతోపాటు సుస్థిర వృద్ధికి మరో మార్గం పెట్టుబడులను ప్రోత్సహించడమని ఛాంబర్ పేర్కొంది. మాన్యుఫాక్చరింగ్‌లో కొత్త పెట్టుబడులపై విధిస్తున్న 15శాతం కార్పొరేట్ టాక్స్‌ని అన్ని రంగాలకు విస్తరించవచ్చని అసోచామ్ తెలిపింది. అదే విధంగా జిఎస్‌టి లేట్ పేమెంట్‌పై 18 శాతం వడ్డీని 12శాతానికి తగ్గించాలని పేర్కొంది. జరిమానా కింద 18 శాతం వడ్డీరేటు ఎంఎస్‌ఎంఇలకు చాలా ఎక్కువని అభిప్రాయపడింది. 13 సెక్టార్‌లలో సుమారు రూ.2లక్షల కోట్లతో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ను 2021లో లాంచ్ చేసినట్లు గుర్తుచేసింది. ఈ స్కీమ్‌పై ప్రభుత్వం దృష్టిసారించాలని సూచించింది.

## కళ తగ్గిన బులియన్ మార్కెట్



**ముంబై, డిసెంబరు 17:** వరుసగా రెండో రోజు బంగారం, వెండి ధరలు తగ్గాయి. శనివారం ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం, దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.49,700 లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.54,220గా ఉంది. 22క్యారెట్ల బంగారంపై రూ.290 మేర తగ్గగా, 24 క్యారెట్లపై రూ.310 మేర తగ్గింది. వెండి కిలో ధర రూ.1300 మేర తగ్గి ఉ.72,500లకు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,850లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 10 గ్రాములకు రూ.54,380గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.49,700, 24 క్యారెట్ల ధర రూ.54,220లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.50,450గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,040గా కొనసాగుతోంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,700లు ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.54,220గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.49,750 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,280గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.49,700 లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220లుగా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా నమోదు కాగా, 24 క్యారెట్ల ధర రూ.54,220లుగా ఉంది. అదేవిధంగా ఢిల్లీలో కిలో వెండి ధర రూ.69,500లుగా ఉండగా, ముంబైలో కిలో వెండి రూ.69,500లుగా ఉంది. చెన్నైలో కిలో వెండి ధర రూ.72,500, బెంగళూరులో రూ.72,500, హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.72,500, విజయవాడలో 72,500 రూపాయలుగా, విశాఖపట్నంలో 72,500 రూపాయలుగా నమోదయ్యాయి.

## అక్రమ వ్యాపారాలతో ప్రభుత్వానికి నష్టం

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** అక్రమ వ్యాపారాల వలన కేంద్ర ప్రభుత్వ ఖజానా భారీ ఎత్తున నష్టపోయిందని ఒక నివేదిక పేర్కొంది. ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులు, ఆల్కహాల్, మొబైల్ ఫోన్లు, ఎఫ్‌ఎంసిజి మొదలగు కీలక రంగాల నుంచి ప్రభుత్వానికి భారీ ఎత్తున నష్టం వాటిల్లుతుంది. ఈ రంగాల్లో అక్రమ వ్యాపారం కొన్నేళ్లుగా జోరుగా సాగుతోంది. ఫిక్కీ-కాస్కేడ్ 2022 నివేదిక ప్రకారం, ప్రభుత్వానికి పన్ను నష్టాలు మూడు రెట్లు పెరిగాయి. చట్టవిరుద్ధమైన, నిషేధిత సిగరెట్ల వ్యాపారం కొన్ని సంవత్సరాలుగా విపరీతంగా వృద్ధి చెందడంతో పాటు, ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద అక్రమ సిగరెట్ మార్కెట్‌గా మారింది. భారత్‌లో అక్రమ సిగరెట్‌ల మొత్తం మార్కెట్ రూ.22,930 కోట్లుగా ఉంటుందని నివేదిక అంచనా వేసింది. అలాగే పొగాకు పరిశ్రమలో అక్రమ మార్కెట్ల కారణంగా ప్రభుత్వ ఖజానా నష్టం 2012లో రూ.6,240 కోట్ల నుంచి 46శాతం పెరిగి ప్రస్తుతం రూ.13,331కి చేరుకుంది. ఇంతకు ముందు 2019-2020లో కేంద్ర ప్రభుత్వం రూ.58,521 కోట్లు నష్టపోయిందని ఫిక్కీ నివేదిక తెలిపింది. ఫిక్కీక్యాస్కేడ్ సలహాదారు పిసి ఝా మాట్లాడుతూ, అంతర్జాతీయంగా లేదా దేశీయంగా అక్రమ రవాణాలు భారీగా పెరిగాయి. దీంతో జిఎస్‌టి, ఇతర పన్ను చెల్లింపుల నుంచి రాబడులు నష్టపోవాల్సి వస్తుంది. అక్రమ వ్యాపారం వల్ల కలిగే భారీ ఆదాయ నష్టాలను ప్రభుత్వం గుర్తించి త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14